ఆదివారం గత వారంరోజుల్లో టెలెస్కోప్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

8-2-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 7 పేజీలు: 14 వెల: 6.50

## కేజ్రీవాల్ ఆరోపణలపై విచారణకు ఆదేశం

## 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఆర్‌బిఐ

5లో



## 11 నుండి 3 రోజులు ఫ్రాన్స్, అమెరికాలో ప్రధాని పర్యటన

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఎన్నికైన తర్వాత భారతప్రధాని తన మొట్టమొదటి అధికార పర్యటనను నిర్వహిస్తున్నారు. ఈనెల 12,13 తేదీల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానంమేరకు ఆయన అమెరికాలో పర్యటించనున్నట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. అంతకు ముందు ప్రధాని ఫ్రాన్స్ పర్యటనకు కూడా వెళు తున్నారు. 11,12తేదీల్లో ఫ్రాన్స్‌లో పర్యటించి ఆదేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మ్యాక్రాన్‌తో కలిసి భేటీ అవుతారు. కృత్రిమమేధపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొని ప్రసంగిస్తారు. భారత సంతతి కుటుంబాలతో భేటీ అయ్యే మోడీ అక్కడి పెట్టుబడిదారులు, ప్రముఖ కంపెనీల సిఇఒలను కూడా కలుసు

>>2



## వైఎస్సార్సీలో చేరిన శైలజానాథ్

2లో

## స్వర్ణాంధ్ర ప్రణాళికకు
# చేయూతనివ్వండి

### నీతి ఆయోగ్ వైఎస్ ఛైర్మన్ సుమన్ బేరీని కోరిన సిఎం చంద్రబాబు

### రాష్ట్రంలో అవకాశాలు- ఆకాంక్షలపై నీతి ఆయోగ్ బృందానికి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

### గత ఐదేళ్లలో రాష్ట్రంలోని పరిస్థితిని వివరించిన సిఎం



శుక్రవారం విజయవాడలో స్వర్ణాంధ్ర విజన్-2047ను సుమన్ బేరీకి అందజేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో ఆర్థిక మంత్రి కేశవ్

**విజయవాడ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిధి:** వన్ ఫ్యామిలీ.. వన్ ఏఐ ప్రొఫెషనల్ వన్ ఎంట్రప్రెన్యూర్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని, దీనికి కేంద్రసాయం అవసరమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ఏపీని అన్నిరంగాల్లో ముందంజన ఉండాలన్నదే తమ ప్రభుత్వం కీలక ఆశయమన్నారు.రాష్ట్ర లక్ష్యాలు,సంక్షేమ పథకాలు,అభివృద్ధికి సహకరించాలని నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరీతో అన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయాలనికి సుమన్ బేరీ వచ్చారు.ఆయనకు ఏపీ సీఎం చన్నదబాబు నాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఘనంగా స్వాగతం పలి కారు. అనంతరం ఆయనతో బేటీ అయ్యారు.ఈ సమావేశంలో గత అయిదేళ్ళ పాలనలో రాష్ట్రంలో చోటు చేసుకున్న ఆర్థిక అరా చకత్వం, అభివృద్ధిని తిరోగమనం పట్టించిన చర్యలు తదితరంశాల ప్రస్తావనకు వచ్చింది.ఉగాది నుంచి రాష్ట్రంలో చేపడుతున్న పీ-4 విధానం, 10 కీలక ప్రణాళికల అమలు ఇతర విషయాలను గురించి సీఎం చంద్రబాబు నీతి ఆయోగ్ బృందానికి తెలిపారు.గతంలో ఏం జరిగింది.ఇప్పుడు గత విధ్వంసకర పరిస్థితులనుంచి రాష్ట్రాన్ని శక్తివంతంగా చేసేందుకు అమలు చేస్తున్న విధానాలను వివరించారు.ఏపీ ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల వైకాంగ్రెస్ దుష్పరిపాలన, పలు రంగాల వారీగా జరిగిన నష్టంపై నీతి ఆయోగ్‌కు సీఎం చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఏపీ తక్కువ జీడీపీ ఉండటం, దానికి గల కారణాలపై కూడా ప్రజంటేషన్‌లో వివరించారు. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక ఆరోగ్య నివేదికలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి గురించి చెప్పిందన్నారు. రాష్ట్రం అప్పు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నివేదించిందని చంద్రబాబు గుర్తుచేశారు. 2014- 19 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటు చేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్ట పోయిందని ప్రజంటేషన్‌లో చంద్రబాబు తెలి పారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై

>>2




## 24 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

### 3 వారాలు సమావేశాలు

**విజయవాడ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24 నుంచి జరుగనున్నాయి. 24న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు.దాదాపు మూడు వారాల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. సెలవులతో కలుపుకుని 20 రోజుల పాటు సభ నిర్వహించే యోచనలో ఉన్నట్లుసమాచారం. మొదటిరోజు బీఏసీ తర్వాత సభ ఎన్నిరోజులు నిర్వహించాలనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈనెల 28నశుక్రవారం 2025-26

>>2

## ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్ ఉచితం

### సౌరఫలకాలు ఏర్పాటు

**విజయవాడ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన 20.10 లక్షల విద్యుత్ కనెక్షన్లకు పీఎం సూర్యఘర్ పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్ పలకలు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో ఇంటిపై 2 కిలోవాట్ల పలకలు ఏర్పాటుచేయనుంది. దీనికి సంబంధించిన సర్వేను రాష్ట్రప్రభుత్వం పూర్తిచేసింది. ప్రతినెలా కొన్ని దరఖాస్తులను ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసేలా చర్యలు చేపట్టింది. ఈ మేరకు రాష్ట్ర ప్రతిపాదనను కేంద్రం ఆమోదించింది. నిబంధన మేరకు కేంద్రం ఇచ్చే రాయితీ విడుదల చేసేందుకు అంగీకరించింది. వాటి నిర్వహణ బాధ్యతలను డిస్కంలకు అప్పగించాలని నిర్ణయించింది. వీటిద్వారా 2412 మెగావాట్ల సౌర విద్యుత్ అదనంగా అందుబాటులోకి వస్తుందని అంచనా. ఒక్కో ఇంటిపై 2 కిలోవాట్ల సౌరవిద్యుత్ పలకలకు రూ.1.15 లక్షలు అవుతుందని ప్రభుత్వం అంచనా. అందులో కేంద్రం రూ.60 వేలరాయితీ అందిస్తుంది. మిగిలిన రూ.55వేలను రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది. ప్రభుత్వం సుమారు రూ.వెయ్యి కోట్లు భరించాలి. ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్ పథకం కింద నెలకు 200 యూనిట్లు ప్రభుత్వం అందిస్తోంది. ఈ పథకం అమలుకు ప్రతి నెలా రూ.200 కోట్లను సబ్సీడీగా డిస్కంలకు చెల్లిస్తోంది. ఎస్సీ ఎస్టీలకు ఇళ్లపై దశలవారీగా సౌర పలకల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. సబ్సిడీ కింద చెల్లిస్తున్న మొత్తాన్ని ప్రాజెక్టు అమలుకు

>>2

## సౌత్‌కోస్ట్ రైల్వేజోన్‌కు గ్రీన్‌సిగ్నల్

### విశాఖ కేంద్రంగా ఏర్పాటు

### నైపుణ్యభారత్‌కు రూ.8,800కోట్లు: కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** దక్షిణకోస్తా రైల్వేజోన్‌లో కొత్తగా ఏర్పడతున్న విశాఖపట్టణం డివిజన్‌ను వాల్తేర్ డివిజన్‌లోని కొంతభాగాన్ని వేరుచేసి ఏర్పాటుచేసేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వాల్తేరు డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలు పలాసా విశాఖ, దువ్వాడ, కూనేరు, విజయనగరం, నౌపడా జంక్షన్, పర్లాకిమిడి, బొబ్బిలి జంక్షన్, సాలూరు, సింహాచలం నార్త్, దువ్వాడ బైపాస్, బదలపూడి దువ్వాడ విశాఖ స్టీల్‌ప్లాంట్, జగ్గయ్యపాలెం ప్రాంతాలు మొత్తం 410 కిలోమీటర్లను విశాఖపట్టణం డివిజన్‌పరిధిలోకి చేర్చారు. ఈ డివిజన్ ఇపుడు కొత్తగా ఏర్పాటవుతున్న దక్షిణకోస్తాజోన్‌లోకి వస్తుంది. అలాగే వాల్తేరు డివిజన్‌లో ఇతర ప్రాంతాలు కొత్తవలస, బచేలి, కూనేరు, తేరువాలిజంక్షన్; సింగాపూర్‌రోడ్డు, కోరాపుట్‌జంక్షన్; పర్లాకిమిడి, గున్‌పూర్ మొత్తం 680 కిలోమీటర్లను కొత్త డివిజన్‌కింద మార్చి రాయగడ డివిజన్‌గా మారుస్తున్నారు. ఈ డివిజన్ తూర్పుకోస్తా రైల్వేజోన్‌పరిధిలోకి వస్తుంది. బ్రిటిష్ వలసవాదుల కాలంనాటి పేరు కావడంతో వాల్తేరుపేరును మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే కేంద్ర ప్రభుత్వపరిధిలో కొనసాగుతున్న నైపుణ్యభారత్ పథకాన్ని 2026వరకూ కొనసాగించేందుకు ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ ఆమోదం తెలిపింది. 2022-23 నుంచి 2025-26 వరకూ కొనసాగే ఈ పథకానికి 8800 కోట్లు నిదులు కూడా కేటాయించింది. స్కిల్ ఇండియా కార్యాచరణతో నిపుణులైన, భావితరం పారిశ్రామికరంగానికి అవసరమైన వర్క్ ఫోర్స్‌ను సిద్ధంచేయడమేనని, డిమాండ్‌కు అనుగుణంగాను,

>>2



8-2pg2exHMNWJQE.qxd:8-2pg2exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1



# వైఎస్సార్సీలోకి శైలజానాథ్



శుక్రవారం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరుతున్న డాక్టర్ శైలజానాథ్

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా శింగనమల రాజకీయాలు రసవత్తరంగా మారాయి. రాజకీయాల్లో శత్రువులు, మిత్రులు ఎప్పుడు అవుతారు మిత్రులు శత్రువులు ఎప్పుడు అవతారో చెప్పలేని పరిస్థితి. ఇన్నాళ్లూ కాంగ్రెస్‌లో ఉంటూ వైఎస్.జగన్‌ను, వైసిపి నేతలపై విమర్శలు గుప్పించిన డాక్టర్ శ్రీశైలజానాథ్ శుక్రవారం వైసీపీ కండువా కప్పుకున్నారు. డా.శైలజానాథ్ వైసిపిలోకి రావడంతో ఆ పార్టీ బలం చేకూరినట్లు అయింది. మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ శైలజానాథ్ మంచి వాగ్దాటిగా, దూకుడుగా ముందుకెళ్లే వ్యక్తిగా గుర్తుంటుంది. శింగనమల స్థానంనుంచి 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున గెలుపొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా పని చేశారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డితో కాంగ్రెస్ పార్టీలో మంచి సంబంధాలు కొనసాగించారు. వైఎస్ఆర్ మరణం తర్వాత వైఎస్.జగన్ కొత్తపార్టీ పెట్టినా ఇప్పటి వరకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ వచ్చారు. కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్ పరిశీలకునిగా కూడా వెళ్లి విధులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షునిగా కూడా పని చేశారు. శింగనమల స్థానం నుంచి కాంగ్రెస్ తరపున ఐదు సార్లు పోటీ చేయగా రెండు సార్లు గెలుపొంది మూడు సార్లు ఓడిపోయారు. ఎన్నికలకు ముందే వైసిపిలో చేరాలని డాక్టర్ శైలజానాథ్ ప్రయత్నించినా అప్పట్లో ఆయన ప్రయత్నాలు ఫలించలేదు. తాజాగా డాక్టర్ శైలజానాథ్, పిసిసి

## అదే బాటలో డిసిసి మాజీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి

సభ్యుడైన మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి శుక్రవారం వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసంలో కాంగ్రెస్ నుంచి వైసిఎలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపి పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు అనంత వెంకటరామిరెడ్డి, వేంపల్లి సతీష్‌రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి, తలారి రంగయ్య, మేరుగ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.


**.ప్రజా సమస్యలపై పోరాడుతా: డాక్టర్ శైలజానాథ్:** వైఎస్ఆర్‌సిపిలో చేరిన అనంతరం సాకే శైలజానాథ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్ జగన్ నాయకత్వంలో పని చేస్తూ, ఎన్‌డిఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకుని ప్రజల పక్షాన పోరాడాలని నిర్ణయించుకున్నానన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదు. మరోవైపు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేయడం ద్వారా, పేదలకు వైద్య విద్య దూరంచేస్తున్నారన్నారు. గతంలో జగన్ విద్యారంగంలో చేసిన అమలు చేసిన అనేక సంస్కరణలను ఈ ప్రభుత్వం పక్కన పెట్టిందని విమర్శించారు. ప్రజల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. రాయలసీమ జిల్లాల్లో రైతుల కష్టాలను కూడా చంద్రబాబు ప్రభుత్వం అస్సలు పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రజల తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. మొక్కవోని ధైర్యంతో పని చేసే నాయకత్వం జగన్‌ది అన్నారు. అందుకే ఆయన నేతృత్వంలో పని చేసేందుకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సాకే శైలజానాథ్ వెల్లడించారు. ఈ సందర్భంగా వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ శైలజానాథ్ మా వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్ పార్టీలోకి చరడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై ప్రజల్లోపెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. చంద్రబాబు నిజ స్వరూపం బయటపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వైఎస్ఆర్‌సిపి పని చేస్తుందని అనేకమంది మా పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. రాయలసీమ కృష్ణా జలాలు తీసుకొస్తానని చంద్రబాబు చెబుతన్నది శుద్ధ అబద్ధమన్నారు. చంద్రబాబు 1996లో ఆ పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పట్టించుకో లేదన్నారు. కానీ వైఎస్ ఆర్ సీఎం అయిన తర్వాత కృష్ణ జలాలను రాయలసీమకు అందించారని, అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. చంద్రబాబు రాయలసీమకు ద్రోహం చేశారన్నారు. జగన్ సిఎంగా రాయలసీమ అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకున్నారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం మా రాయలసీమకు మళ్లీ అన్యాయం చేస్తోందన్నారు.

# తెలుగింటి అమ్మాయి మిస్ గ్లోబల్ విన్నర్ 'భావన రెడ్డి చిన్నతంబు'కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు



**చంద్రగిరి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** తెలుగింటి అమ్మాయి మిస్ గ్లోబల్ విన్నర్ భావన రెడ్డి చిన్నతంబు అంతర్జాతీయ స్థాయిలో అందాల పోటీలలో రాణించడం అభినందనీయమని అన్నారు. గురువారం భావన రెడ్డి తన తండ్రి గోపికృష్ణతో కలసి ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వెళ్ళి అంతర్జాతీయ వేదికలపై ప్రతిభను కనబరిచి విజేతగా రాణించడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణమన్నారు.

భవిష్యత్తులో కాలుష్య నియంత్రణకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిం చనున్నట్లు ఆమె సిఎం దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాహిత కార్యక్రమాలు చేయడంలో తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్, పులికంటి మోహన్ రెడ్డి, ఆర్.బాలాజీ, ఆర్.ప్రదీప్, చెరుకూరి శేఖర్, కోటేశ్వర్ రావు, భాషా, తదితరులు పాల్గొన్నారు.




ఇఓఎస్-06 ఉపగ్రహం సముద్రాన్ని దగ్గరగా తీసిన దృశ్యం

# నీలి సముద్రం సొగసు చూడతరమా..

## మన ఇఓఎస్-06 తీసిన చిత్రం ఇది

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శ్రీహరికోట నుంచి గతంలో ప్రయోగించిన ఇఓఎస్-06 ఉపగ్రహం మహాసముద్రాల రంగు పరిశీలనలు తెలుపుతూ విలువైన ఫొటోలు తీసింది. ఈ ఉపగ్రహంలోని ఓసిఎం సెన్సార్ ప్రపంచ స్థాయిలో అత్యంత మెరుగైనది. ఓషన్ కలర్ మానిటర్ (ఓసిఎం) సెన్సార్ ఇటీవల సముద్రానికి దగ్గరగా చిత్రాలు తీసి పంపించింది. గత ఏడాది డిసెంబర్, ఈ ఏడాది జనవరి మధ్య కాలంలో ఒక కిలోమీటరు రిజల్యూషన్‌తో కూడిన శాటిలైట్‌లోని కెమెరాలు ఈ చిత్రీకరణ చేశాయి. ప్రపంచ స్థాయిలో మహాసముద్రాల బయో-జియో రసాయన వైవిధ్యంపై విలువైన సమాచారాన్ని సేకరించడంలో ఈ ఉపగ్రహంలోని ఉపకరణాలు ఉపయోగపడుతున్నాయి.

# 24 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

>> ఆర్థిక సంవత్సరానికి గాను సభలో ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాలకు మంత్రులు తమ శాఖల్లో అడిగిన ప్రశ్నలకు పూర్తిస్థాయి సబ్జెక్టుతో హాజరుకావాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి.

**ఎమ్మెల్యేలకు అవగాహన తరగతులు:** అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు ఓరియంటేషన్ (అవగాహన) తరగతులు జరుగనున్నాయి. రెండు రోజుల పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వర్క్ షాప్ జరుగనుంది. కొత్తగా వచ్చిన వారికి సభా నియమాలు, సభలో సభ్యుల పనితీరు, వ్యవహార శైలి, సభా మర్యాదలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించ నున్నారు. మొదటి రోజు ఎమ్మెల్యేల అవగాహనా తరగతుల కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరయ్యే అవకాశం ఉంది. అయితే అమరావతికి ఓం బిర్లా వస్తారా లేదా వర్చు వల్‌గా పాల్గొంటారా అనే అంశంపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశంఉంది. ఈ ఓరియంటేషన్ కార్యక్రమానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరయ్యే అవకాశం ఉంది.



శుక్రవారం న్యూఢిల్లీలో అక్కినేని జీవితచరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన నప్రధాని మోడీ. చిత్రంలో నాగార్జున, అమల, లక్ష్మీప్రసాద్, నాగచైతన్య తదితరులు

# అక్కినేని జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి 7:** అక్కినేని కుటుంబం ప్రధాని నరేంద్ర మోదీని కలిసింది. ఇటీవల జరిగిన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో లెజెండరీ యాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రధాని మోడీ ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన కుమారుడు, టాలీవుడ్ హిరో అక్కినేని నాగార్జున ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావు జీవిత చరిత్రను ప్రధాని మోడీ ఆవిష్కరించారు. ప్రధాని మోడీని కలిసిన వారిలో అక్కినేని కుటుంబ సభ్యులు అమల, నాగచైతన్య, శోభిత ధూళిపాళ, నాగసుశీల, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. దివంగత అక్కినేని నాగేశ్వరరావుపై మాజీ ఎంపీ యార్లగడ్డ ప్రసాద్ రచించిన అక్కినేని కా విరాట్ వ్యక్తిత్ అనే పుస్తకాన్ని ప్రధాని మోడీ ఆవిష్క రించారు.

కాగా, ఈ భేటీకి సంబంధించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# సౌత్‌కోస్ట్ రైల్వేజోన్‌కు గ్రీన్‌సిగ్నల్

>> టెక్నాలజీ ఆధారిత పారిశ్రామిక అనుసంధానంతో కూడి శిక్షణ దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించింది. ప్రధానమంత్రి కౌశల్ వికాస్‌యోజన 4.0కింద పిఎం నేషనల్ అప్రెంటిస్ ప్రమోషన్ స్కీమ్, జన్‌శిక్షన్ సంస్థాన్ స్కీమ్, ఈమూడు కూడా కీలకమైన అంశాలని కేబినెట్‌లో చర్చించారు. ఈ మూడు స్కీమ్‌లను ఇపుడు స్కిల్ ఇండియా పథకం కిందనే అమలుచేస్తున్నారు. ఉపాధి శిక్షణ, పట్టణ, గ్రామీణ జనాభాను కూడా పరిగణనలోనికి తీసుకుని ఈ స్కీం అమలవుతుంది. అంతేకాకుండా అణగారిన వర్గాలనుఅత్యంత సాంకేతిక విలువలున్న వృత్తి విద్యకు చేరువచేయాలని భావిస్తున్నారు. ఇప్పటివరకూ ఈ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కింద 2.27 కోట్లమందికి తర్ఫీదునిచ్చామని కేబినెట్‌లో అధికారులు ప్రధానికి వివరించారు. అలాగే కేబినెట్‌లో జాతీయ సఫాయి కర్మచారి కమిషన్‌ను మరో మూడేళ్లపాటు పొడిగించాలని నిర్ణయించారు. మార్చి 2025నుంచి మరో మూడేళ్లపాటు ఈ కర్మచారి కమిషన్‌పనిచేస్తుంది. అంటే 31.03.2028వరకూ పనిచేస్తుంది. మూడేళ్ల పొడిగింపుతో కమిషన్‌కు రూ.50.91 కోట్లుకేటాయింపులు కూడాచేస్తారు. పారిశుధ్య సిబ్బందికి సామాజిక ఆర్థిక సంక్షేమ అభ్యున్నతికి పాటు పడటంతోపాటు పారిశుధ్యరంగంలో కార్మికులకు ఉన్నమౌలిక వనరులపైనా కృషి చేస్తుంది.

# విద్యుత్ ఉచితం

>> ఖర్చుచేయాలని భావిస్తోంది. ప్రాజెక్టు అమలు కోసం డిస్కంలు రుణాన్ని తీసుకుని అమలుచేయాలని నెల వాయిదా మొత్తాన్ని ప్రభుత్వమే ప్రతి నెల చెల్లించాలని నిర్ణయించింది. సౌర పలకలతో వచ్చే విద్యుత్ ఉచితంగా ఇవ్వడంతోపాటు లీజు రూపేణా అదనపు ఆదాయాన్ని ప్రభుత్వం సమకూర్చనుంది. ఒక్కొక్కరికి సుమారు 200 చదరపు అడుగుల స్థలం అవసరం ఉంటుందని అంచనా. లబ్ధిదారుల ఇంటి పైకప్పును వినియోగించుకున్నందుకు చదరపు అడుగుకు రూపాయి చొప్పున లీజు రూపేణా ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ ప్రకారం ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పాటు ప్రతి నెలా రూ.200 చొప్పున అదనపు ఆదాయం లభిస్తుంది. ఇళ్ల పైకప్పు ఇందుకు అనువుగా లేనిచోట ప్రత్యామ్నాయంగా వాటి ఏర్పాటుకు అంగీకరించేవారితో ఒప్పందం చేసుకోవాలనిప్రభుత్వం నిర్ణయించింది. అలా వీలుకానిచోట ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో అవసరం మేరకు ప్రాజెక్టు ఏర్పాటుచేసి విద్యుత్‌ను అందించాలని నిర్ణయించింది. రెండు కిలోవాట్ల ప్రాజెక్టు ద్వారా నెలకు సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. లబ్దిదారుడు వినియోగించుకున్నది పోను మిగిలిన విద్యుత్ గ్రిడ్‌కు అందుతుంది. ఆ విద్యుత్‌ను డిస్కంలు వినియోగించుకోవచ్చు. ప్రతి లబ్దిదారుడు గరిష్ఠంగా 200 యూనిట్ల వరకు వినియోగించుకున్నా నెలకు 80.4 ఎంయూల విద్యుత్ డిస్కంలకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. లబ్ధిదారులపై పైసా భారం పడకుండా చూడడంతో పాటు ప్రతి నెలా కొంత మొత్తాన్ని లీజు రూపేణా ప్రభుత్వమే చెల్లించనుంది.

# స్వర్ణాంధ్ర ప్రణాళికకు చేయూతనివ్వండి

>> ప్రత్యేకంగా ప్రజంటేషన్‌లో సీఎం చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారని, దానికి తోడు మరో రూ. లక్షన్నర కోట్లకు పైగా పెండింగ్ బిల్లులు పెట్టిపోయారని చంద్రబాబు తెలిపారు. ఈ పరిణామాల నుంచి రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రజంటేషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. పోర్టులు, లాజిస్టిక్ పార్కులు, పరిశ్రమలు వచ్చేందుకు అనువైన వాతావరణాన్ని ఎలా తయారు చేస్తోంది. పోర్టు ఆధారిత అభివృద్ధికి ఉన్న మార్గాలపై కూడా వివరించి అందుకు సహకరించాలని కోరారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఏఐకు సంబంధించిన విషయాలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై ప్రజంటేషన్‌లో సవివరంగా సీఎం చంద్రబాబు చెప్పారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూనే.అన్ని అంశాల్లో నీతి ఆయోగ్ కూడా తగిన సహకారం ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అవకాశాలను, అభివృద్ధి ఆకాంక్షలను ముఖ్యమంత్రి వివరించారు. ఆవిష్కరణలు సాంకేతికత అందించడం, నూతన విధానాల అమలుకు తోడ్పడటంలో నీతి ఆయోగ్ సహకారాన్ని ఈ సందర్భంగా కోరారు. ఏపీ ప్రతీ ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నెలకొల్పేందుకు, తద్వారా 42 వేల డాలర్ల తలసరి ఆదాయానికి అందరూ చేరుకునేలా ప్రయత్నిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. నీతి ఆయోగ్ మద్దతు ఉంటే రాష్ట్రం మరింత ముందుకు వెళ్తుందని... వికసిత్ భారత్ 2047 సాధనలో ఏపీ మోడల్ స్టేట్‌గా ఉంటుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేయగా, కేంద్రానికి - రాష్ట్రానికి ఇది అనుకూల సమయమని, అభివృద్ధికి ఎంతో ఆస్కారముందని ఇందులో నీతి ఆయోగ్ భాగస్వామ్యం కూడా కచ్చితంగా ఉంటుందని సుమన్ బేరీ అన్నారు.

**స్వర్ణాంధ్ర2047పైనే దృష్టి పెట్టాం:** ఆర్థిక వృద్ధి, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలు, సుస్థిరత ప్రధానాంశాలుగా స్వర్ణాంధ్ర2047పై ప్రధానంగా దృష్టిపెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. మానవాభివృద్ధి ఉత్తమపాలన అంశాల్లో గ్లోబల్ లీడర్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. అయితే రాష్ట్రం కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు.. అందులో ముఖ్యంగా రాష్ట్ర విభజన వల్ల రెండు రాష్ట్రాల మధ్య తలెత్తిన ఆర్థిక వివాదాలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం, రాష్ట్ర ఆదాయానికి గ్రోత్ ఇంజిన్ వంటి హైదరాబాద్‌ను కోల్పోవడం, ఏపీ పూర్తిగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కావడం, గత ప్రభుత్వం ఐదేళ్ల పాటు మూలధన వ్యయంపై నిర్లక్ష్యం చూపడం, మౌలికవసతులను కల్పించకపోవడం వంటివి ఉన్నాయని చెప్పారు. ఏపీ దేశంలో 3వ అతిపెద్ద తీర ప్రాంతం కలిగి ఉండటం, పోర్టులురైల్వేహైవేలతో అతిపెద్ద కనెక్టవిటీ, 3 ఇండస్ట్రియల్ కారిడార్లు, తూర్పు ఆగ్నేయాసియాకు గేట్ వే కావడం, పునరుత్పాదకత విద్యుత్, డేటా టెక్నాలజీలో పెట్టుబడులను ఆకర్షించడం ఏపీకి ప్రధాన సానుకూలాంశాలుగా తెలిపారు.

**రాష్ట్రంలో 3 గ్రోత్ హబ్‌లు ఏర్పాటు:** దేశంలోని 4 గ్రోత్ హబ్‌లో ఒకటిగా ఉన్న విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్)తో పాటు తిరుపతి అమరావతిని రీజినల్ గ్రోత్ హబ్‌లుగా మలిచేందుకు నీతి ఆయోగ్ సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. బ్లూ ఎకానమీ, గ్రీన్ హైడ్రోజన్, ఏఐ డెవలప్మెంట్... గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని అన్నారు. డేటా సేకరణ, బెస్ట్ ప్రాక్టీసెస్, స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్స్, ప్రైవేట్ పెట్టుబడులను ఆకట్టుకోవడం, ఎఫ్‌డీఐ, రిసోర్స్ మొబిలైజేషన్ తదితర విషయాల్లోనూ నీతి ఆయోగ్ కీలకపాత్ర పోషించాలనే ఆకాంక్షను ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రతి మూడు నెలకు సమీక్ష చేయాలన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్లు, స్కిల్లింగ్ హబ్స్, స్మార్ట్ సిటీలు, మౌలిక వసతుల బలోపేతంలో ఏపీ ప్రభుత్వం నీతి ఆయోగ్ కలిసి పనిచేయాలని ప్రతిపాదించారు. ఏపీ తీసుకున్న కీలక కార్యక్రమాలైన నదుల అనుసంధానం, పీ4 విధానం ద్వారా పేదరిక నిర్మూలన, 2047 విజన్‌లోని పది ప్రధాన సూత్రాల అమలుకు నీతి ఆయోగ్ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 3 సీ పోర్టులు, 3 ఎయిర్ పోర్టులు ఉన్న తిరుపతిచెన్నయ్‌నెల్లూరును ట్రై సిటీగా తీర్చిదిద్దితే ఆ ప్రాంతం అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని అన్నారు.

**కారు దగ్గరకు వెళ్లి మరీ వీడ్కోలు:** హైదరాబాద్‌లో తాను అభివృద్ధి చేసిన జినోమ్ వ్యాలీలో ఇప్పుడు 700 కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఇదే స్ఫూర్తితో అత్యుత్తమ పాలసీలను ఏపీలో అమలు చేయాలనేది తమ విధానమని ముఖ్యమంత్రి చెప్పారు. 2029 కల్లా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సుల స్థానంలో 11 వేలకు పైగా ఈవీ బస్సులను ప్రవేశ పెట్టాలని భావిస్తున్నట్టు, అలాగే రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లపైనా రూఫ్ టాప్ సోలార్ పవర్ యూనిట్లు ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నామని చెప్పారు. సచివాలయానికి తొలిసారి వచ్చిన సుమన్ బేరికి ఘనంగా స్వాగతం పలకడమే కాకుండా సమావేశం అనంతరం ఆయన తిరిగి వెళ్లేటప్పుడు కారు దగ్గరకు వెళ్లి మరీ ముఖ్యమంత్రి వీడ్కోలు పలికారు.

## అమెరికాలో ప్రధాని పర్యటన

>> కుంటారు. అటునుంచి అమెరికాకు వెళ్లి ట్రంప్‌తో భేటీ అవుతారని విదేశాంగశాఖ ప్రకటించింది. ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన మూడువారాలకే ఒక దేశ ప్రధానికి ఆహ్వానం రావడం అనేది అత్యంత అరుదైన అంశం అని విదేశాంగశాఖ చెపుతోంది. భారత్ అమెరికా దేశాలమధ్య కొనసాగుతున్న సంబంధాలకు ఈ ఆహ్వానం ఒక నిదర్శనమని ఆయన అన్నారు. ఇప్పటికే గతనెల 27వ తేదీ ప్రధానిమోడీ ట్రంప్‌లు తమ టెలిఫోన్ సంభాషణలో వాణిజ్యం, ఇంధన, రక్షణరంగంలో పరస్పర భాగస్వామ్యం, సహకారాన్ని పెంపొందించుకునే దిశగా మన వ్యూ హాత్మక భాగస్వామ్యం కొనసాగాలని స్పష్టం చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 8-02-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి రా.8.16
మృగశిర సా.6.06
వర్జ్యం : రా.2.25-4.00
దు.ఉ.6.46-8.20
శుభసమయం : ఉ.8.30-9.15,
సా.3.50-4.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**వృషభం :** ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మిథునం:** వనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు తప్పవు. వాహన యోగం.

**కర్కాటకం :** కుటుంబ సమస్యలు ఎదురైన నిదానంగా పరిష్కరించు కుంటారు. వాహన సౌఖ్యం. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలు ముందుకు సాగవు. ధనవ్యయం పెరుగుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కన్య:** కొత్త వస్తువులు, గృహం, స్థలం కొనుగోలు యత్నాలు వాయిదా వేస్తారు. రుణఒత్తిడులు ఉంటాయి.

**తుల :** గృహ నిర్మాణ ఆలోచనలు నిలకడగా వుండవు. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం:** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. శుభవార్తలు వింటారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**ధనుస్సు:** సంఘంలో ఆదరణ పొందుతారు. కొత్త వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మకరం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. వాహనయోగం. సోదరుల నుండి సాయం పొందుతారు.

**కుంభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. మిత్రుల నుండి వత్తిడులు ఎదురైతాయి, క్రయవిక్రయాలలో లాభాలు.

**మీనం:** ధనవ్యయం. పనులలో నిదానం అవసరం. చికాకులకు దూరంగా వుండండి. బంధువుల నుండి విలువైన సమాచారం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టీమ్ స్పిరిట్‌తో పనిచేయండి

## ఫైళ్ల క్లియరెన్స్‌లో ర్యాంకులు పని మెరుగుపడేందుకే..

## పాలనలో వేగం పెంచాలి

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దు: సిఎం చంద్రబాబు

విజయవాడ.ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి: అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేమని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని తాను విశ్వసిస్తానని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే తమ ఆలోచనగా పేర్కొన్నారు. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చామని తెలిపారు."ఎక్స్" వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేసారు. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు, అలాగే ఎవరినీ తక్కువ చేయడానికి కాదని సీఎం స్పష్టం చేశారు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పని చేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇదని తెలిపారు. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో తాను కూడా తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉందని అన్నారు. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నామని సీఎం అన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సీఎం సూచించారు. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పని చేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలమని అన్నారు. అమరావతితో పాటు ఇతర ప్రాంతాలు దేశాల్లో కూడా గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్‌లు ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. దావోస్ వెళ్లి ఎన్ని డబ్బులు ఎన్ని ఒప్పందాలు చేసుకున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ అంశంలో మనం ప్రజలకు అన్ని వివరించాలన్నారు.2047 నాటికి 15 శాతం వృద్ధి రేటుతో 58 లక్షల తలసరి ఆదాయం నమోదు చేయించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వెల్లడించారు. తమ లక్ష్యాల సాధనలో భాగస్వామి కావాలని బిల్ గేట్స్‌ను కోరానన్నారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందించాలని కోరి నట్లు తెలిపారు. డీప్ టెక్ , అగ్రి టెక్ లాంటి సాంకేతికతను లక్ష్యాల సాధనకు వినియో గించుకుంటామని అన్నారు. దేశంలో సంస్క రణలు వచ్చి 30 ఏళ్లు అయ్యింది కానీ ఇంకా చాలా వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. అందుకే పీ4 విధానం తెచ్చామని పేర్కొన్నారు. తొలి నాళ్లలో పీసీఅంటే పోలీస్ కానిస్టేబులు అని ఎగతాళి చేశారన్నారు. ఇతర రాష్ట్రాలతో పెట్టు బడుల కోసం పోటీ పడినా, కోపరేటివ్ ఫెడరల్ స్పిరిట్‌తోనే ముందుకు వెళ్లాలని అన్నారు.

# ఎర్రచందనం ఒక అరుదైన జాతి, దాని పరిరక్షణ చాలా ముఖ్యం

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ, ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎర్రచందనం ఒక అరుదైన జాతి, దాని పరిరక్షణ చాలా ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఎర్రచందనం సంరక్షణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. 195 ఎర్రచందనం దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో ఏపీ అటవీ శాఖ, రెడ్ శాండల్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని అన్నారు. అక్రమ స్మగ్లింగ్ చేస్తున్న 8 మంది నేరస్తులను పట్టుకున్న అధికారులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ఆపరేషన్‌తో ఎంతో విలువైన సహజ సంపదను అధికారులు రక్షించారని చెప్పారు. అధికారుల తిరుగులేని నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో మీ అంకితభావం, వేగవంతమైన చర్యలు తీసుకున్న అధికారులను అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్యప్రాణులు, అటవీ నేరాలను అరికట్టేందుకు చేస్తున్న అన్ని ప్రయత్నాలకు అండగా నిలుస్తోందని ప్రశంసించారు. ఈ విజయం భవిష్యత్ తరాల వారికి మన అడవులను సంరక్షించేలా చేస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# జగన్ హయాంలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టులో విచారణ

**విజయవాడ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ అభయ్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. తాము చేస్తున్న ఇసుక అక్రమ తవ్వకాలన్నీ నిలిపివేసినట్లు జయప్రకాశ్ వెంచర్స్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరోవైపు గత విచారణ తర్వాత తీసుకున్న చర్యలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నివేదిక దాఖలు చేసింది. తదుపరి చర్యలు , తాజాగా తీసుకున్న చర్యలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నివేదిక దాఖలు చేసింది. తదుపరి చర్యలు తాజాగా తీసుకున్న నిర్ణయాలతో తుది నివేదిక దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేంద్ర పర్యావరణశాఖ గమనించిన విషయాలు తీసుకున్న చర్యలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశాల జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణకు ఏప్రిల్ 7 కు ధర్మాసనం వాయిదా వేసింది.

## అలాంటి వ్యక్తినైతే జగన్ అక్రమాస్తుల కేసులో ఇరుక్కునేవాడిని కాదు: మాజీ ఎంపి మోపిదేవి

**విజయవాడ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** తాను ప్రలోభాలు, ఒత్తిళ్లకు లొంగే వ్యక్తినో, కాదో వైకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జగన్ అంతరాత్మకే తెలుసని మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ అన్నారు. మోపిదేవి ఎంపీ పదవికి రాజీనామా చేసి,ఇటీవల వైకాంగ్రెస్‌పార్టీ ను వీడారు. ఈ నేపథ్యంలో గురువారం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఒత్తిళ్లు, ప్రలోభాలకు లొంగే వ్యక్తినైతే జగన్ అక్రమాస్తుల కేసులో ఇరుక్కునేవాడిని కాదని మోపిదేవి వెంకటరమణ వ్యాఖ్యానించారు. జగన్‌ను నమ్మి మోసపోయినన్నారు.పదవులు ముఖ్య మను కుంటే వాటిని పట్టుకుని వెలాడే వాళ్ళమన్నారు. తమకు విలువలు,విశ్వసనీయత గురించి జగన్ చెప్పడం విడ్డూరమన్నారు. ఇటీవల వైకాపాను వీడి తెదేపాలో చేరిన మరో నేత డొక్కా మాణిక్య వరప్రసాద్ జగన్ వ్యాఖ్యలపై స్పందించారు. విశ్వసనీయత, విలువల గురించిమాట్లాడే హక్కు ఆయనకు లేదన్నారు.

# విజయవాడలో కృష్ణాబోర్డు ఏర్పాటు చేయండి

## జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో కెఆర్ఎంబి సభ్యకార్యదర్శి రాయ్‌పురి చర్చలు

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు కృష్ణాబోర్డు ఏర్పాటు, కార్యకలపాల నిర్వహణకు కేఆర్ఎంబీ కార్యాలయం కోసం భవనం కేటాయించాలని ఏపీ ప్రభుత్వం డిమాండ్ చేసింది.ఈ క్రమంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ తో కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి రాయ్ పురితో భేటీ అయ్యారు. కృష్ణా నది యాజమాన్య బోర్డుకు నిర్వహణకు ఏపీ తరపున నిధుల కేటాయింపుపై చర్చించారు. కృష్ణా బోర్డును విజయవాడ తరలించే అంశంపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది. విజయవాడలో కేఆర్ఎంబీ కార్యాలయం కోసం భవనం కేటాయించాలని రాయ్ పురి కోరారు. త్వరలోనే కేటాయిస్తాం: బోర్డు కార్యకలాపాలకు అనువుగా ఉండే కార్యాలయాన్ని త్వరలోనే కేటాయిస్తామని సాయిప్రసాద్ తెలిపారు. కార్యాలయానికి అవసరమైన వసతి ఏర్పాటు చేస్తామని సాయిప్రసాద్ పేర్కొన్నారు. అదే విధంగా బోర్డుకు సంబంధించిన పలు అంశాలు ఇద్దరి మధ్య చర్చకు వచ్చాయి. తెలంగాణ ప్రతిపాదించిన మూడో దశ టెలీమీటరీ వ్యవస్థ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం తెలిపింది. ఇప్పటికే రెండు దశల్లో టెలీమీటర్ల ఏర్పాటుకు అంగీకరించామని, నిధులు సైతం తామే భరిస్తున్నామని చెప్పారు. మూడో దశలో తెలంగాణ ప్రతిపాదించిన టెలిమీటర్లు తమ అంతర్గత అవుట్‌లెట్‌ల వద్దవి అని, ఇది ఏ మాత్రం తగదని తెలియజేశారు.కేవలం నాగార్జునసాగర్ కుడి వైపున మాత్రమే సీఆర్‌పీఎఫ్ భద్రతా ఏర్పాట్లు చేయడం సరికాదని చెప్పారు. రెండు ప్రభుత్వాలు కూడా సీఆర్‌పీఎఫ్ భద్రత అవసరం లేదని తెలియజేసినందున, భద్రతను తొలగించాలని కోరారు. అయితే తాము కేంద్ర జల్‌శక్తితో సంప్రదించిన తర్వాత మాత్రమే దీనిపై నిర్ణయం తీసుకోగలమని కేఆర్ ఎంబీ పేర్కొంటోంది. సీఆర్‌పీఎఫ్ కాకుండా సీఐఎస్ ఎఫ్ భద్రతా దళాలు ఏర్పాటు అంశం కూడా ఇరువుని మధ్య చర్చకు వచ్చింది. తాము పూర్తిస్థాయిలో చర్చించిన తరువాతే దీనిపై అధికారికంగా బోర్డుకు లేఖ రాస్తామని సాయిప్రసాద్ తెలిపారు. బోర్డులో ఆంధ్రప్రదేశ్ నుంచి డిప్యుటేషన్‌పై వెళ్లే అధికారులు 3 సంవత్సరాలు పని చేసేందుకు, అవసరమైతే మరో రెండు సంవత్సరాలు పొడిగించేలా అవకాశం ఉండాలని నిర్ణయించుకున్నారు. అదే విధంగా బోర్డుకు ఎవరిని పంపినా, వారి పదవీకాలం మరో మూడు సంవత్సరాలు కచ్చితంగా ఉండేలా చూడాలని రాయ్‌పురి తిరిగి కోరారు. ఎస్ఈల విషయంలో ఆ నిబంధన అనుసరించలేమని ఆంధ్రప్రదేశ్ అధికారులు చెప్పారు. కేఆర్ ఎంబీకి ఎస్ఈ స్థాయి అధికారిని డిప్యుటేషన్‌పై పంపేందుకు అంగీకరించారు. ఈ సమావేశంలో సాయిప్రసాద్, రాయ్ పురితో పాటు ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాట్సప్‌లో ఇంటర్ హాల్‌టికెట్స్

**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ పరీక్షల హాల్‌టికెట్లను వాట్సప్ గవర్నెన్స్‌లోఅందించేందుకు ప్రభుత్వ నిర్ణయించింది. విద్యార్థులు వాట్సప్ ద్వారా శుక్రవారం నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించింది. ఫీజులు చెల్లించలేదని ప్రైవేటు కళాశాలల హాల్‌టికెట్లు ఆపేయడం వంటి ఘటనలు లేకుండా ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 161 సేవలను అందిస్తున్న విషయం తెలిసిందే. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి 10 లక్షలకు పైగా విద్యార్థులు ఉన్నారు. వాట్సప్ నంబరు 9552300009 ద్వారా వారంతా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. త్వరలో పదో తరగతి విద్యార్థులకు సైతం ఇలాంటి అవకాశం కల్పించాలని విద్యాశాఖ భావిస్తోంది. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి,వాటిని ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యాలయానికి అనుసంధానం చేయనున్నారు. ఈ నెల 10 నుంచి 20 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.

# తిరుమల సమాచారం

## తెప్పపై వేడుకగా గోవిందరాజుని విహారం



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతి లోని శ్రీగోవిందరాజస్వామి ఆలయం పుష్కరిణిలో శుక్రవారం సాయంత్రం స్వామిఅమ్మవార్లు పార్థసారధి స్వామి అలంకరణలో తెప్పపై విహరించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత స్వామివారి ఉత్సవమూర్తిని పార్థసారదిస్వామిఅలంకరణలోతెప్పపై వేంచేపుచేశారు.ఇక్కడ ఆలయ అర్చకులు కర్పూర హారతులిచ్చి తెప్పను కదిలించారు. భక్తుల గోవిందనామ స్మరణల మధ్య తెప్ప పుష్కరిణిలో మూడుప్రదక్షణలు తిరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, భక్తులు,అర్చకులు పాల్గొన్నారు.

## దాతల సహకారం అవసరం ! - అన్ని ట్రస్ట్‌లు, పథకాలకు విరాళాల సేకరణకు టిటిడి కార్యాచరణ !

**ప్రభాతవార్త ప్రతినిధి - తిరుమల:** ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం దాతలను ప్రోత్సహించే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. భక్తులకు సేవలందించడమేగాక ప్రజలకు అవసరమైన వైద్యం.విద్య పరంగా మెరుగైన సేవలం దించేందుకు టిటిడి ఇప్పటికే చొరవచూపుతోంది. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానం అమలుచేస్తున్న పలు రకాల ట్రస్ట్‌లు, పథకాలను దాతల విరాళాలతోనే నిర్వహిస్తున్నారు. ఎస్వీ అన్నప్రసాదం, ఎస్వీప్రాణదానం, విద్యాదానం, గోసంరక్షణట్రస్ట్, వేదపరిరక్షణట్రస్ట్, ఎస్వీసర్వశ్రేయట్రస్ట్, బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని ట్రస్ట్,కాటేజీ దాతల పథకం వంటి అనేక రకాల పథకాలు టిటిడి నిర్వహిస్తోంది.ఈ విభాగాలన్నిటికీ ఒక డిప్యూటీ ఇఒను నియమించి పర్యవేక్షిస్తోంది. వీటిల్లో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఇప్పటికే దేశవిదేశాల్లోని కోటీశ్వరులైన, ధనవంతులైన భక్తులు దాతలుగా వేల కోట్లరూపాయలు విరాళాలుగా ఇచ్చారు. ప్రాణ దానం ట్రస్ట్‌కు విరాళాలు అందుతున్నాయి. ఇదివరకు టిటిడి దాతల నుంచి నగదు రూపంలో (డిడిలు, చెక్కుల రూపంలో)మాత్రమే విరాళాలు సేక రిస్తోంది. ఇలా పెద్దమొత్తంలో విరాళాలిచ్చిన దాతలకు టిటిడి పలు రకాల ప్రయోజనాలను కల్పిస్తోంది. తిరుమలకు వచ్చిన దాతలకు ఏడాదిలో వసతి, శ్రీవారి దర్శనంలో ప్రత్యేక సౌకర్యాలు కేటాయిస్తుంది. ఇప్పుడు టిటిడి అధికారులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎస్వీ బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని, ఎస్వీ సర్వశ్రేయ ట్రస్ట్‌కు కూడా విరాళాలు సేకరిస్తోంది. తిరుపతిలోని పద్మావతి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణంలో భాగంగా అవసరమైన వైద్యపరికరాలు విరాళంగా అందించినా ఆ దాతలకు ప్రయోజనాలు అందించేలా ప్రణాళికలు గత పాలకమండలినే రూపొందించింది. వస్తు రూపంలో కూడా విరాళాలిచ్చిన దాతలకు అన్ని రకాల ప్రయోజనాలు వర్తింపజేసేలా నిర్ణయించారు. ఇప్పటికే పలురకాల ట్రస్ట్‌లు, పథకాలకు లక్షలమంది దాతలు ఉన్నారు. ఈ దాతలను మరింతగా ప్రోత్సహించి గోసంరక్షణతో బాటు ప్రాణదానట్రస్ట్‌ను, ఆరోగ్యవరప్రసాదినిని మరింత బలోపేతం చేసి పటిష్టంగా అమలుచేయడానికి చూస్తున్నారు. దాతలు తమ విరాళాలను ఈ హుండీ ద్వారా,కియోస్క్ పరికరాలతో, ఆన్‌లైన్‌లో, తమతమ బ్యాంకు అకౌంట్ల నుంచి కూడా పంపే సౌలభ్యం తీసుకువచ్చారు.

# శ్రీనివాసుడి చెంతనే దంపతులు ఆత్మహత్య

## - అనారోగ్యంకారణంతోనే బలవన్మరణం



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** అనారోగ్యంకారణంతో నాలుగేళ్ళక్రిందట స్వచ్ఛంద పదవీవిరణ చేసిన పోలీసు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు నాయుడు(60), భార్య అరుణ(55) ఏడుకొండల వేంకటేశ్వర స్వామి చెంత ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకోగా శుక్రవారం ఉదయం గది ఖాళీచేయాల్సి ఉండగా భక్తుల ఆచూకీ తెలియకపోవడంతో టిటిడి సిబ్బంది గదిని తెరచి చూడగా లోపలే చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని వుండటం కనుగొన్నారు. తిరుమల 2టౌన్ సిఐ రాముడు తెలిపిన వివరాలమేరకు.....తిరుపతి జిల్లాలో తిరుపతి క్రైమ్, ఈస్టు, అలిపిరి, సిఐడి,రేణిగుంట పోలీసుస్టేషన్‌లలో ఆయన కోర్టుకానిస్టేబుల్‌గా సమర్థవంతమైన విదులు నిర్వహించాడు. నాలుగేళ్ళక్రిందట అనారోగ్యంతో ఆయన స్వచ్ఛందపదవీవిరమణ చేశారు. వీరికి కుమార్తె,కుమారుడు ఉన్నారు. అల్లుడు కూడా పోలీసుశాఖలోనే పనిచేస్తున్నాడు. పదవీవిరమణ చేసినప్పటినుండి శ్రీనివాసులునాయుడు అరుణ దంపతులు తిరుపతిలోని అబ్బన్నకాలనీలో నివాసముంటున్నారు. ఆయన భార్యతో కలసి గురువారం ఉదయం తిరుమలకు వచ్చారు. నందకం విశ్రాంతి గృహంలో గదిని తీసుకున్నారు. గురువారమే దర్శనానికి వెళ్ళి దేవదేవుడిని దర్శించుకుని తమ మొర వినిపించారు. తిరిగి గదికి చేరుకున్నారు. దర్శనానంతరం వీరు తిరుపతికి దిగాల్సి ఉన్నా తిరుమలలోనే బసచేశారు. ఇద్దరూ బలమైన కారణాలతో ఒక నిర్ణయానికి వచ్చి దంపతులు ఒకేసారి లోకం విడిచిపెట్టి వెళ్ళారు. అయితే తరచూ తిరుమలలోనే ప్రాణాలు విడవాలని నమ్మకాన్ని ఆయన పలుమార్లు తన తోటి మిత్రులతో అనేవాడని, ఇప్పుడు ఈ విషాదానికి ఒడిగట్టడంతో కుటుంబసభ్యులు, స్నేహితులు, బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు. గురువారం ఉదయం స్వామివారి దర్శనం బాగా జరిగిందని, మా చావుకు ఎవరూ కారణం కాదని, మాచావుకు మేమే కారణమని ఆత్మహత్యకు ముందు చీటిరాసి పెట్టారు. తమ దహనక్రియలకు బీరువాలో ఉన్న డబ్బును వాడాలని తమ్ముడికి సూచిస్తూ చీటిలో పేర్కొనడం కొంత పథకం ప్రకారమే ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులుభావిస్తున్నారు. విషయం తెలియగానే తిరుమల 2టౌన్ సిఐ రాముడు నందకం చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం తిరుపతి రుయా మార్చురీకి తరలించారు. విశ్రాంత పోలీసుహెడ్‌కానిస్టేబుల్ దంపతులు ఒకేసారి ఈలోకాన్ని విడిచిపెట్టడం పోలీసుకుటుంబాలను కలచివేసింది. తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఆర్టీజిఎస్ పనితీరు ఆదర్శవంతం

## బోత్స్‌వానా దేశ ప్రభుత్వ సలహాదారు ఆర్బన్ బసిమా దబుత

**సచివాలయం. ఫిబ్రవరి 7. ప్రభాతవార్త.** ఆర్టీజీఎస్ పనితీరు ఆదర్శనీయమని ఆఫ్రికా దేశాల్లో ఒకటైన బోత్సవానా దేశ ప్రతినిధులు ప్రశంసించారు. బోత్సావాన దేశ ప్రభుత్వ సలహాదారు ఆర్బన్ బసిమా దబుత శుక్రవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.దినేష్ కుమార్ ఆయనకు స్వాగతం పలికి, ఆర్టీజీఎస్ పనితీరు గురించి వివరించారు. సీఎం చంద్రబాబు ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ వ్యవస్థ రూపుదిద్దుకుందన్నారు. ప్రభుత్వానికి, పౌరులకు మధ్య ఈ సంస్థ ఒక వారధిగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారాన్ని అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య ఉన్న డేటా అనుసంధానం చేసి ఒక డేటా లేక్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ సేవలను మరింత సరళతరం చేయడంలో ఈ సంస్థ దోహదపడుతుందని వివరించారు. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్స్ తదితర సాంకేతిక సదుపాయలన్నీ ఉపయోగించుకోవడానికి ప్రత్యేక హబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఒకే చోట అన్ని సేవలు సులభంగా పొందేలా ప్రభుత్వం ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌ను అందిస్తుందన్నారు. ఇందులో ప్రస్తుతం 161 సేవలు అందిస్తున్నామని, తదుపరి అన్ని రకాల సేవలు ఇందులోనే పౌరులు పొందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. బోత్సావాన దేశ ప్రభుత్వ సలహాదారు ఆర్బన్ బసిమా దబుతా మాట్లాడుతూ ఆర్టీజీఎస్ పనితీరు గురించి విని తాము ఈ కేంద్రన్ని సందర్శించి స్వయంగా దీని పనితీరు తెలుసుకోవాలని వచ్చామన్నారు. ఈ సంస్థ పనితీరు అద్భుతంగా, ఆదర్శనీయంగా ఉందన్నారు. తమ దేశంలో కూడా పౌరులకు మెరుగైన సేవలందించేలా ఈ తరహా వ్యవస్థ ఏర్పాటు చేసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ మాధురి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తరప్రదేశ్ నైమిశారణ్యంలో వైభవంగా శ్రీనివాస కల్యాణం



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాత వార్తప్రతినిధి:** నిత్యకల్యాణ ంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి ఆలయంలో నిర్వహించే రీతిలోనే ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో నైమి శారణ్యంలో శుక్రవారం ఉద యం శ్రీనివాసల్యాణం వేడుకగా నిర్వహించారు. నైమిశారణ్యం లోని బాలాజీ ఆలయంలో తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణశేషాచలదీక్షితులు ఆధ్వర్యంలో అర్చకులు శ్రీదేవిభూదేవిసమేల మలయప్ప స్వామి ఉత్సవర్లను కల్యాణవేదికవద్దకు వేంచేపుచేశారు.అక్కడ ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు వేదపండితులు వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మాంగళ్యపూజ, మంగళసూత్రధారణ మొదలైన ఘట్టాలతో శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. చివరగా స్వామిఅమ్మవార్లకు నక్షత్రహారతి ,మంగళహారతి సమర్పించడంతో కల్యాణం విజయవంతంగా ముగిసింది. అక్కడ తిలకించిన భక్తులు పులకించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒ శివప్రసాద్, హెచ్‌డిపిపి అదనపు కార్యదర్శి రామ్‌గోపాల్, ఎఇఒ రవి ,భక్తులు పాల్గొన్నారు.

**- గోమతినదీతీరంలో శాస్త్రోక్తంగా చక్రస్నానం:** మహాకుంభమేళ సందర్భంగా నైమిశా రణ్యంలోని గోమతినదీతీరంలో శుక్రవారం వేడుకగా టిటిడి చక్రస్నానం నిర్వహించింది. ఉదయం 9గంటల నుండి 10గంటల మధ్య ఈ మహోత్సవం ఆగమోక్తంగా జరిపించారు. నదీతీరంలో చక్రత్తాళ్వారుకు పాలు,పెరుగు, నెయ్యి, తేనె, చందనంతో అర్చకులు అభిషేకం చేశారు.

# జెసి కుటుంబీకులు శ్రీశైలంలో ప్రత్యేక పూజలు

## - అమ్మవారికి బంగారు తాబేలు, బంగారు పళ్లెం బహూకరణ



శ్రీశైలంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నేత జెసి పవన్‌రెడ్డి, తాడిపత్రి

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో** శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో శుక్రవారం జెసి కుటుంబం ఆధ్వర్యంలో భ్రమరాంబిక అమ్మవారికి బంగారు తాబేలు, బంగారు పళ్లెంని సమర్పించారు. ఈ సందర్భంగా జెసి కుటుంబీకులు అందరూ పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, టిడిపి నేత జేసి పవన్‌రెడ్డి దంపతులు, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి దంపతులు, ఇతర మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## బిసిల పక్షపాతి చంద్రబాబు:బిసి సంఘం అధ్యక్షుడు డా.మారేష్

**విజయవాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిసిల పక్షపాతి అని నామినేటెడ్ పదవుల్లో 34శాతం రిజర్వేషన్లు కలి ్పంచడం చారిత్రాత్మక నిర్ణయని ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం రాష్ట్రాధ్యక్షుడు డా మారేష్ అన్నారు. విజయవాడ లోని బిసి సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిల చిరకాల కోరిక అయిన బిసి బిల్లు పార్లమెంట్లో పెట్టి ఆమోదించే నిర్ణయాత్మక శక్తి, చొరవ కలిగిన కూటమి ప్రభుత్వంకే సాధ్యమని చంద్రబాబు నాయుడు ఆమేరకు కృషి చేయాలన్నారు.

# స్వామివారి ఆశీస్సులతో అంతా మంచి జరుగుతోంది

## - పుదుచ్చేరి డిప్యూటీ స్పీకర్ రాజవేలు



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరుగుతుందని పుదుచ్చేరి డిప్యూటీ స్పీకర్ పి.రాజవేలు ఆకాంక్షించారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. శుక్రవారం దయం విఐపి బ్రేక్‌లో ఆయన స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# దేవదేవుని ఆశీస్సులతో అంతా శుభాలు జరగాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. శుక్రవారం వేకువజామున ఆయన శ్రీవారి అభిషేకంలో పాల్గొన్నారు. ఆలయం మహద్వారం వద్ద టిటిడి ఇఒ శ్యామల రావు స్వాగతం పలికారు.అభిషేకసేవలో పాల్గొన్న విజయానంద్‌కు ఆలయ అధికారులు శ్రీవారి దర్శనం చేయించారు. టిటిడి ఇఒ శ్యామలరావు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ భాస్కర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. సిఎస్ వెంట తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, సంయుక్తకలెక్టర్ శుభంబన్సల్ ఉన్నారు.

ఇండియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్

బొబ్బిలి బ్రాంచ్, కేరాఫ్ : వెంకట రమణ ఏజెన్సీస్, చర్చ్ సెంటర్, బలిజిపేట రోడ్డు, బొబ్బిలి, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 535558.

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, బొబ్బిలి** బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి **తేది.28-05-2024**న భౌతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.24-02-2025**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, బొబ్బిలి బ్రాంచ్‌కు** చెల్లించవలసిన బకాయి మొత్తం **ది.03-02-2025** నాటికి **రూ.21,20,379/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఇరవై వేల మూడు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రము)+ **తేది.03.02.2025** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత :** మెస్సర్స్ సిరి చరణ్ ఫాల్ జి బ్రిక్ ఇండస్ట్రీ, **ప్రొప్రయిటర్ : అడబాల పార్వతీ దేవి**, ప్లాట్ నెం.89, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, బొబ్బిలి – 535558. **ప్రొప్రయిటర్: అడబాల పార్వతీ దేవి**, భర్త : అడబాల శ్రీనివాసరావు, నెం. 25-1-20/20, ఫ్లాట్ నెం.201, సాయి భాస్కర్ హోమ్స్, వుడా కాలనీ, ఫేజ్-2, పెద గంట్యాడ, విశాఖపట్నం – 530044. **హామీదారు: అడబాల శ్రీనివాసరావు**, తండ్రి : ఎ. సత్యనారాయణ (లేటు), నెం. 25-1-20/20, ఫ్లాట్ నెం.201, సాయి భాస్కర్ హోమ్స్, వుడా కాలనీ, ఫేజ్-2, పెద గంట్యాడ, విశాఖపట్నం – 530044.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విజయనగరం జిల్లా, బొబ్బిలి సబ్ రిజిస్ట్రార్, బొబ్బిలి మండలం, గొల్లపల్లి గ్రామం, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, ప్లాట్ నెం.89, సర్వే నెం.23 లోని 1794 చ॥గు॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. **స్థలమునకు హద్దులు : తూర్పు :** 24 మీ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.88, **దక్షిణం:** ప్లాట్ నెం.111, **ఉత్తరం :** 24 మీ॥ల వెడల్పు రోడ్డు. ఆస్తి ఐడి నెం.: IDIB6951532565 | రూ. 72,30,000/- (అక్షరాల డెబ్బై రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) | రూ. 7,23,000/- (అక్షరాల ఏడు లక్షల ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) | 24-02-2025 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.23.02.2025 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **M/s PSB Alliance** వారి వెబ్‌సైట్ (**www.psballiance.com**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **M/s PSB Alliance** హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **psba@psballiance.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **https://ebkray.in/eauction-psb/bidder-registration** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ebkray.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. **https://ebkray.in/eauction-psb/bidder-registration** లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : బొబ్బిలి

తేది : 04-02-2025

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

వార్త

ఒక రాజ్యంలో నివసించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయం తెలుసుకోవడం సాధ్యంకాదు.

-బార్కర్

# అక్ర 'మార్కుల' ఆటకట్టించలేమా?

విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలను ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో టెన్షన్ ప్రారంభమైంది. పరీక్షా విధానంలో మార్పులు, తప్పులు లేని ప్రశ్నపత్రాలు ఇవ్వడంలో విఫలం,లీకులు సర్వసాధారణమైపోయాయి. ఈ యేడాది పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందడం సహజమే. తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ముడిపడి ఉండే ప్రధానంగా పదో తరగతి, ఇంటర్మీడియేట్, కొన్నియూనివర్సిటీలు నిర్వహిస్తున్న డిగ్రీ కోర్సులు, ఇంజినీరింగ్, మెడిసిన్ లాంటి ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశఅర్హత పరీక్షలు, ఇతర కామన్ ఎంట్రన్స్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్‌కు సంబంధించి కీలకమైన ప్రశ్నపత్రాల్లో గత రెండు, మూడు దశాబ్దాలుగా ఒక్కసారి కూడా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే అధికారగణం అసమర్థతను ఊహించుకోవచ్చు. ఈయేడాది ఎలాంటి తప్పులు లేకుండా ప్రశ్నపత్రాలు రూపొందించి వాటిని పరీక్ష నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పాలకులు పాత పాటే పాడుతున్నారు. గత అనుభవాల దృష్ట్యా పాలకులహామీలపై నమ్మకం కలగడంలేదు. లీకులు ఒకపక్క, మరొకపక్క తప్పులు, అధికారగణం అసమర్థతను చెప్పకనే చెబుతున్నాయి. ఈ వైఫల్యాల కారణంగా ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిపోతున్నది. ప్రస్తుతం ఉన్న పాలకుల కాలంలోనే ఈ అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని, పరీక్షా నిర్వహణలో సమర్థవంతంగా వ్యవహరిస్తున్నారని చెప్పడం లేదు. ఏనాటి నుంచో ఇది కొనసాగుతున్నది. ప్రశ్నపత్రాలు లీక్ అయిన విషయం కొన్ని సందర్భాల్లో బయటపడుతుంది. ఇలా బయటపడిన సందర్భాల్లో ప్రభుత్వం విధిలేని పరిస్థితుల్లో పరీక్షలను వాయిదా వేస్తున్నది. మళ్లీ పరీక్షలు నిర్వహిస్తున్నది. ఇందుకు గత పదేళ్లలో చూసినా ఎన్నో ఉదహరించవచ్చు. రద్దు అయిన పరీక్షలకు తిరిగి హాజరు కావాల్సిన విద్యార్థుల పరిస్థితి ఒక్కసారి పాలకపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షలకు తయారై రాయాల్సిన సమయానికి అది వాయిదా పడినా లేక రాసిన పరీక్షను రద్దుచేసి మళ్లీ రాయమన్నా ఆ విద్యార్థులు ఎంతటి నిరాశానిస్పృహలకు గురవుతారో పాలకులు ఆలోచించడం లేదు. ఇక ప్రశ్నపత్రాలు లీక్ అయి బయటపడకుండా ఉంటే ఈ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబును కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా పైకివెళ్లిపోతుంటే సంవత్సరం పొడువునా శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. ప్రభుత్వంపరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఈ పరీక్షలపై పటిష్టమైన నిఘా ఉంచాలి. అసలు అవి ఏ దశలో లీక్ అవు తున్నాయి?బాధ్యులు ఎవరు? ప్రశ్నపత్రాలుతయారు చేసేవారా?వాటిని సరిచూసి సక్రమంగా ఉన్నాయా?లేదా అని నిర్ధారించేవారా? లేక ఈ ప్రశ్నపత్రాలు రహస్యంగా తయారు చేసి రవాణా చేస్తున్నవారా? లేక పరీక్షా కేంద్రాలకు చేరిన తర్వాత అది నిర్వహిస్తున్న అధికారులా? తదితర విషయాలు క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. గతంలో ఒకసారి మెడికల్ ప్రశ్నపత్రాలు రూపొందించిన ప్రొఫెసరే లీక్‌కు బాధ్యుడు కాగా మరొకసారి ఎంసెట్ ప్రశ్నపత్రాలు ముద్రించిన ప్రింటింగ్ యజమాని బాధ్యుడైనట్లు అప్పటి పోలీసుల దర్యాప్తులో వెల్లడయింది. మొత్తం ఇలాంటి కీలకమైన పరీక్షల్లో కూడా అవకతవకలు జరుగుతుండడంతో విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో స్పష్టమవుతున్నది. చదువుల తల్లి సరస్వతిదేవిని నడిబజారులో విక్రయించేఘోర స్థితి చేరడం, చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనలతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం దురదృష్టకరం. ఇందుకు కోచింగ్ సెంటర్లను కానీ, మరి కొన్ని రెసిడెన్షియల్ కాలేజీలనుకానీ నిందించి ప్రయోజనం లేదు. విద్యను వ్యాపారవస్తువుగా మార్చి స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం ప్రభుత్వమే వారికి కల్పించినట్లు పరిస్థితులు చెబుతున్నాయి. వారిలో కూడా కొందరు ఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించే వారు కూడా ఉన్నారు. కానీ తమ కళ్లముందే వెలసిన కోచింగ్ సెంటర్లు అతి స్వల్పకాలంలోనే కోట్లకు పడగెత్తడం చూసిన వారికి ఆ 'ఉన్నతి'ని తాము కూడా సాధించాలనే ఆశ పెరగడం సహజమే. ఆ ఆశే దురాశగా రూపాంతరం చెందినప్పుడు అక్రమాలకు అదుపు ఉండదు. అందుకే వారిని విమర్శించడానికి ముందు ఈ పరీక్షల నిర్వహణకు వేలాదిరూపాయల జీతభత్యాల రూపేణ ప్రజాధనం తీసుకుంటూ బాధ్యత వహిస్తున్న సంబంధిత అధికారులను నిలదీయాలి. ఆశాఖలోని కొందరు అధికారుల అవినీతితో పాటు రాజకీయజోక్యం, ఆశ్రిత పక్షపాతం వల్లనే పరీక్షల కు ఈ దుస్థితి దాపురిస్తున్నది. అంతేకాదు పరీక్షాపత్రాలు లీకైన సందర్భాల్లో కూడా బాధ్యులైన అధికారులపై పటిష్టమైన చర్యలు లేకపోవడం వల్లనే మళ్లీమళ్లీ పునరావృతం అవుతున్నాయి. అక్రమాలకు బాధ్యులైన అధికారులను తొలగించడమే కాదు, క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేసివారి ఫొటోలను మీడియా ద్వారా, వాల్‌పోస్టర్ల ద్వారా ప్రజలకు తెలియపరచాలి. ప్రభుత్వం అంత కఠినంగా వ్యవహరించకపోతే డబ్బులతో పరీక్షాపత్రాలు కొనుగోలు చేయాలనే ఆశపడేవారికి, వ్యాపారం చేసేవారికి భయం ఉండదు.

జీవితంలో తృప్తి పడటం నేర్చుకున్న వ్యక్తి ఎన్నడూ విచారానికి గురికాడు. అది చేతకాని వ్యక్తి ఎప్పుడూ దుఃఖానికి గురవుతూనే ఉంటాడు.



జార్జి ఇలియట్

నీ గురించి ప్రజలు ఏమనుకోవాలని కోరుకుంటావో, అలా కావడానికి ప్రయత్నించడంలోనే జీవితానికి సార్థకత ఉంది.



విలియం జోన్స్

# విస్తరిస్తున్న అవయవాల వ్యాపారం

**అన్నింటి కంటే ముఖ్యంగా అవయవదానం గూర్చి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. అమెరికా, స్పెయిన్ లాంటి దేశాల్లో పదిలక్షల మందిలో మరణానంతరం నలభై మంది అవయవదానం చేస్తుంటే, యునైటెట్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, స్వీడన్ తదితర దేశాలో ఇరవైఅయిదు మందివరకు ఉన్నారు. మన దేశంలో కేవలం 0.8కు మాత్రమే పరిమితమౌతున్నారు. ఇక యువకులను మోసం చేసి కిడ్నీ వ్యాపారం చేసే వారిపై చర్యలు అంతంత మాత్రంగా ఉంటున్నాయి. దర్యాప్తు విచారణలో జరుగుతున్న జాప్యం కూడా ఇందుకు ఒక కారణంగా చెప్పచ్చు. ఇప్పటికైనా ఈ విషయంలో పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అవయవమార్పిడి వైద్యం సామాన్యులకే కాదు సన్నజనానికి కూడా అందుబాట్లోకి తేవాలి.**

దామెర్ల సాయిబాబ

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆట పట్టిస్తుంది. అదే ఆశ మరో అడుగు ముందుకు వేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతో కొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడు ఆలోచించడం లేదు. ఏమిచేసైనా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఇది అది అని కాదు. ఎక్కడబడితే అక్కడ మంచి చెడులు గూర్చి పట్టించుకోకుండా డబ్బుసంపాదనే ధ్యేయంగా కొందరు చేయరాని, చేయకూడని పనులు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. మానవ అవయవాలు, జీవితాలతో వ్యాపారం చేసే దుస్సంప్రదాయానికి తెగపడుతున్నారు. ఈ డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి ఆ తర్వాత సదరు వ్యక్తిని హత మార్చి డబ్బు కాజేసే కార్యక్రమం గూర్చి వింటుంటుంటే ఆవేదన కల్గుతుంది. మనుషుల ప్రాణాలు అత్యంత కిరాతకంగా తీసి దాన్ని డబ్బుగా మార్చుకోవడం కంటే మరొక దుర్మార్గం ఉండదేమో. ఇక మానవ అవయవాల వ్యాపారం కూడా తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరిస్తున్నది. శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ రాకెట్ కొనసాగుతున్న విషయం గతంలో బయటపడింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠాను పోలీసులు పట్టుకున్నారు. తాజాగా హైదరాబాద్‌లో గత నెలలో వెలుగు చూసిన కిడ్నీల వ్యాపారంలోవిస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. కేవలం తొమ్మిది పడకలకు అనుమతులు పొందిన ఆస్పత్రిని ఏకంగా ముప్పయి పడకలతో నిర్వహిస్తూ అందులో కిడ్నీల మార్పిడి చేసే వ్యాపారం చేస్తున్నట్లు ఒక వ్యక్తి టెలిఫోన్ ద్వారా పోలీసులకు సమాచారం అందించడంతో జరిపిన తనిఖీల్లో బయటపడింది. తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళలను హైదరాబాద్‌కు తీసుకువచ్చి గత నెల 17న వారి నుండి కిడ్నీలు తీసి కర్ణాటకకు చెందిన మరో ఇద్దరికి అమర్చినట్లు దర్యాప్తు అధికారులుగుర్తించారు. కిడ్నీ గ్రహీతల నుండి యాభైఐదు లక్షల రూపాయల మేర వసూలు చేసి కిడ్నీదాతలకు నాలుగు లక్షలు మాత్రమే ఇచ్చినట్లు అధికారుల దర్యాప్తులో బయటపడింది. ఇలా ఈ ముఠా దాదాపు తొంభైకి పైగా కిడ్నీమార్పులు చేసినట్లు చెపుతున్నారు. అనేక రాష్ట్రాల్లో ఈ కేసులు విస్తరించి ఉండడంతో స్థానిక పోలీసుల నుండి దర్యాప్తును రాష్ట్ర సిఐడికి ప్రభుత్వం అప్పగించింది. గత ఏడాదిలో మరొక కిడ్నీ మార్పిడి వెలుగుచూసిన కేసులో అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ సూత్రధారి హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యుడుగా కేరళ పోలీసులు గుర్తించారు. కొచ్చి విమానాశ్రయంలో పట్టుబడిన నిందితుడు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు ముఠా ఈ కిడ్నీ వ్యాపారంలో పాలుపంచుకోగా అందులో ఒక వైద్యుడు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూసింది. అటు కర్ణాటక ఇటు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పేద యువకులను ఇరాన్‌కు తీసుకువెళ్లి అక్కడ వారి కిడ్నీలను అమ్ముతున్నారు. ముఖ్యంగా డబ్బుఅవసరం ఉన్న పేద యువకులను గుర్తించి వారికి డబ్బు ఆశచూపి, వారికి కావాల్సిన పాస్‌పోర్టు, వీసాలు దళారులే సమకూర్చి ఇరాన్‌కు తరలిస్తున్నారు. ఎవరికిడ్నీ ఏ గ్రహీతకు సరిపోతుందో మెడికల్‌గా నిర్ధారించుకొన్న తరువాత ఈ మార్పిడి కార్యక్రమం చేయిస్తున్నారు. అయితే బాధిత యువకుడు ఒకరు ఇటీవల మరణించడంతో అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కూపీలాగుతున్నారు. అంతకు ముందు హైదరాబాద్‌లో ఇలాంటి సంఘటనే చోటు చేసుకొన్నది. హైదరాబాద్‌కు చెందిన ఒక యువకుడు విశాఖపట్నం వెళుతున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పివెళ్లి శ్రీలంకలోని కొలంబోలో శవమై తేలాడు. కూపీలాగడంతో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ విఫలమై ప్రాణాలు కోల్పోయినట్లు వెలుగుచూసింది. ఎందరో యువకులు దళారుల మాయలో పడి డబ్బుల ఆశలో ఈ వలలో చిక్కుకొంటున్నారు. ఈ అవయవాల మార్పిడి ఆపరేషన్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారినట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగు చూస్తున్న విషయాలు స్పష్టం చేస్తున్నాయి. మరొకపక్క కిడ్నీ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీవ్యాధి దేశవ్యాప్తంగా తెలుగురాష్ట్రాల్లో బాగా పెరిగిపోయింది. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు,ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనికితోడు వాతావరణ కాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్రపిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారు. దాదాపు పదిలక్షల వరకు మూత్రపిండాలు మార్పిడి చికిత్సచేయాల్సిన అవసరం ఉందంటున్నారు. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చే దాతలు ముందుకు రావడంలేదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక డయాలిసిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికిమార్పిడి చికిత్స ఒక్కటేపరిష్కారం. అయితే ఇందుకు యాభైలక్షల రూపాయల వరకు వ్యయంచేయాల్సి ఉంటుంది. నిరుపేదలుఅంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లో లేరు. మరొకపక్క ప్రభుత్వం నుండి ఈవిషయంలో పెద్దగా శ్రద్ధ కన్పించడంలేదు. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తుల నుంచి అవయవాలు సేకరించి 'జీవన్‌ధార్' పథకంకింద ముందుగా నమోదు చేయించు కున్న వారికి సీనియార్టీ బట్టి మార్పిడి చికిత్సచేస్తున్నారు. అయితే ఏళ్లతరబడి ఎదురు చూసి తమ టర్మ్ వచ్చేలోపలే అసువులు బాసినవారెందరో ఉన్నారు. తెలంగాణలో అవ యవ మార్పిడికి నలభైఒక్క ఆస్పత్రులకే అనుమతులున్నా యి. దాదాపు 15 వేల 7 వందల మందికి పైగా జీవన్ ధార్ ట్రస్టులో రిజిస్టర్ చేసుకొని ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. ఇప్పటికీ పరిస్థితుల్లో మార్పు వచ్చినట్టు కన్పించడం లేదు. తెలంగాణలో, అటు ఆంధ్రప్ర దేశ్‌లో డయాలసిస్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మం చానికే పరిమితమై రోజురోజుకూ కృంగి కృశించి అసువులు బాస్తున్న వేలాది కుటుంబాల వేదన వర్ణనాతీతంగా ఉంది. నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయకస్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన వర్ణనాతీతం. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్సఅందించే ఏర్పాటుచేసింది. అవి అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడేస్థాయిలో, అందుబాటులో లేవనే చెప్పచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడ మేకాక ఇటు ప్రభు త్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సి న అవసరంఉంది. అన్నింటి కంటే ముఖ్యంగా అవయవదా నం గూర్చి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. అమెరికా, స్పెయిన్ లాంటి దేశాల్లో పదిలక్షల మంది లో మరణానంతరం నలభైమంది అవయవదానం చేస్తుంటే, యునైటెట్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, స్వీడన్ తదితరదేశాలో ఇరవైఅయిదు మందివరకు ఉన్నారు. మన దేశంలో కేవలం 0.8కు మాత్రమే పరిమితమౌతున్నారు. ఇక యువకులను మోసంచేసి కిడ్నీ వ్యాపారం చేసే వారిపై చర్యలు అంతంత మాత్రంగా ఉంటున్నాయి. దర్యాప్తు విచారణలో జరుగుతున్న జాప్యం కూడా ఇందుకు ఒకకారణంగా చెప్పచ్చు. ఇప్పటికైనా ఈ విషయంలో పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసు కొని అవయవమార్పిడి వైద్యం సామాన్యులకే కాదు సన్నజనానికి కూడా అందుబాట్లోకి తేవాలి. •

## ఒక్క మాట

# విమాన ప్రయాణాలు ఎంత వరకు సురక్షితం!

బి.మధుసూదన్‌రెడ్డి

దక్షిణ కొరియాలో గత ఆదివారం జరిగిన ఘోర విమాన ప్రమాదంలో ఏకంగా 179మంది దుర్మరణం పాలవడం వింటేనే విమాన ప్రయాణం అంటే వణుకు పుట్టేస్తున్నది. 175 మంది ప్రయాణికులతో పాటు ఆరుగురు సిబ్బందితో కూడిన విమానం థాయిలాండ్ నుంచి సియోల్‌కు 290 కిమీ దూరంలోఉన్న ముయాన్‌కు బయలుదేరి జెజు ఎయిర్‌కు చెందిన బోయింగ్ జెట్ విమానం దిగుతుండగా కుప్పకూలిపోయి రక్షణ గోడను ఢీకొని ముక్కలైపోయి 179 మందిని పొట్టన పెట్టుకుంది. ఇద్దరు సిబ్బంది మాత్రమే గాయాలతో బయట పడ్డారు. ప్రపంచవ్యాప్తంగా 2024లో జరిగిన అత్యంత ఘోర విమాన ప్రమాదంగా దీనిని గుర్తిస్తున్నారు. అదే విధంగా ప్రపంచ క్రిస్టియన్లు బాక్సింగ్ డే వేడుకల్లో మునిగిన వేళ అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం 25 డిసెంబర్‌న కజకిస్థాన్‌లో కూలిపోవడంతో 38 ప్రాణాలు కోల్పోవడం, 29 మంది గాయాలతోబయటపడడం కూడా మనల్ని కలిచి వేసిన ప్రమాదంగా మన మనసుల్లో నమోదు అయింది. ఈ విమానాన్ని రష్యా మిలిటరీ కూల్చి వేసిందనే ఆరోపణ కూడా వినవలసిరావడం విచారకరం. తరుచుగా జరుగుతున్న వాణిజ్యపరమైన విమాన ప్రమాదాలు ప్రపంచ ప్రయాణికుల గుండెల్లో వణుకును పుట్టిస్తున్నాయి. ఏవియేషన్ వర్గాల అధ్యయనాల ప్రకారం 53 శాతం విమాన ప్రమాదాలు మానవ తప్పిదాలతో, 21 శాతం మెకానికల్ వైఫల్యాలతో, 11శాతం ప్రతికూల వాతావరణాల వల్ల జరుగుతున్నట్లు తేలింది. అయినప్పటికీరోడ్డు, రైలు ప్రయాణాలతో పోల్చితే విమాన ప్రమాదాలు చాలా తక్కువగా నమోదు అవుతున్నట్లు వివరిస్తున్నారు. 2018 22 మధ్య సమయంలో ప్రపంచవ్యాప్తంగా 13.7 మిలియన్ల విమానయాన ప్రయాణీకుల్లో ఒక్క ప్రయాణీకుడు మాత్రమే ప్రమాదంలో ప్రాణం కోల్పోయినట్లు గణాంకాలు తేలుపుతున్నాయి. అదే విధంగా 16 మిలియన్ల వాణిజ్య విమానాల్లో ఒక్కటి మాత్రమే ప్రమాదానికి గురి అవుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 2024లో ప్రపంచ వ్యాప్తంగా తీవ్రమైన వాణిజ్యపరమైన విమాన ప్రమాదాలు 20 వరకు జరుగగా, అందులో 400 వరకు ప్రయాణీకులు మరణించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2024లో రష్యా మిలటరీ విమాన కూల్చివేతలో 74 మంది, బ్రెజిల్ ప్రమాదంలో 62మంది, కాట్మండు ప్రమాదంలో 18మంది, రష్యా విమానప్రమాదంలో 15మంది, లుతువానియా విమాన ప్రమాదంలో నలుగురు ప్రయాణీకులు/సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. భారత్‌లో మాత్రమే ఒక్క ఏడాది 2022లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.69 లక్షల మంది ప్రాణాలు వదిలారు. 2023లో సగటున రోజుకు 474మంది ప్రజలు మరణిస్తున్న విషయం మరువరాదు. 2014- 23 మధ్య కేవలం భారత్‌లో జరిగిన 638 రైలుప్రమాదాల్లో 2,453 మంది మృతి చెందినట్లు తెలుస్తున్నది. విమాన ప్రయాణాల భద్రతకు విమాన పైలెట్‌సిబ్బంది, విమాన ఇంజన్ కండీషన్,సిబ్బందికి అందించే శిక్షణలాంటిఅంశాలు సంబంధాన్ని కలిగి ఉంటాయి. విమాన ప్రమాదాలకు కొంతవరకు పక్షులు ఢీకోవడం కూడా మరోకారణంగా గుర్తించబడింది. ఇప్పటికైనా విమానయానాలు పరలోక ప్రయాణాలు కాకుండా వారిని సురక్షితంగా తమ తమ గమ్యస్థానాలకు చేర్చాలని, మానవ తప్పిదాలను పూర్తిగా తప్పించాలని ఆశిద్దాం. •

# గాజాపై అమెరికా అధ్యక్షుని ప్రభావం

ఎం కె కుమార్

ట్రంప్ గాజాపై అమెరికా యాజమాన్యాన్ని ప్రస్తావిస్తూ, 'మేము దానిని సొంతం చేసుకుంటాం, అభివృద్ధి చేస్తాం, వేలాది ఉద్యోగాలు కల్పిస్తాము" అంటూ గాజాను ఒక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా చూపే ప్రయత్నం చేశారు. గతంలో కూడా ట్రంప్ "జస్ట్ క్లీన్ అవుట్" అంటూ పాలస్తీనా ప్రజలను జోర్డాన్, ఈజిప్టుకు బలవంతంగా తరలించాలనే సూచన చేశారు. ఇది 1948 జెనీవా కన్వెన్షన్ ప్రకారం జాతిహత్య ఉద్దేశం కింద పరిగణించబడుతుంది. అంతేకాదు, ఇజ్రాయెల్ జరుపుతున్న యుద్ధ నేరాలను విమర్శించే ఐక్యరాజ్యసమితి, మానవ హక్కుల మండలి, పాలస్తీనా ప్రజలకు సహాయపడే యుఎన్ ఏజెన్సీలకు మద్దతును కూడా ట్రంప్ ఉపసంహరించుకున్నారు. ఇజ్రాయెల్‌ను తక్షణంగా ఆపాల్సిన అవసరం ఉన్న సమయంలో, ట్రంప్ ప్రభుత్వం 2000 పౌండ్ల బాంబుల సరఫరాను కొనసాగించింది. ఇది గాజా, వెస్ట్‌బ్యాంక్, లెబనాన్, సిరియాలో ఇజ్రాయెల్ హింసను మరింత పెంచడానికి దోహదపడింది. ట్రంప్ చేసిన ప్రకటనలు గాజా ప్రజలను పూర్తిగా తరిమేయాలని ఉద్దేశించినట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాలస్తీనాప్రజలు, ప్రతిఘటన వర్గాలు ట్రంప్ మాటలను ఖండించాయి. ప్రపంచ మంతా గాజాను జియోనిస్ట్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రదేశంగా చూస్తున్నది. ట్రంప్ మాత్రం దానిని మరణం, విధ్వంసంగా పేర్కొన్నారు. ట్రంప్ నిజంగా గాజాపై అమెరికా దండయాత్రకు ప్రణాళిక వేస్తున్నాడా? లేక ఇది కేవలం రాజకీయ ఆడంబరమా? కాలమే సమాధానం చెప్పాలి. ట్రంప్ తనను యుద్ధాలను ముగించే నేతగా ప్రస్తావించుకున్నాడు. ఆయన చర్యలు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని24 గంటల్లో ముగిస్తానని చెప్పినా, అది సాధ్యపడలేదు. గాజా కాల్పుల విరమణ కూడా మిగిలిపోలేదు. ఇప్పుడు ఆయన గాజా జనాభాపై జాతి ప్రక్షాళనకు మద్దతుగా మాట్లాడటం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర విమర్శలకు గురైంది. ట్రంప్ ప్రవేశపెట్టిన అబ్రహం ఒప్పందాలు ప్రణాళిక, పాలస్తీనా స్వేచ్ఛా ఉద్యమాన్ని అణిచివేయడానికి రూపొందించబడింది. ఆయన అల్లుడు జారెడ్ కుష్నర్ ముందుకు తెచ్చిన ఈ ప్రణాళికను బిడెన్‌హారిస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. దీని ద్వారాఈజిప్ట్, జోర్డాన్, మొరాకో, యుఎఇ, సూడాన్ దేశాలను ఇజ్రాయెల్‌తో ఒప్పందాలు చేసుకునేందుకు ఒత్తిడి చేశారు. ఇప్పుడు సౌదీ అరేబియా కూడా ఒప్పందంలో చేరాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ఒప్పందాల అసలు ఉద్దేశ్యం పాలస్తీనా, హిజ్బుల్లా, ఇరాక్, ఇరాన్, యెమెన్ వంటి ఖియాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్ అనే దేశాలు, సంస్థలను అణగదొక్కడమే. అక్టోబర్ 7న గాజాలో తిరుగుబాటు, జైలు విచ్ఛిన్నం, విధ్వంసం జరిగింది. దీని తర్వాత, ఈ ఒప్పందాలను సమర్థించడం అరబ్ దేశాలకు కూడా కష్టంగా మారింది. ట్రంప్ యుద్ధాలకు వ్యతిరేకి కాదు. ఆయన చర్యలు గాజా ప్రజల పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ఇజ్రాయెల్ జియోనిస్ట్ లాబీ, వైట్‌హౌస్, అమెరికా పాలనపై ఎంత ప్రభావం కలిగిఉందో ప్రపంచం చూస్తోంది. అత్యంత ప్రజాదరణ లేని నాయకుడైన ట్రంప్, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) అరెస్ట్ వారెంట్ ఉన్న నెతన్యాహును వైట్‌హౌస్‌కు ఆహ్వానించాడు. దీనివల్ల ఆయన "అమెరికా ఫస్ట్" అనే నినాదం వెనుక "ఇజ్రాయెల్ ఫస్ట్" వుంది కదా? అనే ప్రశ్న ఉత్పన్నమయింది. అమెరికా ఆధిపత్యం తగ్గి



పోతున్న ఈ పరిస్థితిలో, ట్రంప్ తన యుద్ధాలు, ఆంక్షలు, బెదిరింపులు ఇకపై పని చేయవని గ్రహించాలి. జి7దేశాలకు ప్రత్యామ్నాయంగా బ్రిక్స్ ఆవిర్భావం ప్రపంచ శక్తి సమతుల్యతను మార్చేస్తోంది. ఇజ్రాయెల్ వద్ద ఆధునిక ఆయుధాలు,బలమైన మద్దతుఉన్నప్పటికీ, గాజాలో విజయం సాధించలేకపోయింది. కాల్పుల విరమణ ఒప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. హమాస్‌ను ఓడించలేకపోయింది. బందీ లను విడిపించలేకపోయింది. తన స్వంత ప్రజల దగ్గరే ఓడిపోయిన నెతన్యాహు, యుద్ధ నేరాలకు బాధ్యుడయ్యాడు. అన్ని హింసల మధ్య పాలస్తీనా ప్రజలు లొంగిపోవడానికి నిరాకరించారు. ఇజ్రాయెల్ అమెరికా యుద్ధ యంత్రాన్ని ఎదుర్కొంటూ, తమ హక్కులకోసం పోరాటం కొనసాగిస్తున్నారు. ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజాలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై అనేక చర్చలు జరిగాయి. దీనికి ప్రధాన కారణాలు,విస్తరించిన ఇజ్రాయెల్ సాయుధ దళారులకు విరామం అవసరం. అమెరికా కొత్త అధ్యక్షుడి ఒత్తిడి, తక్కువ హింసాత్మక విధానాలను అనుసరించాలనే వ్యూహం వుంది. ట్రంప్ నెతన్యాహును ఏ విధంగా ఒప్పించి ఉంటారనే ప్రశ్నకు ఒక అంచనా ఉంది. ఆయన అమెరికా వ్యూహాన్ని అనుసరించాలి. అదే సమయంలో యుద్ధాలను తగ్గిస్తూ ప్రపంచ ఆధిపత్యాన్ని కొనసాగించాలని సూచించి ఉండవచ్చు. నెతన్యాహు కూడా ఇది తన సైన్యానికి విశ్రాంతి కల్పించడానికి, బందీల విడుదల ద్వారా దేశీయ ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగపడుతుందని భావించవచ్చు. అంతర్జాతీయంగా ఒక సానుకూలత సృష్టించడానికి ఉపయోగపడుతుందని అంగీకరించవచ్చు. ట్రంప్ నెతన్యాహును ఏమని ఒప్పించి ఉంటారనే ప్రశ్నకు ఒక అంచనా ఇది. అమెరికా వ్యూహాన్ని మార్చే ప్రయత్నంలో భాగంగా, ప్రపంచ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు యుద్ధాన్ని పూర్తిగా నిలి పివేయకుండానే మరొక మార్గాన్ని అన్వేషించమని సూచించి ఉండవచ్చు. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ పాలస్తీనియన్లను ఈజిప్ట్, జోర్డాన్‌లో పునరావాసం కల్పించాలని ప్రతిపాదించారు. అయితే, ఈ నిర్ణయాన్ని పాలస్తీనియన్లు, ఈజిప్ట్, జోర్డాన్‌తోపాటు ఇతర అరబ్‌దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ట్రంప్ గాజాలో అమెరికా ప్రత్యక్ష పాత్ర ఉండొచ్చని కూడా పేర్కొన్నారు. అయితే, ఈ తరలింపు వ్యూహం విఫలమయ్యేలా కనిపిస్తోంది. ఎందుకంటే అన్ని అరబ్ దేశాలు దీనికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలిచాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, యుద్ధంకాకుండా అమెరికా, ఇజ్రాయెల్ తమ లక్ష్యాలను ఎలా సాధిస్తాయి? శాంతియుత మార్గాలు పనిచేయకపోతే, మళ్లీదాడులకు, యుద్ధానికి మారుతారా? ఈ అస్పష్టత కారణంగా గాజా ప్రజలు, శాంతిని కోరుకునే ప్రపంచం ఆందోళనతో ఎదురుచూస్తోంది. అధ్య క్షుడు ట్రంప్ యుద్ధం కాకుండా ఆధిపత్యాన్ని సాధించాలనే లక్ష్యంతో ఉన్నాడు. ఈ వ్యూహంలో ప్రధానంగా రెండు భాగాలు ఉన్నాయి. పొరుగు ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం. ఇందులో గ్రీన్‌ల్యాండ్ లేదా కెనడా వంటి ప్రాంతాలను స్వాధీనం చేసుకోవాలని టార్గెట్ ఉంది. ఇది అమెరికాకు సహజ వనరులను పెంచుతుంది. రష్యా, చైనాలపై వ్యూహాత్మక క్షేత్రం ఏర్పడటానికి దోహదపడుతుంది. వ్యూ హాత్మకలోతును పెంచడం. అమెరికా, ఆర్కిటిక్ ప్రాంతంపై నియంత్రణ పెంచుకోవడం ద్వారా మరింత ప్రభావవంతంగా మారుతుంది. అలాగే యూరోపియన్ దేశాలకు సమీపంగా కొత్త గ్రీన్‌ల్యాండ్ సరిహద్దు ఏర్పడుతుంది. ఈ వ్యూహం వాస్తవంగా యుద్ధం లేకుండా అమెరికాకు విజయాన్నిసాధించడంలో సహాయపడుతుంది. అలాగే కొన్ని విధ్వంసకర యుద్ధాలను నివారించడంలో దోహదం అవుతుందని ఊహించవచ్చు. ఈవ్యూహరచన గతంలో జరిగిందే. అమెరికా, అంతరిక్ష లేదా వైమానిక యుద్ధంవైపు అడుగులు వేయాలని సూచిస్తుంది. ట్రంప్ వంటి నాయకులు తమ అధికారాన్ని సాధించడానికి చేసే వ్యూహాలు చాలా దేశాలకు ఇబ్బందులను కలిగిస్తాయి. •

## ప్రజావాక్కు



### బోసిపోతున్న ప్రభుత్వ ఖజానా

ప్రయాగరాజ్ స్టేషన్‌లో ట్రైన్ కోసం బెంచ్ మీద కూర్చుని నిరీక్షిస్తున్న పూరీశంకరాచార్య నిశ్చాలానంద స్వామి వారినిచూసి ఆయన చాలామంది రాజకీయనాయకులు, పెద్ద ప్రభుత్వ ఉద్యోగులు నేర్చుకోవలసింది ఎంతైనా ఉంది. కళ్ల భైరులు తెచ్చే ఆయన ప్రొఫైల్ చూస్తే ఆయన ఎంత సామాన్య జీవితం గడుపుతున్నారో అర్థంఅవుతోంది. ప్రజాధనాన్ని విలాసవంతమైన ప్రయాణ ఖర్చులకు,తమ తమ బంధుమిత్రుల దైవదర్శనాలకు, పనిపేరుతో విలాస ప్రయాణాలకు ఖర్చుపెట్టేవీరుఇలాంటి మహానుభావులను చూసయినా స్వయం అవలోకన చేసుకొని నడుచుకుంటే ప్రభుత్వాల ఖజానా ఎందుకు బోసి పోతుంది. ఆలోచించాలి. డిప్యూటీ సి ఎం గారు ఈ విషయములో ఒక్కరే కొరడా ఝూళిపించగల సామర్థ్యం ఉన్న వారు అనుకోవడంలో సందేహం లేదు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### వ్యాఖ్యల దుమారం

**బిజెపికి** చెందిన ఎమ్మెల్యే, ఎంపి మంత్రులు తరుచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తాజాగా మోహన్‌భగవత్ వీరి పంచన చేరారు. దేశ చరిత్రను, దివంగత నాయకులను అవమానిస్తూ మాట్లాడటంఅంటే వీరికిచాలా ఇష్టంలాఉంది. ఎమ్మెల్యేలు, ఎంపిలు ప్రజల ముందు మాట్లాడే సమయంలో ఆచితూచి మాట్లాడాలి. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడటం సబబు కాదు.

-మిథునం, హైదరాబాద్

### ఆంగ్ల మాధ్యమంగా విద్యాబోధన

**కర్ణాటక,** తమిళనాడు రాష్ట్రాలు ఇటీవల ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే ఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమికవిద్య నుంచే ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నాయి. అందుకు అనుగుణంగా, వచ్చే విద్యా సంవత్సరం నుండే ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించటానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. జపాన్,ఐర్లాండ్,పోలాండ్, ఫిన్లాండ్,దక్షిణకొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది. దీంతోవిద్యార్థికిబోధనఅంశం సమగ్రంగా అర్థమవుతుంది.

-సి.హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### సెకి ఒప్పందం రద్దు చేసుకోవాలి!

**రాష్ట్ర** ముఖ్యమంత్రి విద్యుత్ కొనుగోలు వ్యయం తగ్గాల్సిందే అంటున్నారు. మరి గత ప్రభుత్వం సెకితో చేసుకున్న సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంరాష్ట్రానికి పూర్తిగా నష్టదాయకం. దానిపై తెలుగు దేశంపార్టీ న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించడం జరిగింది. ఆ తర్వాత ఒప్పందంలో అవినీతి చోటు చేసుకుందని ఆధారాలతో సహా అమెరికా న్యాయస్థానంలో కేసు కూడా నమోదు చేశారు. ఈ అవినీతిలో జగన్ లడ్డూలా దొరికాడు అనికూడా వ్యాఖ్యానించారు. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రభుత్వానికి భారమైన సెకి ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. లేదంటే కొనుగోలు షరతులనైనా మార్చుకోవాలి? ఈ విషయంలో ముఖ్యమంత్రి చర్యలు తీసుకోకపోతే ప్రజల్లో ప్రభుత్వం పై విశ్వాసం పోతుంది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### ఆ రోజులు మళ్లీరావు

మగ ప్రధానులు చూపలేని ధైర్యాన్ని ఇందిరాగాంధీ చూపారు. వారు చేయలేని సాహస కృత్యాలను ఆవిడ చేశారు. రాజకీయ ప్రత్యర్థుల నోటనుంచి శభాష్,వీరనారి,అపరదుర్గ అనే మాటలు వచ్చేలా పనిచేశారు. పాలన బావుంటే అప్పట్లో ఉన్న ప్రతిపక్ష నాయకులు ఇలానే ప్రశంసించేవారు. విలువలను పాటిస్తూ అధికార పార్టీ వారిని గౌరవంగా చూసేవారు. ఇప్పుడు అలాంటి ప్రతిపక్ష నాయకులు కాగడా పట్టుకుని వెతికినా కానరావటం లేదు. అధికారంలో ఉన్న వారిని చూసి అసూయపడే వారు ఎంత పనిచేస్తున్నా ప్రజలకు మంచి చేయడం కోసం చెమటోడ్చుతున్నా విమర్శించేవారు అధికారం కోసం పాకులాడే స్వార్థ బుద్ధి గలవారే కనబడుతున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అంతర్యుద్ధం

**బర్మాలో** జరుగుతున్న అంతర్యుద్ధం తారాస్థాయికి చేరిన బర్మాలో సామాన్య ప్రజలకు ప్రజాస్వామ్యం పట్ల ఉండే ఆకాంక్షను వ్యక్తీకరణ చేస్తుంది. 87 శాతం ఓట్లు గెలుచుకున్న సూకీ ని కాదని ముఖ్యమైన అధికారాలను దగ్గర పెట్టుకొని నియంతృత్వ పోకడలతో అధికారంలోకి వచ్చిన సైన్యం ను ప్రజలు ఎవగించుకుంటున్నారు. అది ప్రజాస్వామ్యం పట్ల ఆ పాలన పట్ల అక్కడి ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనం. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాపాలన జరిగితే మంచిది.

-భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

8-2Pg5.qxd:8-2Pg5.qxd 1/1/02 6:22 AM Page 1



# కేజ్రీవాల్ ఆరోపణలపై విచారణకు ఎల్జీ ఆదేశం

## ఆప్ అధినేత ఆరోపణలను ఖండించిన బిజెపి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తమ అభ్యర్థులను కొట్లుకుర్చుపెట్టికొనుగోలు చేసేందుకు కుట్రలు చేసిందని మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ విచారణకు అనుమతించారు. ఓట్లలెక్కింపు ఈనెల 8వ తేదీ జరుగుతున్నందున ఇప్పటి నుంచే అభ్యర్థులను కొనుగోలు చేసేందుకు బిజెపి సిద్ధం అవుతోందని కేజ్రీవాల్ ఆరోపించారు. అయితే ఈ వ్యాఖ్యలు బిజెపి ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నాయని, ఎన్నికల ఫలితాలను సైతం దిగజార్చేవిధంగా కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేస్తున్నారని బిజెపి ఆరోపించింది. ఇదిలా ఉండే లెఫ్టినెంట్‌గవర్నర్ వికె సక్సేనా ఈ ఆరోపణలపై వాస్తవాలు వెలికితీయాలంటూ విచారణకు ఆదేశించారు. ఢిల్లీ ఎసిబి అధికారులు కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు ఆయన ఉంటున్న సివిల్‌లైన్స్ నివాసానికి వెళ్లారు. అయితే ముందు లాంఛనంగా కేసు నమోదు చేయాలని ఎసిబి భావిస్తోంది. ఎసిబి చర్యలు తీసుకోవాల్సింది పోయి ఎందుకు డ్రామాలు చేస్తోందని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ప్రశ్నించారు. విచారణలో మొత్తం వాస్తవాలు వెలుగులోకి వస్తాయి కదా అని ఆయన పేర్కొన్నారు. మాజీ సీఎం ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ తన సోషల్‌మీడియా పోస్టులో మొత్తం 16మంది ఆప్ అభ్యర్థులకు బిజెపినుంచి ఆఫర్లు వచ్చాయని, వారికి మంత్రి పదవులివ్వడంతోపాటు ఒక్కొక్కరికీ రూ.15 కోట్లు ఇస్తామని ఆఫర్లు ఇస్తున్నారని కేజ్రీవాల్ విమర్శించారు. కొన్ని సర్వేసంస్థలు బిజెపికి 55 సీట్లు వస్తాయని ముందునుంచే చెపుతోందని, గడచిన రెండగు గంటల్లోనే 16 మంది తమ అభ్యర్థులకు ఈ ఆఫర్లు వచ్చాయని ఆయన చెప్పారు. ఎగ్జిట్‌పోల్స్ సర్వేల వివరాల వాస్తవికతను కేజ్రీవాల్ ప్రశ్నించారు. వారికి నిజంగా 55 సీట్లే వస్తుంటే మావాళ్లకు ఆఫర్లు ఎందుకు ఇస్తున్నారని కేజ్రీవాల్ ప్రశ్నించారు. దీన్నిబట్టే ఇవన్నీ బోగస్ సర్వేలని తెలిసిపోతున్నదని అన్నారు. ఆప్ అభ్యర్థులను చీల్చేందుకు బిజెపి మైండ్‌గేమ్ ఆడుతోందన్నారు. అయితే ఏ ఒక్కరు కూడా అటువైపు వెళ్లబోరని కేజ్రీవాల్ అన్నారు. ఆప్ సీఎం అభ్యర్థి కల్కాజీనుంచి పోటీ చేసిన అతిశీ మాట్లాడుతూ వారికి మెజార్టీ సీట్లు వస్తే మా అభ్యర్థులకు ఎందుకు ఆఫర్లు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఎగ్జిట్‌పోల్స్ అన్నీ కూడా బిజెపికే విజయం అని చెపుతూ ఆప్ అభ్యర్థులను నిస్తేజపరిచే కుట్రలుచేస్తోందని ఇదంతా బిజెపి కుట్రల్లో భాగమేనని అన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఈఅంశంపై సమగ్ర విచారణ జరగాలని భావిస్తున్నారని, ఎసిబి ఈ ఆరోపణల్లో నిజమెంతుందో వెలికితీయాలని ఎల్జీ వికె సక్సేనా కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 70 సీట్ల అసెంబ్లీ ఎన్నికలకుగాను ఓట్లలెక్కింపు ఈనెల 8వ తేదీన జరుగుతుంది. ఆరోజు ఫలితాలు కూడా వెల్లడి అవుతాయి.

# 25 బేసిస్‌పాయింట్లు తగ్గించిన ఆర్బీఐ

## రెపోరేట్లు తగ్గితేనే వ్యవస్థలోకి మరింత నగదు

### ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



**ముంబయి, ఫిబ్రవరి 7:** భారతీయ రిజర్వుబ్యాంకు రెపోరేట్లను ఈ ఏడాది తొలిసారి సవరించింది. మానిటరీ పాలసీ కమిటీ సమీక్షల్లో ఏకగ్రీవంగా 25 బేసిస్ పాయింట్లు తగ్గించాలని నిర్ణయించారు. 6.5నుంచి 6.25శాతానికి కుదించినట్లు గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారి నిర్వహించిన సమీక్ష అనంతరం రెపోరేట్ల వివరాలను ప్రకటించారు. ఆర్బీఐ సభ్యులతోపాటు ముగ్గురు బయటిప్రముఖులు, ఏకగ్రీవంగా రెపోరేట్లను తగ్గించాలని అభిప్రాయం వ్యక్తం చేసారన్నారు. 2020 మే నెల కరోనా కాలంనుంచి ఇప్పటివరకూ 11 సమీక్ష సమావేశాలు జరిగినా రెపోరేట్లు జోలికి వెళ్లలేదు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అంతర మనం ఆర్థికవనరుల వ్యవస్థపై ప్రభావం చూపిస్తున్నదని అందువల్లనే వృద్ధి కూడా చరిత్రాత్మక కనిష్ఠానికి తగ్గుతున్నదన్నారు. అయితే క్రమేపీ ప్రపంచ ఆర్థికవ్యవస్థ ఊపందుకుంటున్నదని మరింత పటిష్ఠపడుతుందన్న అభిప్రాయం వ్యక్తం చేసారు. వడ్డీరేట్ల కుదింపులో అమెరికా బాండ్ల రాబడులు కూడా ఒక్కసారిగాపెరిగాయి. అలాగే డాలర్‌కరెన్సీ కూడా పెరిగింది. జిడిపి వృద్ధిరేటు ఆర్థిక సంవత్సరంలో 6.4శాతంగా ఉంటుంది. రానున్న ఆర్థిక సంవత్సరంలో వాస్తవ వృద్ధి 6.7శాతంగాఉంటుందని, మొదటి త్రైమాసికంలో ఏడుశాతం, రెండోత్రైమాసికంలో 6.5శాతం, నాలుగోత్రైమాసికంలో 6.5శాతం గా ఉంటుందని ఆర్బీఐ వెల్లడించింది. ఇక రిటైల్ ద్రవ్యోల్బణం కూడా 48 శాతంగా ఉంటుందని గత త్రైమాసికంలో 4.4శాతంగా ఉందని మల్హోత్రా వెల్లడించారు. బ్యాంకులవద్ద నగదు లభ్యత పటిష్ఠంగానే ఉందని వ్యవస్థలోకి మరింత నగదును చొప్పించేందుకు అవసరమైన చర్యలు కూడా అమలవుతాయన్నారు. స్థిరాస్తులపై రాబడులు, ఈక్విటీలకూడా బ్యాంకులకు మంచి ఫలితాలిస్తున్నట్లు ఆయన చెప్పారు. అయితే డిజిటల్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. అన్నిరంగాలకు సంబంధించిన వారు కూడా కఠిన చర్యలకు ఉపక్రమించాలని బ్యాంకులు కూడా వీటిని కట్టడిచేసే కార్యాచరణ మరింతవేగంగా అమలుచేయాలని సూచించారు.

# దేశాన్ని అస్థిరపరిచేందుకు విచ్ఛిన్నకర శక్తుల కుట్రలు

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** దేశంలో కొన్ని విచ్ఛిన్నకరశక్తులు భారత్‌ను అస్థిరపరిచే కుట్రలుచేస్తున్నాయని దేశప్రజలు అప్రమత్తంగా ఉండి తిప్పికొట్టాలని ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్ హెచ్చరించారు. వాతావరణ మార్పులకంటే ఈ శక్తులనుంచి మరింత తీవ్రస్థాయి ముప్పు ఎదురవుతుందని కొందరు వ్యక్తులు ఈ తరహా వ్యవహారశైలితో కొనసాగుతున్నారన్నారు. మరికొందరయితే ఏకంగా ప్రజల్లోనే చీలికలు తెచ్చి వేర్పాటు వాద సిద్ధాంతాలను చొప్పిస్తున్నారని, కులం, మతం, ప్రాంతం ఆధారంగా విచ్ఛిన్నకర శక్తులు కీలకపాత్రలు పోషిస్తున్నారన్నారు. ప్రాంతీయతత్వం, జాతీయ వాదంలు రెండూ సమాంతరంగా వెళుతున్నాయని తరిచితరిచి చూస్తే జాతి వ్యతిరేకశక్తుల కుట్రలే ఇవన్నీ అని తెలుస్తుందన్నారు. కర్ణాటక సాహిత్య సంస్కృతిక వైభవ వేడుకల సభలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ ఈ జాతివ్యతిరేకశక్తులు విభిన్న మార్గాల్లో ఎదురవుతుంటారని, కొత్తకొత్త మార్గాలతో, అనేక అంశాలను చీలిక వాదానికి మూలంగా ఎంపికచేసుకని ప్రజల్లోకి చొప్పిస్తారని హెచ్చరించారు. దేశం సాంస్కృతిక వారసత్వ సంపదను మనమే పరిరక్షించుకోవాలని ఉపరాష్ట్రపతి అన్నారు. భారత దేశ అభివృద్ధి ఇపుడు ప్రపంచ దేశాలకు సైతం కనిపిస్తోందని, దేశ ప్రజలు ఈ అభివృద్ధి ఫలాలు అందుకుంటున్న దశలో విచ్ఛిన్నకర శక్తులు, వేర్పాటువాద శక్తులను గుర్తించి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. భారత ఆర్థిక ప్రగతిపై మాట్లాడుతూ ప్రపంచ ఆర్థికసంస్థలు ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు ఇతర సంస్థలన్నీ కూడా భారత్ ను పెట్టుబడులకు సానుకూల గమ్యస్థానంగా చూస్తున్నాయని అన్నారు. ప్రపంచస్థాయి పెట్టుబడులకు ఇపుడు భారత్ హబ్‌గా నిలవడం మన కెంతో గర్వకారణమని అన్నారు.



# లిఖిత పూర్వకంగానే జవాబిస్తాం

## కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్

**ముంబయి, ఫిబ్రవరి 7:** మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటుచేసుకున్నాయంటే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీచేసిన వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, సూచనలను తాము గౌరవిస్తున్నామని త్వరలోనే లిఖితపూర్వకంగా స్పందిస్తామని పేర్కొంది. మహారాష్ట్ర ఓటర్లకు సంబంధించి పూర్తి వాస్తవాలు విధానపరమైన అంశాలతోనే కమిషన్ సమాధానం ఇస్తుందని వివరించింది. కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రతిపక్షాలకు చెందినపార్టీలు ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకుని ఓటర్ల సంఖ్యపై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. అట్టడుగు వర్గాలకు చెందిన ఎందరో ప్రజల ఓట్లను ఓటర్ల జాబితాలనుంచి తొలగించారని, కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లు ఉన్నా అక్కడి ఓటర్లను మరో కేంద్రానికి మార్చారని ఆరోపించారు. ఈక్రమంలో మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలు తమకు ఇవ్వాలని ఈసీని కోరామని, దీనిద్వారా కొత్తగాచేరిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా తెలుస్తుందని తెలిపారు. అలాగే ఎంతమంది ఓటర్లను తొలగించారో ఒక బూత్‌నుంచి మరొక బూత్‌కు ఎందుకు బదిలీచేసారో కూడా తెలుస్తుందని పేర్కొన్నారు. అయితే ఈ విషయమై ఈసీనుచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా లేదు కనకనే ఓటర్ల జాబితాను తమకు ఇచ్చేందుకు ఎన్నికల సంఘం ఆసక్తిచూపించడంలేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిపై స్పందించిన కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ తాము లిఖిత పూర్వకంగానే సమాధానం ఇస్తామని ఇందులో వాస్తవాలను దాచే ప్రసక్తేలేదన్నారు.

# రెపోరేట్ల ప్రభావంలేని సెన్సెక్స్ నిఫ్టీ

## కీలక కంపెనీల షేర్లన్నీ దిగువన ట్రేడింగ్



**ముంబయి, ఫిబ్రవరి 7:** రెపోరేట్లను తగ్గిస్తూ ఆర్బీఐ ప్రకటించిన ఎంపిసి సమీక్ష నిర్ణయాలు ట్రేడర్లను సంతృప్తిపరచలేదు. నిఫ్టీ, సెన్సెక్స్ రెండూ కూడా దిగువప్రాంతంలోనే ట్రేడింగ్‌ముగించాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపించడంతో విదేశీ నిధులు అధికశాతం విత్‌డ్రా అయ్యాయి. వరుసగా మూడోరోజు కూడా ఈక్విటీలు తగ్గుముఖం పట్టాయి. 30షేర్ బిఎస్‌ఇ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 197.97 పాయింట్లు క్షీణించి 77,860.19 పాయింట్ల వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ ఆసాంతం అనిశ్చితంగానే కొనసాగింది. ఈ రోజు ట్రేడింగ్‌లోసుమారు 0.74శాతం క్షీణించి 77,475.4పాయింట్లకసైతం ఒకదశలోచేరింది. ఇక ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 43.40 పాయింట్లు క్షీణించి 23,559.95 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. ఐటిసి తన త్రైమాసిక ఫలితాల్లో తగ్గుదల నమోదుచేయడంతో రెండుశాతం షేర్లు క్షీణించాయి. నికరలాభం 5013.16క ఓట్లుగా కంపెనీ ప్రకటించింది. ఎస్‌బిఐ, ఆదాని పోర్ట్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఐసిఐసిఐబ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, పవర్‌గ్రిడ్‌లు కూడా ట్రేడింగ్‌లో వెనకబడ్డాయి. ఆర్‌బిఐ వడ్డీరేట్లకుదింపు మార్కెట్లకు ఎలాంటి ఊతం ఇవ్వలేదు. ఆర్‌బిఐ గవర్నర్ వ్యాఖ్యల్లో ఎలాంటి కొత్త అంశం లేదని భావించారు. బ్యాంకింగ్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్ఎంసిజి, ఇంధనరంగ స్టాక్‌లన్నీ కూడా ట్రేడింగ్‌లో వెనకబడ్డాయి. వీటికితోడు ఒక్కొక్కటిగా వస్తున్న ఆర్థిక ఫలితాలు కూడా మరి కొంత ప్రభావితం చేస్తున్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించినట్లు మెమతా ఈక్విటీస్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ ప్రశాంత్ తాప్సే అన్నారు. టాటాస్టీల్‌మాత్రం 4శాతం పెరిగింది. భారతి ఎయిర్‌టెల్ స్టాక్ నాలుగుశాతంపెరిగింది. ఐదురెట్లు నికరలాభం పెరిగి 16,134.6 కోట్లకుచేరింది. ఇండస్ టవర్స్ బిజినెస్ జోరందుకోవడం, ట్యారిఫ్ పెంపు వంటివికూడా కొంత షేర్లకు ఊతం ఇచ్చాయి. జొమాటో, మహీంద్ర, అల్ట్రాటెక్‌సిమెంట్; టెక్‌మహీంద్రాలు కూడా లాభాల్లోనే ముగిసాయి. వడ్డీరేట్ల ఆధారిత రంగాలయిన ఆటోమొబైల్ స్టాక్స్‌కూడా లాభనష్టాలులేని దశలోముగిసాయి. ఆర్‌బిఐ రేట్లవల్ల ఆటో, హోం లోన్లు కొంతమేర వడ్డీరేట్లు తగ్గవచ్చుని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెపుతున్నారు. రెపోరేట్లు ఎక్కువ ఉంటే డిపాజిట్లపై రిటర్నులు పెరుగుతాయి. పొదుపు, ఇన్వెస్ట్‌మెంట్ ఉత్పత్తుల రెపోరేట్లను ఇవి నిర్ణయిస్తాయి. రెపోరేట్లు తగ్గితే వడ్డీ ఆధారిత రంగాల్లో రిటర్నులు కూడా తగ్గుతాయి. ఆసియా మార్కెట్ల పరంగా దక్షిణకొరియా, జపాన్ మార్కెట్లు దిగువన ముగిస్తే షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు సానుకూలంగానే ముగిసాయి. ఇక యూరోపియన్ మార్కెట్లు కూడా దిగువస్థాయిలోనే ముగిసాయి. అమెరికా మార్కెట్లు మాత్రం ముందురోజు భారీగాపెరిగాయి. బ్రెంట్ ముడిచమురు 0.73శాతంపెరిగి బ్యారెల్‌కు 74.83డాలర్లుగా కొనసాగింది. మార్కెట్లనుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 3549.95 కోట్ల విలువైన షేర్లను విక్రయించి లాభాల స్వీకరణ బాటపట్టారు.

# అమెరికా తుదిజాబితాలో 487 మంది భారతీయులు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** అక్రమ వలసదారులను తరలింపు ప్రక్రియను ముమ్మరంచేసిన అమెరికా 104 మంది భారతీయులను వెనక్కి పంపించిన తర్వాత అమెరికా బహిష్కరించిన తుది జాబితాలో మరో 487 మంది భారతీయులు ఉన్నారని విదేశాంగశాఖ ప్రకటించింది. అమెరికా ప్రభుత్వం భారత్‌కు తెలియజేసిందని వెల్లడించింది. వలసదారులకు సంకెళ్లు వేసి తరలిస్తున్నారని వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ వీటికి సంబందించి అమెరికా వద్ద ఆందోళన తెలియజేసామని విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా అమెరికాతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. అక్రమంగా అమెరికా వెళ్లినట్లు గుర్తించిన భారతీయులను సురక్షితంగా తీసుకువస్తామన్నారు. సైనిక విమానాల్లో తరలిస్తోన్న ప్రక్రియపై మిస్రీ స్పందిస్తూ తాజా బహిష్కరణ ప్రక్రియ మునుపటి విమానాలతో పోలిస్తే భిన్నంగా ఉందన్నారు. అయినప్పటికీ జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అమెరికా ప్రభుత్వ విధానంలోనే పేర్కొన్నట్లు విదేశాంగ కార్యదర్శి స్పష్టంచేసారు. అక్రమ వలసదారులను తిరిగి స్వదేశాలకు పంపించే ప్రక్రియ కొత్తదేమీ కాదని భారత్ ఇప్పటికే ప్రకటించింది. గడచిన 15 ఏళ్లలో 15,756 మంది భారతీయులను వెనక్కి పంపించినట్లు విదేశాంగమంత్రి జైశంకర్ తెలిపారు. 2009లో ఈ సంఖ్య 734గా ఉండగా 2019లో గరిష్టంగా 2042 మందిని తిరిగిపంపించిందన్నారు. 2025లో భారత్‌కు ఇప్పటివరకూ 104 మందిని పంపించిందని విదేశాంగమంత్రి తెలిపారు.

# యుఎస్ ఎయిడ్‌లో 9700 మందికి ట్రంప్ ఉద్వాసన



**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ నిర్ణయాలుప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటికే ఇతర దేశాలపై టారిఫ్‌లు ఆంక్షలతో విరుచుకుపడుతున్న ఆయన స్వదేశంలోనూ కొన్ని సంస్థల్లో సమూల ప్రక్షాళన చేపట్టేందుకు సిద్ధం అయ్యారు. ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయినా అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అనే యుఎస్ఎయిడ్‌లో ఏకంగా 9700 మందికిపైగా ఉద్యోగాలను తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ఆలోచనచేస్తోంది. ఈసంస్థకు ప్రపంచ వ్యాప్తంగా పదివేలమందికిపైగా ఉద్యోగులున్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని చూస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్‌ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా, బ్యూరో ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండనున్నారట. మిగతా 9700 మందికి త్వరలోనే ఉద్వాసన పలకనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అయితే దీనిపై అమెరికా విదేశాంగశాఖనుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అటు డోజ్ విభాగ సారథి టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ యుఎస్‌ఎయిడ్ నేరగాళ్లసంస్థ అని ఆరోపించారు. ఈక్రమంలోనే ఇటీవల ఈ సంస్థలో వందలాదిమంది ఉద్యోగులను సెలవుపై పంపించారు. సుమారు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సాయంచేయడానికి ఆదేశాల అభివృద్ధికి, భద్రతకు నిధులు సమకూర్చడానికి యుఎస్ ఎయిడ్‌ను నెలకొల్పారు. ఈ సంస్థ వందలకోట్ల డాలర్లను సాయంగా అందిస్తోంది. అలాగే అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనా ట్రంప్ ఆంక్షలు విధించారు. ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై తాజాగా ఆయన సంతకంచేసారు. అమెరికా దాని మిత్రదేశం ఇజ్రాయెల్ లక్ష్యంగా నిరాధార దర్యాప్తులు చేపడుతోందని ఈసందర్భంగా అధ్యక్షుడు దుయ్యబట్టారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై అరెస్టువారంట్‌జారీచేసి అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు తన అధికారాలను దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. ఆంక్షల నేపథ్యంలో ఐసిసి అధికారులు అమెరికాలో ప్రవేశించకుండా వారిపై నిషేధాజ్ఞలు అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు.

# 700 మంది క్యాంపస్ రిక్రూట్‌లపై ఇన్ఫోసిస్ వేటు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ సుమారు 700మంది కొత్త ఉద్యోగులను మైసూరు క్యాంపస్‌నుంచి ఇంటికి పంపింది. ఐటి ఉద్యోగుల సంఘం నాస్కెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయిస్ సెనేట్ (నైట్స్) శుక్రవారం ఈప్రకటనచేసింది. జాయిన్ అయిన కొద్దినెలలకే వీరందరినీ తొలగించిందని నైట్స్ వెల్లడించింది. ఇది అత్యంత అనైతికమని ఇన్ఫోసిస్ నిర్బంధంగా ఉద్యోగులను పంపించివేయడం ప్రారంభించిందని అందులో భాగంగానే 700 మంది క్యాంపస్ రిక్రూట్‌లను తొలగించిందని నైట్స్ అధ్యక్షుడు హర్‌ప్రీత్‌సింగ్ సలూజా ఆరోపించారు. ఈ ఉద్యోగుల తొలగింపుప్రక్రియలో కంపెనీ బౌనర్లు, సెక్యూరిటీ సిబ్బందిని కూడా నియమించిందని చెపుతూ ఉద్యోగులను మొబైల్‌ఫోన్లు కూడా లోపలికి అనుమతించలేదని, ఎందుకంటే ఎవరైనా విడియో చిత్రిస్తారన్న అనుమానంతోనే ఎవ్వరి మొబైల్ ఫోన్లను అనుమతించలేదన్నారు. ఇలా ఏకపక్షంగా ఆకస్మికంగా తొలగించడం ఉద్యోగులపై తీవ్ర ప్రభావం పడుతుందని సలూజా ఆరోపించారు. అయితే ఇన్ఫోసిస్ మాత్రం తమ చర్యను సమర్థించుకుంది. క్యాంపస్ రిక్రూట్ అయిన ఉద్యోగులు కంపెనీలో నిర్వహించిన అంతర్గత పరీక్షల్లో విఫలం అయ్యారని అందువల్లనే వారిని పంపించివేస్తున్నట్లు తెలిపింది. కొత్త ఉద్యోగులు అందరికీ మూడుసార్లు అసెస్‌మెంట్ క్లియర్‌చేసే అవకావం ఇచ్చామని, విఫలం అయితే వారు కంపెనీలో కొనసాగేందుకు అర్హులు కాదని ముందే స్పష్టం చేసామన్నారు. వారి కాంట్రాక్టులో కూడా స్పష్టంగా తెలిపామని కంపెని ప్రకటించింది. రెండుదశాబ్దాలుగా ఇదే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కంపెనీ ప్రమాణాలకు అనుగుణంగా ఉత్తీర్ణులైన వారిని కొనసాగిస్తున్నామని తెలిపింది. అయితే నైట్స్ మాత్రం కేంద్ర కార్మిక ఉపాధికల్పనశాఖకు ఫిర్యాదు చేస్తామని ప్రకటించింది. ఇలా ఎంతమాత్రం కొనసాగనీయకూడదని ఐటి వర్కర్ల హుందాతనం, హక్కులను పరిరక్షిస్తామని సలూజా వెల్లడించారు.

# మహాకుంభ్‌కు 40 కోట్లమంది భక్తులు

## కుంభమేళాప్రాంతంలో మళ్లీ అగ్నిప్రమాదం





**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 7:** ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు భక్తులు వెలువలా వస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలకు ప్రతినిత్యం లక్షల్లోనే భక్తులు వస్తున్నారు. కుంభమేళా ప్రారంభం అయినప్పటినుంచి నేటివరకూ 40 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు చేసారని యుపి ప్రభుత్వం ప్రకటించింది. శుక్రవారం నాటికి 39.74 కోట్లమంది భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు. పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13వ తేదీ మహాకుంభమేళా ప్రారంభించారు. ఈనెల 26వ తేదీ శివరాత్రి వరకూ ఈకుంభమేళా కొనసాగనున్నది. సుమారు 45రోజులపాటు జరిగే ఈ మహాకుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి సుమారు 50 కోట్లమంది భక్తులు వస్తారని యుపి ప్రభుత్వం అంచనావేస్తోంది. అందుకు తగిన ఏర్పాట్లుకూడా చేసింది. ఇదిలా ఉండగా మహాకుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం సంభవించింది. శకంరాచార్య మార్గ్‌లోని సెక్టార్ 18లో శుక్రవారం ఉదయం మంటలు చెలరేగాయి. అక్కట ఏర్పాటు చేసిన టెంట్లు మంటల్లో కాలిపోతున్నాయి. వెంటనే అప్రమత్తం అయిన అధికారులు అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగ ఆశ్రమిస్తున్నారు. అదృష్టవ శాత్తూ ఈప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకుంటున్నారు.

# సిద్ధరామయ్యకు భారీ ఊరట



**బెంగళూరు, ఫిబ్రవరి 7:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఊరటనిచ్చాయి. కర్ణాటకలో ముడా కుంభకోణం కలకలం సృష్టించిన క్రమంలో లోకాయుక్తపోలీసుల దర్యాప్తును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు బదలీ చే యాలని వేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసును దర్యాప్తు సంస్థకు అప్పగించాలనే అభ్యర్థనను నిరాకరించింది. ముడా స్కామ్ కర్ణాటక రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ముడా స్థలాల కేటాయింపుల్లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుటుంబసభ్యులు లబ్దిపొందడం అందుకు ముఖ్యమంత్రి అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు దాఖలాలతో సామాజిక కార్యకర్త టిజె అబ్రహం గవర్నర్‌కు ఫిర్యాదుచేసారు. ఆయనతోపాటు స్నేహమయి కృష్ణ, ప్రదీప్‌కుమార్‌లు ముఖ్యమంత్రిపై ఫిర్యాదులు చేసారు. దీనితో ప్రథమ నిందితుడిగా సిద్ధరామయ్యపై కేసు నమోదయింది సిద్ధరామయ్య సతీమణి పార్వతి, బావమరిది మల్లిఖార్జున్‌స్వామితో పాటు మరో వ్యక్తిపేరు ఈ నిందితుల జాబి తాలో చేర్చారు. ఈ విషయంపై సిద్ధరామయ్య మాట్లాడుతూ తాను ఏ తప్పు చేయలేదని తప్పుచేసి ఉంటే ఇంతకాలం రాజకీయాల్లో ఉండటం అసాధ్యమన్నారు. భగవంతుడి ఆశీస్సులు ఉన్నంత వరకూ తనను ఎవరూ ఏమీ చేయలేరని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఆయన సతీమణి తమ భూములను తిరిగి ముడా సంస్థకు ఇచ్చేసారు. ఈ వ్యవహారంలో తనను విచారించేందుకు గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని సీఎం హైకోర్టులో సవాల్ చేసినా ఆయనకు న్యాయం జరగలేదు. దీనితో ఆయన సుప్రీంకోర్టుకు అప్పీలు చేసారు.




# సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్

## ఏడుగురు ఉగ్రవాదులు హాతం

**శ్రీనగర్, ఫిబ్రవరి 7:** భారత్ భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించాలన్న పాక్ ఉగ్రవాదుల కుట్రలను భద్రతా బలగాలు భగ్నంచేసాయి. నియంత్రణరేఖను దాటేందుకు యత్నిస్తుండగా ఏడుగురు చొరబాటుదారులను హతమార్చాయి. మృతుల్లో పాకిస్థాన్ ఆర్మీ సిబ్బందికూడా ఉన్నట్లు తెలుస్తోంది. జమ్ముకాశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో గల కృష్ణఘాటి సెక్టార్‌లో ఈనెల 4,5 తేదీలమధ్యరాత్రివేళ ఈ ఘటన చోటుచేసుకుంది. నియంత్రణ రేఖను దాటి భారత ఫార్వర్డ్‌పోస్ట్‌పై దాడికి యత్నిస్తున్న పాకిస్థాన్ బోర్డర్ యాక్షన్ టీమ్‌పై సైన్యం మెరుపుదాడికి పాల్పడింది. ఈ క్రమంలోజరిగిన కాల్పుల్లో ఏడుగురు చొరబాటుదారులు హతమైనట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. మృతుల్లో ఇద్దరు ముగ్గురు పాకిస్థానీ ఆర్మీ రోగ్యులర్ సిబ్బందికూడా ఉన్నారు. మిగిలిన వారు ఉగ్రవాదులన అల్ బదర్‌గ్రూప్‌నకు చెందిన వారయి ఉండవచ్చుని ఈ వర్గాలుతెలిపాయి. పాక్‌ప్రధాని షెహబాజ్ షరీప్ శాంతిమంత్రం వల్లెవేసిన కొద్దిరోజులకే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. కాశ్మీర్ సహా అన్ని సమస్యలకు భారత్‌తోసంప్రదింపుల ద్వారానే పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు ఇటీవల ఆయన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యానించారు.

ఇదిలా ఉండగా జైషేమహ్మద్ లష్కరే తాయిబా వంటి ఉగ్రసంస్థలు తాజాగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో కశ్మీర్ సంఘీభావ దినం పేరుతో సంయుక్త సదస్సు నిర్వహించినట్లు తెలిసింది. దీనికి హమాస్ ప్రనతినిధులు కూడా హాజరైనట్లుప్రచారం జరగడంతో భారత నిఘా వర్గాలు మరింతగా అప్రమత్తం అయ్యాయి.

# సెలవు ఇవ్వలేదని సహోద్యోగులపై దాడి: నలుగురికి కత్తిపోట్లు



**కోల్‌కత్తా, ఫిబ్రవరి 7:** అత్యవసరపనిపై వెళ్లాలని సెలవు కావాలని అడిగిన ప్రభుత్వ ఉద్యోగికి సెలవు ఇవ్వకపోవడంతో సహనం కోల్పోయాడు. ఉన్నతాధికారి కాదనడంతో ఆతడి కోపం కట్టలు తెంచుకుంది. తన వెంట తెచ్చుకున్న కత్తితో ఉన్నతాధికారితోపాటు సహచర ఉద్యోగులపైనా దాడిచేసాడు. తర్వాత అదే కత్తితో తిరుగతూ కనిపించాడు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కత్తాలో న్యూటౌన్‌ప్రాంతానికిచెందిన కారిగరి భవన్‌లోని సాంకేతిక విద్యావిభాగంలో అమిత్‌కుమార్ సర్కార్ విధుల్లో ఉన్నాడు. ఎప్పటిలాగే ఆఫీస్‌కు వచ్చిన కుమార్ లీవ్ కావాలని ఉన్నతాధికారిని కోరితే ఆయన తిరస్కరించారు. అదే విషయంలో తన సహోద్యోగులతో గొడవకూడా జరిగింది. ఈ గొడవలో అమిత్‌వెంట తెచ్చుకున్నకత్తితో సహచర ఉద్యోగులపై దాడికి దిగాడు. వీపున బ్యాగ్, రక్తంతో తడిసిన కత్తితో వెళుతున్న అమిత్‌ను స్థానికులు విడియోలు తీయడంతో అసలు విషయం వెలుగులోకి వచినచంది. ఆఫీస్ లో జరిగిన ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై పోలీస్ అదికారి మాట్లాడుతూ నిందితుడు తన సహోద్యోగులతో సెలవు విషయంలో గొడవపడ్డాడని, సెలవు నిరాకరించడానికి గల కారణం, సహోద్యోగులపై కత్తితో ఎందుకు దాడిచేసారో ఆరా తీస్తున్నట్లు తెలిపారు. నిందితుడికి మానసిక ఆరోగ్య సమస్యలున్నాయని అనుమానిస్తున్నామని ఆ కోణంలో కేసు దర్యాప్తు చేస్తామన్నారు. అమిత్ కత్తిదాడిలో జయదేబ్ చక్రవర్తి, శంతను సాహా, సర్తాలేట్, షేక్ సతాబుల్‌లు గాయపడ్డారని వీరిలో ఇద్దరిపరిస్థితి విషమంగా ఉందన్నారు.

# మొబైల్‌లోనే అన్ని ధృవపత్రాలు, ప్రతి ఒక్కరికి డిజి లాకర్ సదుపాయం

## - ఐటి, ఆర్టీజి శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని

**విజయవాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే రోజుల్లో పౌరులు తమకు సంబంధించిన ధృవీకరణ పత్రాలేవీ భౌతికంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉండబోదని, తమ మొబైల్ ఫోన్లోనే అన్ని పత్రాలు డిజిటల్ రూపేణా పొందుపరచవచ్చని, ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఐటీ మరియు ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని తెలిపారు. దీనికోసం ప్రతి పౌరుడికి ప్రత్యేకంగా డిజీ లాకర్ సదుపాయం కల్పించున్నామన్నామని వెల్లడించారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య డేటా అనుసంధాన ప్రక్రియ గురించి అన్నీ శాఖలు, విభాగాధిపతులతో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) శుక్రవారం సచివాలయంలో ఒక సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో భాస్కర్ కాటంనేని మాట్లాడుతూ ప్రభుత్వంలో ఇప్పటికీ కూడా ఒక సింగిల్ సోర్స్ ఆఫ్ డేటా అనేది లేదన్నారు. ఆయా శాఖల్లో చాలా డేటా ఉన్నప్పటికీ అది ఇప్పటికి కూడా ఒకచోట అనుసంధానం కాలేదని, దానివల్ల పౌరులకు ప్రభుత్వం అందించే సేవలు మరింత సమర్ధవంతంగా అందించడానికి సాంకేతిక అవరోధాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగేపని లేకుండా పౌరులకు వారికి కావాల్సిన అన్ని సేవలు వారి చేతిలోని మొబైల్ ఫోన్ ద్వారానే అందించాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆర్టీజీఎస్ ఒక పెద్ద డేటా లేక్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు. దీనిద్వారా రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో ఉన్న డేటాను ఈ డేటా లేక్‌తో అనుసంధానం చేస్తామని, తద్వారా పౌరులకు డిజిటల్ సేవలు మరింత మెరుగ్గా అందించే సదుపాయం కల్పిస్తామన్నారు. పౌరులెవ్వరు కూడా తమకు ప్రభుత్వం నుంచి కావాల్సిన సర్టిఫికెట్ల కోసం ఏ కార్యాలయానికి, ఏ అధికారి వద్దకు వెళ్లకుండా కేవలం తమ వద్ద ఉన్న సెల్ ఫోన్ ద్వారనే ఇట్టే సులభంగా పొందేలా చేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఇటీవలే వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించిందన్నారు. దీనికోసం మెటా సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుందని తెలిపారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 161 సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు కావాల్సిన అన్ని సేవలు, అన్ని రకాల ధృవీకరణ పత్రాలు ఇందులో పొందే సదుపాయం కల్పిస్తుందన్నారు. ఒక పౌరుడు తనకు సంబంధించిన విద్యార్హత, కుల, ఆదాయ, జనన, మరణ తదితర ధృవీకరణ పత్రాలన్నీ కూడా వాట్సాప్ ద్వారానే డౌన్ లోడు చేసుకోవచ్చని ఎవరి వద్దకు తిరగాల్సిన పని ఉండబోదన్నారు. అలాగే రాబోయే రోజుల్లో పౌరులు తమకు సంబంధించి సర్టిఫికెట్లను భౌతికంగా తమతో తీసుకెళ్లాల్సిన అవసరం ఉండబోతదని, తమ చేతిలోని మొబైల్ ఫోన్లోనే ఆ సర్టిఫికెట్లను డౌన్ లోడు చేసుకుని పొందుపరచవచ్చున్నారు.



# బైకుల చోరీ ముఠా అరెస్ట్

## - 56 మోటార్ సైకిళ్ల స్వాధీనం

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** వ్యసనాలు ఒకటి చేశాయి. చెడు వ్యసనాలకు బానిసై నలుగురు ఒక ముఠాగా ఏర్పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఈ ముఠాను నెల్లూరు జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ముఠా కదలికలపై నిఘా ఉంచిన నెల్లూరు సీసీఎస్, కొడవలూరు పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 56 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం నెల్లూరు ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో ఎస్పీ జి. కృష్ణకాంత్ నిందితుల వివరాలను వెల్లడించారు. ఆయన పేర్కొన్న సమాచారం మేరకు అల్లూరు మండలం నార్త్ ఆములూరుకు చెందిన ఎ.శివ చెడువ్యసనాలకు బానిసయ్యాడు. 2017లో హత్యాయత్నం కేసులో పోలీసులు అతనిని అరెస్ట్‌చేసి జైలుకు పంపారు. బెయిల్‌పై బయటకు వచ్చిన అతడు తన చిన్నమ్మ కుమారుడైన రవిదుర్గతోకలిసి బైక్ దొంగతనాలు చేస్తూ పోలీసులకు చిక్కి ఇద్దరూ జైలుపాలయ్యారు. అనంతరం పాతనేరస్థులైన అల్లూరు మండలం చవటపాలెం గ్రామానికి చెందిన కె. నాని, హోస న్నలను కలుపుకుని ముఠాగా ఏర్పడి రాష్ట్రం లోని పలు జిల్లాలో బైక్ దొంగతనాలకు పాల్పడసాగారు. ఇటీవల బైక్ దొంగతనాలు అధిక మైన నేపథ్యం లో జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌లు సిహెచ్ సీతారామయ్య, అశోక్, కొడవలూరు సిఐ సురేంద్రబాబు తమ సిబ్బందితో ప్రత్యేక బృందంగా ఏర్పడి బైక్ దొంగతనాలు, నిందితుల కదలికలపై నిఘా ఉంచారు. ఈనెల ఆరోతేదిన వారు కొడవలూరు మండలం పద్మనాభ సత్రం వద్ద వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. నెల్లూరు జిల్లాలో 24, తిరుపతి జిల్లాలో 21, ప్రకాశం జిల్లాలో 8, బాపట్ల, వైఎస్సార్ కడప, తూర్పు గోదావరి జిల్లాల్లో మూడు బైక్‌లు మొత్తంగా రూ. 30లక్షలు విలువచేసే 56 బైక్‌లను దొంగలించినట్లు నిందితులు అంగీకరించడంతో వారిని అరెస్ట్ చేశారు. వారి వద్దనుంచి బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. కేసుల చేధనలో ప్రతిభ కనపరిచిన సీసీఎస్, కొడవలూరు సిఐలతో పాటు కొడవలూరు, విడవలూరు, సీసీఎస్ ఎస్ఐలు కోటిరెడ్డి, నరేష్, వెంకటాద్రి నాయుడుతో పాటు వారి సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదుప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సమావేశంలో ఎఎస్పీ సిహెచ్ సౌజన్య, నెల్లూరు, డిఎస్పీలు పి. సింధుప్రియ, శ్రీనివాసరావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌లు సీతారామయ్య, అశోక్ కుమార్, కొడవలూరు సిఐ సురేంద్రబాబు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# విజయవాడ రైల్వే డివిజన్‌లో ట్రాక్‌ల ఆధునీకరణ..

## 130 కి.మీ వేగంతో ప్రయాణం

**విజయవాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ట్రాక్ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడంలో విజయవాడ రైల్వే స్టేషన్ పనులను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా 1287.76 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా అప్‌గ్రేడ్ చేసే పనులను ముమ్మరం చేసింది. గంటకు 130 కిలోమీటర్ల వేగంతో రైళ్ళు ప్రయాణించేలా డివిజన్ పరిధి లోని 58 శాతం ట్రాక్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చినట్లు రైల్వే అధికారులు తెలిపారు. నిడదవోలు- భీమవరం, రసాపూర్-గుడివాడ-మచిలీపట్నం, కాకినాడ పోర్టు-సామర్ల కోట మార్గంలో 473.4 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను అప్‌గ్రేడ్ చేసినట్లు సీనియర్ డివిజనల్ ఇంజనీర్ వరుణ్‌బాబు వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 129 కి.మీల మీర స్లీపర్ రెన్యువల్,164 కి.మీల మేర రైల్ రెన్యువల్ సాధించినట్లు వరుణ్‌బాబు తెలిపారు. పీక్యూఆర్ఎస్, టీఆర్‌టీ మెషీన్లను ఉపయోగించి త్వరితగతిన ఆధునీకరణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. కీలకంగా పనిచేసిన సిబ్బందిని ఈ సందర్భంగా విజయవాడ డిఆర్ఎం నరేంద్రపాటిల్ అభినందించారు.

# దుర్గమ్మ ఆలయంలో వైభవంగా శ్యామలా నవరాత్రుల పూర్ణాహుతి

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** దుర్గమ్మ వారి ఆలయంలో మాఘమాసం శుద్ధ పాడ్యమి నుండి నిర్వహిస్తున్న శ్యామలా నవరాత్రులకు సంబంధించిన పూర్ణాహుతిని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు మంత్రోచ్ఛారణల నడుమ పూర్ణాహుతి, పూజాదికాలు నిర్వహించారు.

- దుర్గమ్మవారి సేవలో మంత్రి జనార్ధనరెడ్డి :

దుర్గమ్మవారిని శుక్రవారం రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



మంత్రి బిసి జనార్ధనరెడ్డి దంపతులకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న డిప్యూటి ఇఓ ఎం

**- మాఘమాసంలో లోకకళ్యాణార్ధం సూర్యోపాసన సేవ:** దుర్గమ్మ ఆలయంలో లోకకళ్యాణార్థం మాఘమాసం సందర్భంగా వేదోక్తంగా నిర్వహించే సూర్యోపాసన సేవలో పాల్గొనాలని ఇఓ తెలిపారు. ఈ మాఘమాసంలో సూర్యోపాసన సేవలను ఈనెల 8వ తేదీ శనివారం భీష్మఏకాదశి, 9వ తేదీ ఆదివారం మాఘశుద్ధ ద్వాదశి, 12వ తేదీ మాఘమాస పూర్ణిమ, 16 ఆదివారం, 23వ తేదీ ఆదివారం, 24 సోమవారం బహుళ ఏకాదశి, 26 బుధవారం మాఘబహుళ చతుర్దశి పర్వదినాల్లో ఉదయం 8 గంటలకు అరుణ పారాయణ, సూర్యనమస్కారాలు, ఆదిత్యహృదయం, సూర్యాష్టకం పఠిస్తూ పండితులు పూజాదికాలు నిర్వహిస్తారని, రు.1000ల ఉభయంతో దంపతులు పూజలో పాల్గొనవచ్చని తెలిపారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానపథకానికి రు.1లక్ష విరాళాన్ని విజయవాడచు చెందిన గోలీ శ్రీనివాసరావు దంపతులు విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి మెమంటో, ప్రసాదం, శేషవస్త్రంలను డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి పూర్తి సహకారం

## మంత్రిని కలిసిన నూతన ఎయిమ్స్ డైరెక్టర్

**సచివాలయం. ఫిబ్రవరి 7. ప్రభాతవార్త.** ప్రతిష్టాత్మక మంగళగిరి ఎయిమ్స్‌ను దేశంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలందిస్తుందని నూతన ఎయిమ్స్ డైరెక్టర్ ఆచార్య అహంతేమ్ శాంతాసింగ్‌కు వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హామి ఇచ్చారు. శుక్రవారం సచివాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్‌ని నూతన ఎయిమ్స్ డైరెక్టర్ ఆచార్య అహంతేమ్ శాంతాసింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భౌగోళికంగా మంగళగిరిలోని సుందరమైన, ఆహ్లాదభరితమైన కొండల నడుమ ఎయిమ్స్‌ను కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. 2018లో ప్రారంభమైన దీనికి గత ప్రభుత్వ హయంలో మంచి నీటి సౌకరాన్ని కూడా కల్పించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరించిందన్నారు. అలాగే ప్రత్యామ్నాయా విద్యుత్ సరఫరాను కూడా కల్పించిందన్నారు. 183 ఎకరాల్లో ఏర్పాటైన ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు స్థలం లేనందున, కొలనుకొండలో 10 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసేందుకు సీఎం చంద్రబాబు ఇటీవలే ఆదేశాలిచ్చారన్నారు. త్వరితగతిన ట్రామాకేర్ సెంటర్‌ను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 965 పడకల ఆసుపత్రిగా మంజూరైన ఎయిమ్స్‌లో ప్రస్తుతం 650 పడకలున్నాయని,

విస్తరణకు తగు చర్యలు తీసుకోవాలని నూతన ఎయిమ్స్ డైరెక్టర్ ఆచార్య అహంతేమ్ శాంతాసింగ్‌కు వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి భవిష్యత్‌లో అన్ని విధాల సహకరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.

# వివేకా హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి విచారణకు హాజరు!

## కేసు పై దృష్టి పెట్టిన కూటమి పెద్దలు

పులివెందుల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

మాజీమంత్రి వై.ఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ గా వున్న షేక్ దస్తగిరి కడప సెంట్రల్ జైలులో శుక్రవారం విచారణకు హాజరయ్యారు.

కడప సెంట్రల్ జైలులో షేక్ దస్తగిరిని ఏడాది క్రిందట పెట్టిన ప్రలోభాలు, ఇబ్బందులు, బెదిరింపులు ఘటన పై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించిన నేపథ్యంలో విచారణ కడపలో ప్రారంభం అయింది. షేక్ దస్తగిరి ఓ అట్రాసిటీ కేసులో 2023 అక్టోబరు నుండి 2024 ఫిబ్రవరి వరకు కడప సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా వున్న సందర్భంలో వివేకానందరెడ్డి హత్య కేసులో ఏ 5 గా వున్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ దేవిరెడ్డి చైతన్యరెడ్డి(ఏ1) అప్పటి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ (ఏ 2), జమ్మలమడుగు డి.ఎస్పీ నాగరాజు(ఏ 3), ఎర్రగుంట్ల సి.ఐ ఈశ్వరయ్య(ఏ 4)లు తనను బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పట్లో వై.సి.పి ప్రభుత్వం అధికారంలో వుండడంతో అప్పటి అధికారులు పట్టించుకోలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ కేసు విచారణ వేగవంతం చేశారు. దస్తగిరి ఫిర్యాదు మేరకు ఈనెల 3వతేదీ ఆ నలుగురి పై పులివెందుల పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. దస్తగిరి తన ఫిర్యాదులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో కడప సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా వున్న తనను 2023 నవంబరు 28న జైల్ లోని ఎస్ ఎస్.ఆర్ బ్యారక్ లోకి డాక్టర్ చైతన్యరెడ్డి వచ్చి తాను వివేకా హత్య కేసులో అప్రూవర్ గా మారినందున వివేకాహత్య కేసులో వై.ఎస్ అవినాష్ రెడ్డి, వై.ఎస్ భాస్కర్ రెడ్డి, డి శివశంకర్ రెడ్డిలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి అనుకూలంగా సాక్ష్యం చెప్పాలని బెదిరించారని, అప్పటి సిబిఐ అధికారి రామ్ సింగ్ కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని ప్రలోభ పెట్టారని, తమకు అనుకూలంగా మాట్లాడితే రూ.20 కోట్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చారని అప్పట్లో దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒక వేళ మేము చెప్పినట్లు వినకపోతే జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత నిన్ను చంపుతామని బెదిరించారని దస్తగిరి పోలీసులకు ఫిర్యాదులో తెలిపారు. చైతన్యరెడ్డి తనను బెదిరించే సమయంలో అప్పటి జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ వారించలేదని ఫిర్యాదు చేశారు. జైలు సూపరిం టెండెంట్ వారం రోజుల పాటు చీకటి గదిలో బంధించారని ఫిర్యాదు చేశారు. అలాగే తనను అప్పటి జమ్మలమడుగు డి.ఎస్పీ నాగరాజు, ఎర్రగుంట్ల సి.ఐ ఈశ్వరయ్యలు బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఈ సంఘటనకు సంబంధించి విచారణ అధికారిగా రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహూల్ శ్రీరామ్ ను విచారణ అధికారిగా నియమించింది. ఈ మేరకు ఆయన గురువారం సాయంత్రం కడప సెంట్రల్ జైలుకు చేరుకున్నారు. శుక్రవారం ఉదయం కడప సెంట్రల్ జైలులో రాహూల్ శ్రీరామ్ షేక్ దస్తగిరిని 3 గంటల పాటు విచారించారు. రాహూల్ శ్రీరామ్ ఎవరెవరు నీకు బెదిరించారు, ఏమి ఇబ్బందులకు గురి చేశారు, ఏ ఏ అధికారి నిన్ను ఇబ్బందులకు గురి చేశారో అనే కోణంలో దస్తగిరిని విచారించి వాంగ్మూలం నమోదు చేశారు. అలాగే ఆ సమయంలో పని చేసిన సిబ్బందిని కూడ విచారించినట్లుతెలిసింది. షేక్ దస్తగిరి 2023 నవంబరు 28న ఎస్.ఎస్.ఆర్ బ్యారక్ లో జరిగిన సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలను విచారణ అధికారికి వివరించినట్లు తెలిసింది. తనను అన్యాయంగా అధికారులు కేసులో ఇరికించి ఇబ్బంది పెట్టిన వైనాన్ని ఆయన వివరించినట్లు తెలియ వచ్చింది. విచారణ అనంతరం దస్తగిరి సెంట్రల్ జైలు వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన నలుగురి పై నమోదైన కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలని విచారణ అధికారి ఆదేశించడంతో విచారణకు వచ్చాను అన్నారు.

# మరో వివాదంలో చిక్కుకున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

**విజయవాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మరో వివాదంలో చిక్కుకున్నారు. కొలికపూడి వేధింపులు తాళలేక డేవిడ్ అనే టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం చేశాడు. పార్టీ కోసం కష్టపడిన తనని అక్రమ కేసులతో ఎమ్మెల్యే వేధిస్తున్నారంటూ బాధితుడు ఆత్మహత్యకు యత్నించాడు. ఆత్మహత్యకు గల కారణాలను వివరిస్తూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. తనను ఏ విధంగా ఎమ్మెల్యే వేధింపులకు గురి చేస్తున్నారో చెబుతూ వీడియో రికార్డు చేసిన అనంతరం పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు డేవిడ్‌ను చికిత్స నిమిత్తం హుటాహుటిన విజయవాడకు తరలించారు. అయితే బాధితుడి సెల్ఫీ వీడియో బయటకు రాకుండా కొలికపూడి గురువారం రోజున అందరినీ బెదిరించాడంటూ పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చినప్పటికీ సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఇప్పటికే వరస వివాదాలతో అధిష్ఠానానికి కంటిలో నలుసుగా కొలికపూడి తీరు మారింది. కాగా, గతంలోనూ పలు వివాదాల్లో చిక్కుకున్న ఎమ్మెల్యే కొలికపూడిపై టీటీపీ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. టీటీడీ క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరుకావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అయినా ఎమ్మెల్యే తీరులో మాత్రం మార్పు రాలేదు. గతేదాడి ఓ ప్రైవేటు కార్యక్రమం నిమిత్తం ఎమ్మెల్యే కొలికపూడి ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం గోపాలపురం గ్రామానికి వెళ్లారు. ఇద్దరి అన్నదమ్ముల స్థల వివాదంలో తలదూర్చిన ఆయన.. భూక్యా కృష్ణ, చంటి దంపతులపై దాడి చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాధితురాలు పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో ఆమెను హుటాహుటిన విజయవాడకు తరలించారు. అలాగే తన సొంత నిధులతో కాలువలు తవ్వించానని, కుక్కలకు ఉన్న విశ్వాసం రైతులకు లేకుండా పోయిందంటూ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇవి కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# మేనకోడలు, మేనలుడి ఆస్తులు కాజేయాలని జగన్ కుట్ర!

## పిసిసి అధ్యక్షురాలు షర్మిల సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి ఇటీవల రాజీనామా చేసిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ని కలిసి అనేక అంశాలు చర్చించినట్లు ఆమె తెలిపారు. తనపై అన్న జగన్ చేసిన కుట్రలు సాయిరెడ్డి చెప్తుంటే విని కన్నీళ్లు పెట్టుకున్నట్లు షర్మిల వెల్లడించారు. జగన్ తనపై చేసిన అరాచకాలు, తన క్యారెక్టర్‌ను కించపరిచేలా చేయించిన వ్యాఖ్యలు తెలుసుకుని నిర్ఘాంతపోయినట్లు చెప్పుకొచ్చారు. చట్టప్రకారం తనకు రావాల్సిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆస్తులను జగన్ ఎలా దోచేయాలని చూశారో తెలిసి తీవ్ర మనోవేదనకు గురైనట్లు షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీసీసీ చీఫ్ షర్మిల మాట్లాడుతూ.. "విజయసాయిరెడ్డిని కలిసి చాలా అంశాలు మాట్లాడాం. జగన్ మోహన్ రెడ్డి వల్ల పడిన ఇబ్బందుల గురించి ఆయన చెప్పారు. సాయిరెడ్డి అనేక విషయాలు చెప్పినప్పటికీ నేను కేవలం నా బిడ్డలకు సంబంధించిన విషయాలు మాత్రమే చెబుతున్నా. వైఎస్ ఆస్తులకు సంబంధించి షేర్స్ తనకే చెందాలంటూ జగన్.. నాపై, తల్లి విజయలక్ష్మిపై కేసు వేశారు. అందుకే ఆస్తుల గురించి వైఎస్ ఆనాడు అన్న మాటలు గతంలో మీడియాకు చెప్పా. అప్పుడు విజయసాయిరెడ్డితో జగనే ప్రెస్ మీట్ పెట్టించి నా మాటలు అబద్ధాలని చెప్పించారు. ఆ తర్వాత వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాటలు అబద్ధమని మా అమ్మ విజయలక్ష్మి లేఖ రాసి మరీ చెప్పారు. ఆ తర్వాత కూడా విజయసాయిరెడ్డిపై జగన్ ఒత్తిడి తెచ్చారంట. ఆయన అంగీకరించకుంటే సుబ్బారెడ్డితో మాట్లాడించారు. అనంతరం జగన్ మళ్లీ విజయసాయిరెడ్డిని పిలిపించారు. 40 నిమిషాలపాటు జగనే స్వయంగా విజయసాయిరెడ్డికి డిక్టేట్ చేశారంట. ఎలా చెప్పాలి, నాపై ఏం మాట్లాడలో ఆయనే మొత్తం వివరించారంట. ఆ తర్వాత సాయిరెడ్డి ప్రెస్ మీట్ పెట్టకపోవడంతో జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారంట. వైఎస్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిరెడ్డిపై ఒత్తిడి చేశారు. నా పరువు పోతుందని.. వదిలేయండని సాయిరెడ్డి చెప్పినా జగన్ ఊరుకోలేదట. ఏ అబద్ధాలు ఎలా చెప్పాలో జగన్ చెబితే విజయసాయి రెడ్డి రాసుకున్నారంట. ఈ విషయాలను విజయసాయి రెడ్డే నాకు స్వయంగా చెప్పారు. ఇవన్నీ పల్లు పోకుండా సాయిరెడ్డి చెప్పిన మాటలే. ఈ విషయాలు విని నా కళ్ల వెంట నీళ్లు వచ్చాయి. ఇదీ జగన్ మోహన్ రెడ్డి మహోన్నతమైన క్యారెక్టర్. వైఎస్ బిడ్డ, తోడబుట్టిన చెల్లి అని కూడా చూడకుండా జగన్ దిగజారిపోయి వ్యవహరించారు. నా క్యారెక్టర్‌పై ఇంత నీచంగా మాట్లాడించారు. ఇటీవల ఆయన క్యారెక్టర్ గురించి పెద్దపెద్ద డైలాగులు చెబుతున్నారు. అసలు క్యారెక్టర్ అంటే ఏంటో జగన్ మరచిపోయారు. సొంత మేనకోడలు, మేనల్లుడు ఆస్తులు కాజేయాలని ఇంత కుట్రలు చేశారు. జగన్, అతని భార్య బైబిల్ ముందు కూర్చుని ఎంత దిగజారిపోయారో ఆలోచన చేయాలి. నా పిల్లలకు మీ ముఖం చూపించే ధైర్యం ఉందా?" అంటూ షర్మిల ప్రశ్నించారు.

# బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య

**వికారాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** బిటెక్ విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన క్షీరసాగర్ సత్యనారాయణ పిల్లల చదువు నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి వికారాబాద్ పట్టణంలోని గాంధీ కాలనీలో అద్దెకు ఇల్లు తీసుకుని నివాసం ఉంటున్నాడు. సత్యనారాయణ కూతురు జ్యోతి హైదరాబాద్ నగరంలో ఓ కళాశాలలో బీటెక్ చదువుతుంది. ఇదిలా ఉండగా, సత్యనారాయణ దగ్గరి బంధువులకు సంబంధించి పెళ్ళి ఉండటంతో కుటుంబ సభ్యులందరు వారి స్వగ్రామమైన ముజాహిద్‌పూర్‌కి ఈ నెల 5న వెళ్ళారు. కూతురు జ్యోతి తనకు పరీక్షలు ఉన్నాయని, చదువుకోవాలని చెప్పి 6వ తేదీన వికారాబాద్‌కు తిరిగి వచ్చింది. బంధువుల పెళ్ళికి కావాల్సిన బట్టలు వికారాబాద్‌లోని అద్దె రూమ్‌లో ఉండటంతో సత్యనారాయణ కుటుంబంతో సహా తిరిగి వికారాబాద్‌కు శుక్రవారం ఉదయం వచ్చారు. ఎంతసేపు కూతురు జ్యోతి ని పిలువగా తలుపులు తెరవకపోవడంతో అనుమానం వచ్చి తలుపులు బద్దలు కొట్టి తెరిచి చూశారు. కూతురు జ్యోతి(19) ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడాన్ని చూసిన తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతురాలి తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ భీమకుమార్ తెలిపారు.

### ఉరివేసుకుని టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్ (ఉప్పల్), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** ఉరివేసుకుని పదో తరగతి చదవుతున్న ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ ఇందిరానగర్‌లో నివసించే నీలం విజయ్‌కుమార్, పావనిలకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె నీలం పవిత్ర (15) రామంతాపూర్‌లోని ఒక ప్రైవేటు స్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. అయితే శుక్రవారం ఉదయం పదిన్నర సమయంలో తల్లి పావని తన కుమార్తె పవిత్రను స్కూల్ నుంచి ఇంటికి తీసుకుని వెళ్లి మెటిమలు వస్తున్నాయని ఆసుపత్రి తీసుకెళ్లి చూయించింది. అనంతరం తిరిగి 12.30 గంటల ప్రాంతంలో ఇంటి వద్ద వదిలి బ్యాంక్ పని మీద బయటికి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. తిరిగి వచ్చి చూసే సరికి ఇంట్లో ఫ్యాన్‌కు విద్యార్థిని పవిత్ర ఉరివేసుకుని కనిపించిందని తెలిపారు. దీంతో వెంటనే స్థానికుల సహాయంతో కిందకు దింపు చూడగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

# తీన్మార్ మల్లన్నపై కామారెడ్డిలో కేసు నమోదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్నపై మరో కేసు నమోదయింది. మల్లన్న తమ కులాన్ని దూషించడంతోపాటు కించపరుస్తూ ప్రసంగం చేశారని ఆరోపిస్తూ కామారెడ్డి జిల్లా బాన్సువాడ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదయింది. రెడ్డి సంఘం సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు బాన్సువాడ పోలీసులు ఈ కేసును నమోదు చేశారు.

# నేతకానీలకు ప్రత్యేక గ్రూప్ కేటాయించాల్సిందే

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, మాజీ ఎంపి వెంకటేష్ నేత

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కులాల జనాభాను తప్పుల తడకగా భావిస్తూ నేతకాని సమాజాన్ని తక్కువ జనాభాగా చూపించడం జరిగిందని నేతగాని కులస్తులు నిరసన తెలియజేస్తున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు నేతకాని కులసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రకటనపైన 'నేతకానిల నిరసన గలం' పేరుతో పాత్రికేయుల సమావేశాన్ని" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మాజీ ఎంపి వెంకటేష్ నేతలు హాజరై మాట్లాడారు. ఎస్సీ కులాలలో అధిక జనాభాను కలిగిన మూడవ పెద్ద కులం నేతకానిలకు కులగణనలో తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. వాస్తవలెక్కలను దాచిపెట్టి అశాస్త్రీయంగా తక్కువ సంఖ్యను ప్రపంచానికి తెలియజేస్తూ న్యాయబద్ధంగా చట్టబద్ధంగా రావలసిన వాటాను అందించకుండా కుట్రలు చేశారన్నారు.

మాల ద్వారానే ప్రభుత్వం మాపట్ల అణచివేత ధోరణి ప్రదర్శించి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ నేతకానిలకు అన్యాయం జరిగిన మాట వాస్తవమేనని వారి న్యాయబద్ధ పోరాటానికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని భవిష్యత్తులో వాస్తవ జనాభాను తెలియజేసి వారి వాటాను వారు కేటాయించాల్సిందిగా ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత మాట్లాడుతూ ఈ రిజర్వేషన్ వర్గీకరణ ద్వారా భవిష్యత్తు అంధకారమైందన్నారు.

# ముంబయిలో ఆగని డ్రగ్స్ స్మగ్లింగ్

## ఎన్‌సిబి దాడిలో రూ.200 కోట్ల కొకైన్, హైబ్రిడ్ గంజాయి జప్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** దేశ ఆర్థిక రాజధాని ముంబాయిలో డ్రగ్స్ దందాలు ఆగడం లేదు. ఓవైపు పోలీసులు మరోవైపు కోస్ట్ గార్డ్ ఇంకోవైపు నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) వరుసగా దాడులు చేస్తున్నా మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ముఠాల కార్యకలాపాలు యధేచ్ఛగా కొనసాగుతూనే వున్నాయి. తాజాగా శుక్ర వారం నవీ ముంబాయిలో 200 కోట్ల రూపాయల విలువ చేసే కొకైన్, హైబ్రీడ్ గంజాయిని జప్తు చేశారు. ఈ సందర్భంగా నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. నెల రోజుల క్రితం ముంబాయి తీర ప్రాంతంలో ఓ పడవలో 200 గ్రాముల కొకైన్ లభ్యం కాగా దీనిపై విచారణ జరిపిన ఎన్‌సిబి అధికారులు నవీ ముంబ యిలో ఓ ప్రాంతంలో దాచి వుంచిన 11.54 కిలోల నాణ్యమైన కొకైన్‌తోపాటు 5.5 కిలోల హైబ్రీడ్ గంజాయిని జప్తు చేశారు.

గంజాయిని 200 ప్యాకెట్లలో ప్యాకింగ్ చేసి వుండ గా పట్టుకున్నారు. పట్టుబడ్డ మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో 200 కోట్ల రూపాయలుగా తేలింది. కొకైన్, హైబ్రీడ్ గంజాయి అమెరికా నుంచి కొరియర్‌లో పార్శిల్ ద్వారా ముంబాయి వచ్చినట్లు తేలింది.

### కూటమి ప్రభుత్వం చొరవతో

# విశాఖ సమస్యల పరిష్కారం

### ఎంపీ శ్రీభరత్ వెల్లడి



విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

విశాఖపట్నం ఎదుర్కొంటున్న పలు సమస్యలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిష్కరించగలిగాం అని విశాఖ ఎంపీ శ్రీభరత్ తెలియజేశారు. ఢిల్లీలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన ఏడు హామీల్లో రెండు మిగతా 8లో

# జగన్ 2.0 కాదు ..1.1 అంటే బాగుంటుంది

### వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ సూచన




విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి 2.0 అనడం హాస్యాస్పదంగా ఉందని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ట్వీట్ చేశారు. జగన్ రెడ్డి 2.0 అని ప్రచారం చేస్తున్నారు. 2.0 కన్నా 1.1 అని పెడితే లెవన్ రెడ్డికి బాగా సరిపోతుందని ఎద్దేవా చేశారు. వైనాట్ 175 అంటూ అరిచి 11 కి పడిపోయాడు. ఈ సారి 1.1 అని అంటే కనీసం ఆ ఒక్క సీటైనా దక్కదేమో పాపం? అని ప్రణవ్గోపాల్ ట్వీట్ చేశారు.

# వైసీపీ అధినేత జగన్‌కు ఓర్పు అవసరం

### మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి హితవు



విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి ఓర్పు అవసరమని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సూచించారు. విజయసాయిరెడ్డిని ఉద్దేశిస్తూ జగన్ మోహన్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై ఆయన స్పందించారు. జగన్కు ఇప్పటికే చాలా మంది శత్రువులున్నారు. రాజకీయాల్లో సహజంగా ప్రత్యర్థులుంటారు. రాజకీయాల్లో పరిస్థితులు ఎలాంటి వాళ్లనైనా ఒక్కోసారి వెనకడుగు వేసేలా చేస్తుంటాయి. తెలివిగా నడుచుకుంటేనే భవిష్యత్ వుంటుందని విజయ్ సాయి రెడ్డి హితో పలికారు. మొండిగా ముందుకుపోతే ఇబ్బందులు తప్పవు. ఈ విషయంలో జగన్ వైఖరి కొంత భిన్నంగా వుంటోంది అని సాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ట్విట్టర్ మిగతా 8లో


# శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు



8లో

## అనకాపల్లి-ఆనందపురం రహదారి పూర్తిస్థాయిలో

# అందుబాటులోకి వచ్చేదెప్పుడు?



భారీ వాహనాలను మళ్ళించేది ఎప్పుడు?
-విశాఖ నగరానికి తప్పని భారీ వాహనాల బెడద
-పెరుగుతున్న టాఫిక్ సమస్య

8లో

## అట్టహాసంగా స్వామి వివేకానంద శోభాయాత్ర

### ప్రారంభించిన కలెక్టర్ హారేంధిర ప్రసాద్



8లో

## దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు కేంద్రం క్యాబినెట్ ఆమోదం

### పోస్ట్ ఫ్యాక్టో అప్రూవల్ ఇచ్చిన కేంద్రం




8లో

## బియ్యం రవాణాలో విశాఖపట్నం పోర్టు కొత్త రికార్డు



8లో

### రాష్ట్రంలో నేటి నుంచి వాట్సాప్ గవర్నెన్స్

# వాట్సప్ నం.9552300009 ద్వారా డౌన్‌లోడ్

### నేడు ఇంటర్ హాల్ టికెట్ల డౌన్లోడ్‌కి అవకాశం




విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

రాష్ట్రంలో వాట్సప్ గార్డెన్స్ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. వాట్సాప్ నెంబర్ 9552300009 నెంబర్‌కి డయల్ చేసి హాయ్ అని మెసేజ్ పెట్టగానే ప్రభుత్వ సేవల జాబితా అందుబాటులోకి వస్తుంది. తద్వారా అవసరమైన సేవలను వినియోగించే అవకాశం ఏర్పడుతుంది. మొట్టమొదటిగా ఇంటర్మీడియట్ పరీక్షల హాల్‌టికెట్లను వాట్సప్ గవర్నెన్స్‌లో అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థులు వాట్సప్ ద్వారా నేటి నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించింది. ఫీజులు చెల్లించలేదని ప్రైవేటు కాలేజీలు హాల్‌టికెట్లు ఆపేయడం వంటి ఘటనలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం 161 సేవలను అందిస్తోంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి 10 లక్షలకు పైగా విద్యార్థులు ఉన్నారు. వాట్సప్ నంబరు 9552300009 ద్వారా వారంతా హాల్‌టికెట్లను డౌనలోడ్ చేసుకోవచ్చు. త్వరలో పదో తరగతి విద్యార్థులకూ ఇలాంటి అవకాశం మిగతా 8లో

# ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి

### కలెక్టర్ హారేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని, అన్ని రకాల కార్యకలాపాలను అత్యంత సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని నోడల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. నామినేషన్లు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వసతుల కల్పన, జాబితాల తయారీ, సిబ్బంది కేటాయింపు, వివిధ రకాల విధుల నిర్వహణ తదితర అంశాలపై శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని, అనుమతుల జారీ మిగతా 8లో

# భక్త జనసంద్రంగా రేబాక



నేత్రపర్వంగా గూడుపమ్మతల్లి క్షేత్ర ప్రారంభోత్సవం -8వేల మందికి అన్నప్రసాదాలు

8లో



### రీసర్వేపై సందేహాల నివృత్తికి

# ప్రత్యేక సెల్ ఏర్పాటు

### జాయింటు కలెక్టరు జాహ్నవి



అనకాపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

భూ యజమానులకు, సర్వే సిబ్బంది, రెవిన్యూ సిబ్బందికి, రిసర్వేలో వచ్చిన సందేహాలు నివృత్తి చేయడానికి జిల్లా స్థాయిలో జిల్లా సర్వే, భూమి" రికార్డుల కార్యాల యము, కలక్టరు ఆఫీసు, అనకాపల్లి నందు రీసర్వే నిపుణుల సెల్ ఏర్పాటు చేయడమైనదని జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎ.పి. రీసర్వే ప్రోజెక్టులో భాగంగా పైలెట్ ప్రోజెక్టుగా మండలానికి ఒక గ్రామంచొప్పున రీసర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రీసర్వేలో సందేహాల నివృత్తికి ఏర్పాటుచేసిన సెల్‌కు రీసర్వే అధికారిగా సర్వే ఇనస్పెక్టరు ఎం.ఆర్.పి.బాబును మిగతా 8లో

# రాష్ట్రంలో నేటి నుంచి వాట్సాప్ గవర్నెన్స్

7వ పేజీ తరువాయి..

కల్పించాలని విద్యాశాఖ భావిస్తోంది.

### ఇలా డౌన్ లోడ్ చేసుకోవాలి అంటే..

ప్రభుత్వం ఇచ్చిన 9552300009 నెంబర్‌కి హాయ్ అని వాట్సప్‌లో మెసేజ్ చేయగానే, సేవను ఎంచుకోండి అంటూ ఒక ఆప్షన్ వస్తుంది. దానిపై క్లిక్ చేస్తే అక్కడ కొన్ని సేవలు కనిపిస్తాయి. అందులో విద్య సేవలుపై క్లిక్ చేయాలి. అందులో పరీక్ష హాల్ టికెట్ డౌన్ లోడ్‌పై క్లిక్ చేయగానే, ఇంటర్మీడియట్ పరీక్షల హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోండి అనే ఆప్షన్ ఉంటుంది. దానిపై క్లిక్ చేసి, మీ రోల్ నెంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేస్తే హాల్ టికెట్ మీ ఫోన్‌లోనే ఎంతో సింపుల్‌గా డౌన్‌లోడ్ అవుతుంది. ఇదేవిధంగా ప్రజలు తమకు అవసరమైన సేవలను డౌన్లోడ్ చేసుకోవచ్చు. దీనివలన ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాలు చుట్టూ తిరిగే ప్రయాస తగ్గుతుంది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

# కూటమి ప్రభుత్వం చొరవతో..

7వ పేజీ తరువాయి..

హామీలను ఇప్పటికే నెరవేర్చాలని చెప్పారు. రైల్వే జోన్ (డివిజన్‌తో కలిపి) ఏర్పాటు తో పాటు స్టీల్ ప్లాంట్ సమస్యకు పరిష్కారం చూపించామన్నారు. స్టీల్ ప్లాంట్ పెన్షనర్లకు ఎదురవుతున్న సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించామని చెప్పారు. విశాఖపట్నంలో డేటా సిటీ ఏర్పాటు చేయాలని ప్రణాళిక రూపొందించాం, దీని ద్వారా విశాఖ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆంధ్ర రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని చెప్పారు. విమర్శలను పక్కన పెట్టి అభివృద్ధి పై దృష్టి సారిస్తున్నాం అని భరత్ స్పష్టం చేశారు. గత కొన్ని నెలల్లోనే సుమారు 3 జీడీపీ వృద్ధిరేటు సాధించగలిగాం, ఇది కూటమి ప్రభుత్వ ధృడమైన పాలనకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కొత్త ఆదాయ వనరులను పెంపొందించడం మా ప్రధాన లక్ష్యమని భరత్ తెలియజేశారు.

# భక్త జనసంద్రంగా రేబాక

నక్కపల్లి, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త

మండలంలోని రేబాక గ్రామంలో సుమారు రూ.కోటి వ్యయంతో దాతల సహకారంతో కొత్తగా నిర్మించిన గూడుపమ్మతల్లి క్షేత్రం (శక్తిపీఠం) ప్రారంభోత్సవం, దేవతా విగ్రహాల ప్రతిష్ట, కల శంకు స్థాపన వంటి కార్యక్రమాలు శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఘనంగా వేలాదిమంది భక్తుల నడుమ జరిగాయి. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు, సర్పంచ్ సాధిరెడ్డి శ్రీను, సాదిరెడ్డి చిన వెంకన్న, కాసులు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. గ్రామ పెద్దలు, వలంటీర్లు కీలకపాత్ర పోషించారు 15. మంది వేదపండితులు సత్యదేవ శర్మ, శ్రీపాద ప్రణవ్ శ్రీరామ్, వైలవరభట్ల పవన్దేజ చండీ హోమం, నవగ్రహ మండపారాధన, అష్టాదశ శక్తిపీఠాలు, 101 గ్రామ దేవతల విగ్రహాల ఆవిష్కరణ, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలను నిర్వహించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో అమ్మ వారి విగ్రహావిష్కరణ భక్తుల సమక్షంలో నేత్రపర్వంగా సాగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన క్యూ లైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి.ఆలయ పరిసరాల్లోనే గాకుండా, రేబాక గ్రామమంతా జనసంద్రంగా మారిపోయింది. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సీఐ కె.కుమార స్వామి నేతృత్వంలోసిబ్బంది ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం దాతలు, శ్రీ ప్రకాశ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో సుమారు 8వేల మంది భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. పలు పార్టీలకు చెందిన నాయకులు కంబాల జోగులు,వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేశ్, పాకలపాటి రవిరాజు, గెడ్డం బుజ్జి, కోసూరి శ్రీను,పోలినాటి నానాజీ, సీరం నరసింహామూర్తి, ఎస్ఎస్ఎఫ్ జిల్లా ప్రతినిధులు, అమ్మవారిని దర్శించుకున్నారు. అనేక మంది మహిళా భక్తులు అమ్మవారికి సారె సమర్పించారు. గ్రామంతో తీర్థం సాగింది.

### అల్లూరి విగ్రహావిష్కరణ

రేబాక క్షేత్రంలో దేవతా విగ్రహాలతో పాటు, ఆలయం ఆవరణలో కొత్తగా నిర్మించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. తుని మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, జనసేన నేత గెడ్డం బుజ్జి, శీరం నర్సింహామూర్తి, రవిరాజు, నల్లపరాజు వెంకట్రాజు, కురందాసు నూకరాజు, వెలగా శ్రీను, సుధాకర్ తదితరులు అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# రీసర్వేపై సందేహాల నివృత్తికి..

7వ పేజీ తరువాయి..

నియమించడం జరిగిందని, సందేహాలు నివృత్తి చేయడానికి 9121622335 నెంబరులో కార్యాలయ పనిదినాలలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. భూ యజమానులు, సర్వే సిబ్బంది మరియు రెవిన్యూ సిబ్బంది రిసర్వేలో వచ్చిన సందేహాలు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకో వచ్చునని జాయింటు కలెక్టరు తెలిపారు.

# వైసీపీ అధినేత జగన్‌కు ఓర్పు అవసరం

7వ పేజీ తరువాయి..

వేదికగా ఆయన జగన్ పై కామెంట్స్ చేశారు. ఇంకా మూడేళ్లకు పైగా రాజ్యసభ పదవీ కాలం వుండగానే, అది కూడా వైసీపీ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో విజయసాయిరెడ్డి రాజీనామా నైతికంగా జగన్కు పెద్ద దెబ్బే. అయితే పార్టీ నడిపే నాయకుడికి కాస్త ఓర్పు వుండాలి అని ఆయన చెప్పారు. జీవితంలో కూడా విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే, ఎవరికి ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదు. భయం అనేది నాలో ఏ అణువు అణువు లోను లేదు కాబట్టే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని మరి రాజకీయాలనే వదులుకున్నానని సాయి రెడ్డి స్పష్టం చేశారు.

# అనకాపల్లి ఆనందపురం రహదారి పూర్తిస్థాయిలో..

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

రోజు రోజుకు విస్తరిస్తున్న విశాఖ నగరంలో జనాభా సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీనికి అనుగుణంగా రోడ్ల విస్తరణ పూర్తి స్థాయిలో జరగకపోవడం వలన ఈ నగరం ట్రాఫిక్ సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటోంది. విశాఖ నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుక్కు ఆనందపురం అనకాపల్లి మీదుగా ఎన్.హెచ్16 ఆరులైన్ల రహదారిని నిర్మించి చాలా కాలమైంది. కానీ దీనిని డినోటిఫై చేయకపోవడం భారీ వాహనాల తాకిడి విశాఖ నగరంపై పడుతోంది.ఆనందపురంఅనకాపల్లి మధ్య ఆరు వరుసల రహదారి నిర్మాణం పూరైంది. ఈ ఆరు వరుసల రహదారి విశాఖ నగరం మీదుగా వెళ్తోంది. అయితే ఎన్ .హెచ్ 16 ను ఇంకా డీనోటిఫై చేయకపోవటంతో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రాజెక్టు పూర్తైన డీ నోటిఫై కాకపోవటంతో భారీ వాహనాలు విశాఖ నగరంలోకి ప్రవేశిస్తున్నాయి. దీంతో విశాఖలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ నగర జనాభా జనాభా సుమారుగా 25 లక్షల వరకూ పెరిగింది. నగరంలో నిత్యం 14 నుంచి 15 లక్షలకు పైగా వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయి. పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యకు అనుగుణంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయకపోవటంతో పాటుగా, భారీ వాహనాల రాకపోకల వల్ల విశాఖలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. పెందుర్తి, సబ్బవరం మీదుగా వెళ్లే ఆనందపురం అనకాపల్లి హైవే నిర్మాణం అక్కడక్కడా తప్ప ప్రాజెక్టు పనులు దాదాపు పూర్తయ్యాయి. ఇదిలా ఉండగా విశాఖ నగరంలో 90కి పైగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నాయి. అయితే ఈ సిగ్నల్స్ అనుసంధాన ప్రక్రియ ఇప్పటికీ పూర్తికాలేదు. 16వ నంబర్ జాతీయ రహదారిపై ప్రధాన ప్రాంతాలైన కొమ్మాది, హనుమంతువాక, మద్దిలపాలెం, ఎన్ఏడీ జంక్షన్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోందని.. ట్రాఫిక్ సిగ్నల్స్ అనుసంధానం అయితే రాకపోకలకు మెరుగైన పరిస్థితులు ఏర్పడతాయి. ఆనందపురం అనకాపల్లి హైవే అందుబాటులోకి వస్తే, భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశించే అవకాశం ఉండదు. దీని వలన విశాఖ నగరంలోని ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

### ఎన్.హెచ్ 16 అందుబాటులోకి వస్తే ఏ మేరకు ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం?

ఆరు వరుసల రహదారి అందుబాటులోకి వచ్చినప్పటికీ నగరంలో ట్రాఫిక్ సమస్య వాహనాల రాకపోకలు 20 నుంచి 25 శాతం మాత్రమే తగ్గేలా అవకాశం ఉంటుందని తెలుస్తోంది మరోవైపు విశాఖ నగరం నడిబొడ్డు నుంచి వెళ్లే ఆనందపురం అనకాపల్లి ఆరు వరుసల రహదారి ప్రాజెక్టును ఇంకా డీనోటిఫై చేయలేదని అందువలన భారీ వాహనాలను విశాఖలోకి వస్తున్నాయని పోలీసులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ఆనందపురం వద్ద కొన్ని బృందాలను ఏర్పాటు చేసి భారీ వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలియజేస్తున్నారు. విశాఖ ప్రజల ట్రాఫిక్ సమస్యలు తగ్గాలంటే ఆనందపురం అనకాపల్లి జాతీయ రహదారి డీనోటిఫై కావాల్సిందే.

# దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు కేంద్రం క్యాబినెట్ ఆమోదం

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఢిల్లీలో శుక్రవారం జరిగిన కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు ఆమోదం తెలియజేసింది. అలాగే వాల్తేరు డివిజన్‌ను విశాఖపట్నం డివిజన్‌గా మార్చుతూ కేంద్ర క్యాబినెట్ పోస్ట్ ఫ్యాక్టో అనుమతులు మంజూరు చేసినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి ప్రకటించారు. దీనివలన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభించడానికి మార్గం సుగమయింది. కూటమి ప్రభుత్వం అభ్యర్థుల మేరకు కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంది.

# బియ్యం రవాణాలో విశాఖపట్నం పోర్టు కొత్త రికార్డు

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు రైస్ ఎగుమతుల్లో సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఈ క్యూ వన్ఎ బెర్త్ వద్ద ఎం.వి ఎల్ ఫ్లోరియ నౌకలో 7,790 మెట్రిక్ టన్నుల బియ్యం సంచులను బ్రేక్‌బల్క్ ద్వారా విజయవంతంగా లోడ్ చేసింది. గతంలో ఆగస్టు 10 , 2024న ఈక్యూ4 వద్ద ఎం.వి ఎయిమ్స్ విజడం నౌకలో రవాణా చేసిన 6,758 మెట్రిక్ టన్నుల రైస్ లోడింగ్ ఇప్పటి వరకూ రికార్డ్ గా ఉంది. ప్రస్తుతం పోర్ట్ ఈ రికార్డ్ ను అధిగమించి నూతన రికార్డ్ ను నెలకొల్పింది. వివిధ ఎగుమతిదారులు, స్టీవెడోర్లు సంయుక్తంగా మిస్సర్స్ స్పార్టన్స్ ఏజెన్సీ ద్వారా రైస్ ను లోడింగ్ చేసారు. . ఈ నూతన రికార్డ్ పోర్టు సమర్థతను, సామర్థ్యాన్ని తెలియజేస్తోంది.

# నామినేటెడ్ పదవుల్లో 34 శాతం బీసీలకు రిజర్వేషన్లు హర్షణీయం'

విశాఖపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



జగదాంబ జంక్షన్‌లో గల బీసీ సంఘ కార్యాలయంలో జరిగిన బీసీల సమావేశంలో కోసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలకు నామినేటెడ్ పదవుల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేయడం హర్షణీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరు శ్రీనివాసరావు అన్నారు. బీసీలు రాజకీయంగా ఎదిగేందుకు ఇది ఉపయోగపడు తుందని ఆయన పేర్కొన్నారు. ఇదే విధంగా బీసీలకు రక్షణ చట్టం అమలు, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లపైనా త్వరగా నిర్ణయం తీసుకోవాలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిసి మంత్రివర్యుల ఎన్ సవిత కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీల సంఘాలకు చెందిన నాయకులు కార్యకర్తలు యువత పాల్గొనడం జరిగింది.

# అరుణాచలం పుణ్యక్షేత్రంలో అల్పాహారాన్ని పంపిణీ



జగదాంబ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అరుణాచలం పుణ్యక్షేత్రంలో గల వాయులింగం సమీపంలో గిరి ప్రదక్షణకు వెళ్లే దారిలో మానవసేవే-మాధవసేవ అనే వివేకానందుని స్ఫూర్తితో అరుణాచలంలో సాదు మహాపురుషులకు అల్పాహారాన్ని అందించి వారి ఆశీస్సులను తీసుకున్నారు. సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు మాట్లాడుతూ వివేకానంద సంస్థ నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సంస్థ దర్శించుకుంటున్న అన్ని పుణ్యక్షేత్రాల్లో నారాయణ సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీరామ్, రమా ప్రియ, జనని తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీ చైర్మన్‌గా కెల్ల రమణ

ఆనందపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



ఆనందపురం ఎస్సీ బీసీ కాలనీలో ఉన్న జై దుర్గా భవాని ఆలయం కమిటీ నూతన చైర్మన్‌గా కెల్ల రమణ నియమితులయ్యారు. ఇంత వరకూ పని చేసిన చందక అప్పలనాయుడు పదవీ కాలం ముగియటంతో ఆయన పదవికి రాజీనామా చేసారు. ఆలయ చైర్మన్‌గా కెళ్ళ రమణ రెండేళ్లు పాటు పదవిలో కొనసాగుతారు. చైర్మెన్ కెల్ల రమణ ను పాలక వర్గం శాలువ తో సత్కరించారు. కార్యవర్గంలోకి నూతన సభ్యునిగా లంకలపల్లి సూర్యప్రకాష్ ను చేర్చుకున్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.



# ప్రైవేటు కళాశాల బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

పద్మనాభం,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలంలో చిన్నపురం జంక్షను సమీపంలో సారికవారి కళ్లాల వద్ద విజయనగరం రోడ్డులో శుక్రవారం ఒక ప్రైవేటు కళాశాల బస్సుడీకొని ఒక వ్యక్తి దుర్మరణం చెందాడని పద్మనాభం సి.ఐ. సి.హెచ్.శ్రీధర్ చెప్పారు. ఈ సంఘటనపై సి.ఐ.అందించిన వివరాలు ప్రకారం పొట్నూరు గ్రామానికి చెందిన పల్లా పరదేశ్ (47) గత కొంత కాలం నుండి విజయనగరం బి.సి.కాలనీలో భార్య, పిల్లలతో నివసిస్తున్నాడు. అయితే పరదేశ్ చిన్నాపురం జంక్షను సమీపంలో ఉన్న జూట్ మిల్లులో రోజువారీ కూలిపనిచేస్తున్న నేపథ్యంలో సైకిల్ పై మిల్లుకి వస్తుండగా విజయనగరం నుండి అతివేగంతో వస్తున్న సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాల బస్సు పరదేశను డీకొంది. దీంతో బలమైన గాయాలు పాలైన పరదేశ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సి.ఐ.చెప్పారు. మృతుడుకి భార్య బుజ్జి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్దపాప బి.ఎస్.నర్సింగ్ కోర్సు,మరోపాప పది చదువుతున్నారు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు పోవడంతో భార్య, పిల్లలు లబోదిబోమంటున్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేసినట్లు చెప్పారు. డ్రైవర్ ను, బస్సును అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

# ప్రభుత్వ భూమికి రక్షణ ఏది....?

**అక్రమణలలో మగ్గుతున్న సర్వేనెం.307/3,308,283. ప్రభుత్వ భూములు -నెలలు గడుస్తున్న స్వాధీనం చేసుకోవడంలో నిర్లక్ష్యం.. -విచారణకు టైం లేదంట... -తెరవెనుక కోట్లు చేతులు మారినట్లు ప్రచారం...-గాజువాక మండల రెవెన్యూ అధికారులపై తీవ్ర ఆరోపణలు..? -జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని స్థానికుల డిమాండ్**

గాజువాక, జనవరి7, ప్రభాతవార్త



ప్రజా అవసరాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములను రక్షించడంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా విఫలం అవుతుంది. అది ప్రభుత్వ భూమి (మదర్ డాక్యూమెంట్‌లో గయాల్) అని మండల రెవెన్యూ రికార్డులలో పక్కాగ ఉన్నా స్వాధీనం చేసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాదారుల కోరల్లో బంధీ అవుతున్నాయి. నెలలు గడుస్తున్న కన్నెత్తి చూడకపోవడంపై మండల రెవెన్యూ అధికారులు కోట్లు మింగేసారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



వివరాలోకి వెళితే.....,గాజువాక మండలం పరిధి.. జీవీయంసీ 76వ వార్డు కణితి గ్రామం రెవెన్యూ సర్వే నెం 307/3లో సుమారు రెండు ఎకరాల 46 సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది. దీనిలో అక్రమణదారుడు సుమారు ఒక ఎకరా 39 సెంట్లు ఆక్రమించుకొని అందులో ఎకరా 14 సెంట్లులో కొబ్బరిమొక్కలు వేసి, మిగిలిన 25 సెంట్లులో ప్రహరినిర్మించి అందులో షెడ్లను నిర్మించారు. దీంతోపాటు సర్వేనెం.308లో ఉన్న సుమారు ఒక ఎకరా24 సెంట్లులో ఉన్న గెడ్డ స్థలంలో 43సెంట్లును అక్రమించుకొని కొబ్బరిమొక్కలతో పాగా వేసాడు. అలాగే సర్వేనెం.283లోని 30 సెంట్లు గెడ్డను సైతం అక్రమించేసాడు. అందులో ఉన్న నీరును సైతం రాత్రికి రాత్రి తొలగించి అందులో మూడు ఏళ్లవయస్సుగల కొబ్బరి మొక్కలు పాతి ఆక్రమించేసాడు. సుమారు 30కొట్ల విలువైన ప్రభుత్వ భూమి అక్రమణకు గురికావడంతో ప్రజాసమస్యల పరిష్కారవేదికలో సైతం ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

### సర్వే రిపోర్టు భిన్నంగా.....

ఫిర్యాదు ఆధారంగా సర్వే నెం.307/3లో ఎకర 39 సెంట్లు, 308లో 43 సెంట్లు..283లలో 30 సెంట్లు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని గాజువాక మండలం ప్రభుత్వ సర్వేయర్ మండల తహసీల్దార్ తోట శ్రీవల్లికి పక్కాగా రిపోర్టు ఇవ్వగా దానిని పక్కదారి పట్టిస్తూ మదర్ డాక్కుమెంట్ లో గయాల్ అని ఉంటే దానిని దాచిపెట్టి ఆక్రమణదారునికి అనుకూలంగా డి నోటిఫికేషన్ కోసం ధరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించడం, అంతేకాకుండా ఆక్రమణదారుడు పై ఎటువంటి ల్యాండ్ గ్రాబింగ్ కేసును నమోదు చేయకపోవడం వెనక భారీ ఎత్తున సొమ్ములు చేతులు మారాయని అనుమానాలు వ్యక్తంమవుతున్నాయి.

### గాజువాక మండల రెవెన్యూ అధికారుల తీరుపై విమర్శలు..


గత కొంతకాలంగా ప్రభుత్వ భూములను గుర్తించేందుకు చర్యలు చేపడుతున్నామంటూ రికార్డులు పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు ఆక్రమిత భూములను తేల్చకపోవడం విమర్శలకు తావిస్తోంది. పేద కుటుంబాలకు ఎకరా భూమిని పంపిణీ చేసేందుకు సవాలక్ష కారణాలు చూపే వారు వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను, వాగులను, వంకలను ఆక్రమంచి పంటలు సాగు చేసుకుని సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఆక్రమణదారుల వద్ద ముడుపులు పుచ్చుకొని మిన్నకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అదేసమయంలో ఆక్రమణదారుల్లో కొందరు ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ వైపు ఉండి అధికారులపై ఒత్తిళ్లు తెస్తూ వారు తమ జోలికి రాకుండా జాగ్రత్త పడుతున్నారు.

### జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి..

కోట్లు విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతానికి కారణమవుతున్న రెవెన్యూఅధికారులపై దృష్టి పెట్టాలని, గ్రౌండ్ లెవల్ లో సమగ్ర ధర్యాప్తు చేపట్టి విలువైన ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని, అక్రమణదారులకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ యంత్రాంగం పై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని పలు ప్రజా సంఘాలు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ను కోరుతున్నాయి. ఇదిలా ఉంటే ఇటీవల గాజువాక మండలం కార్యాలయం హంగులు దిద్దుకోవడం వెనుక అక్రమణదారుల సహకారం పుష్కలంగా ఉందనే ఆరోపణలు వ్యక్తం కావడం మరో విశేషం. ఈ విషయం పై మండల తహసీల్దార్ తోట శ్రీవల్లి ని వివరణ కోరగా విచారణకు సమయం సరిపోవడం లేదని, సమయం దొరికినప్పుడు విచారిస్తామని, అంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేమని ఎం ఆర్ ఓ శ్రీ వల్లీ తెలిపారు.

# శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అష్టాదశ వార్షికోత్సవం

పెందుర్తి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



పెందుర్తి మండలం చినముషిడివాడలోఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి అష్టాదశ (18వ) వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం స్వామివారికి జరిగిన శాంతి కల్యాణం, పంచలోహ విగ్రహాల జీవకళావాహన, అన్నసమారాధన తదితర కార్యక్రమాల్లో పాల్గొన్న 97వ వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత శంకరావు మరియూ దేవాలయ కమిటీ సభ్యులు బి.చిన్నారావు,రాజు, ఈశ్వరరావు, మహేష్, రాంబాబు, సాధూరావు, సన్నిబాబు, వెంకట రమణ.

# మద్దిగ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి.ఇ.ఒ.ప్రేమకుమార్

పద్మనాభం, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లను శుక్రవారం డి.ఇ.ఒ.ప్రేమకుమార్ ఆకస్మికంగా తనిఖీచేసారు. ఈ సంద ర్భంగా ఆయన పది తరగతి చదువు చున్న విద్యార్థులతో మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం ప్రైవేటు తరగ తులు నిర్వహిస్తున్నారా లేదా అని అడిగి తెలుసున్నారు. సి, డి.గ్రేడ్‌లలో ఉన్న విద్యార్థులను ఎ గ్రేడ్‌లోకి తీసుకురావడానికి, రానున్న పది పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు. పదివ తేదీన జరగనున్న డీవార్మింగ్ అమలు చేయాలని అన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రాథమిక స్థాయిలో అభ్యసనా సామర్థ్యాలను విద్యార్థులలో పెంపొందించాలని అన్నారు.

# లింగన్నపేట గ్రామంలో 8 నుండి వేదమాత గాయత్రి ఆలయ ఆశ్రమ వార్షికోత్సవం

పద్మనాభం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మండలంలో లింగన్నపేట గ్రామంలో ఉన్న వేదమాత గాయిత్రి ఆలయ ఆశ్రమ 12 వ వార్షికోత్సవం ఈ నెల ఎనిమిది నుండి పది వరకు జరుగుతుందని సర్పంచ్ పిన్నింటి సూర్యనారాయణ చెప్పారు. భక్తుల సహకారంతో జరగనున్న ఉత్సవాలకి సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు.ఎనిమిదవ తేదీన కలశాలు, ఊరేగింపుతో దుర్గాదేవి, లలితాదేవి ఉత్సవ విగ్రాహాలు ఊరేగింపు, తొమ్మిదిన దత్తాత్రేయ స్వామి, అనఘాదేవిల కళ్యాణం, పదిన పంచామృత అభిషేకాలు, భారీ అన్నసమారాధన కార్యక్రమం జరుగుతున్నాయని ఆయన అన్నారు.అలాగే దేవి పారాయణం కూడా జరుగుతుందని చెప్పారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆలయాన్ని అందంగా తయారు చేసారు.

# మాధవధారలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



మాధవధార, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ పరిధిలో గల మాధవధార మాధవయువజన సమాజం వద్ద విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. మాధవ ధార ప్రాంతంలో వోల్టేజ్ సమస్య ఉందని అధికారులు గుర్తించి శుక్రవారం 100 కెవి ట్రాన్స్ఫార్మర్ స్థానంలో అదనంగా మరొక 160 కెవి ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.మాధవధార ప్రాంతంలో విద్యుత్ వినియోగదారులు పెరుగుతుండడంతో కొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో వినియోగదారులకు కరెంటు కష్టాలు తొలగిపోతాయని,రానున్న వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా అందిస్తామని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బికె నాయుడు అన్నారు.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుమ్మడి వెంకటేశ్వర రావు,సిబ్బంది పాల్గొన్నారు. రానున్న వేసవిలో ప్రజలకు విద్యుత్ పరమైన ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగా అదనపు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన బుద్ధ

అనకాపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

పశ్చిమగోదావరి జిల్లా, తూర్పుగోదావరి పట్టభద్రులు ఎన్నికలు ప్రచారంలో భాగంగాఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్, ఉండి నియోజకవర్గం ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుని టిడిపి మాజీ శాసన మండలి సభ్యులు, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి, భీమవరం నియోజవర్గం పట్టుభద్రుల ఎమ్మెల్సీ పరిశీలకులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం ఏ విధంగా జరుగుతుంది ఓటర్లు ఎంతమంది ఉన్నారు కూటమి నాయకులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని నాగజగదీష్‌కి ఆయన సూచనలు చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మంచి గుర్తింపు సాధించాలని అన్నారు.

# కీచక ఉపాధ్యాయునికి రిమాండ్

అనకాపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన ఉపాధ్యాయునికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈనెల 5న సాయంత్రం సుమారు 06:30 గంటల సమయంలో బుచ్చయ్యపేట మండలం, వడ్డాది గ్రామంలోని ఉన్నటువంటి ఒక ప్రైవేట్ స్కూల్లో సాయంత్రం జరుగు ప్రైవేట్ క్లాస్ నిమిత్తం అదే స్కూల్ కి చెందిన 9 వ తరగతి విద్యార్ధిని స్కూల్ కి సుమారు 6 గంటలకు రాగా అదే స్కూల్లో పనిచేస్తున్నటువంటి మ్యాథ్స్ టీచర్ అయినటువంటి ద్వారపూడి గంగా ప్రసాద్ ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సదరు విద్యార్ధినిని స్కూల్లో ఒక రూములో పెట్టి, ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆ విద్యార్ధిని గట్టిగా అరవడంతో, టీచర్ ఆమెను వదిలి బయటికి వచ్చేసి అక్కడి నుండి పరారైపోగా, అమ్మాయి కేకలు విని స్కూలు ఆయా అయినటువంటి శివకుమారి వచ్చి విద్యార్ధినిని ఏమైందని అడగగా, సదరు అమ్మాయి ఏడుస్తూ జరిగిన విషయం చెప్పడంతో ఆయా శివకుమారి అమ్మాయి తల్లిదండ్రులకు విషయం తెలియజేసింది. అమ్మాయి పేరెంట్స్ ఇరువురు వచ్చి, ఆమెను ఇంటికి తీసుకుని వెళ్ళిపోయారు. మరుసటిరోజు ఉదయం స్కూలుకు వస్తున్నటువంటి సదరు మ్యాథ్స్ టీచర్ను అమ్మాయి పేరెంట్స్ అడ్డుకొని స్కూలుకు తీసుకొని రాగా ఆ విషయం పోలీసులకు తెలియడంతో పోలీసు వారు టీచర్ను స్టేషన్కు తరలించినారు. జరిగిన విషయంపై రిపోర్ట్ తీసుకొని 14 సంవత్సరాలు కలిగిన బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ పై ఫోక్సో కేసు నమోదు చేసి టీచర్ ని అరెస్ట్ చేసి, చోడవరం కోర్టుకి తరలించగా, జడ్జ్ అతనికి 14 రోజులు జుడీష్యల్ రిమాండ్ విధించారు. తదుపరి అతనిని అక్కడ నుండి విశాఖపట్నం సెంట్రల్ జైల్ కి పంపటం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్న అన్నీ స్కూల్, కాలేజీల నందు పోలీస్ వారు ప్రత్యేకంగా విద్యార్థులుతో "గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలికలు, అమ్మాయిలు మీద జరిగే నేరాలు" గురించి అవగాహన సదస్సులు నిర్వహించటం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న అన్నీ స్కూల్, కాలేజీల నందు ఎవరైనా ఆకతాయిలు తిరిగిన యెడల, అటువంటి వారి కోసం ప్రత్యేకంగా "షి టీమ్స్" "పోలీస్ సిబ్బంది ప్రత్యేకమైన వాహనాలుతో" తిరిగుతున్నాయని, అలాంటి వారిని ఎవరైనా గుర్తించిన యెడల తెలియజేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి

7వ పేజీ తరువాయి..

విషయంలో చురుగ్గా వ్యవహరించాలని, సింగిల్ విండో విధానం పాటించాలని సూచించారు. ఆయా నోడల్ అధికారులు ఇప్పటి వరకు చేపట్టిన చర్యల గురించి ఆరా తీసిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. మరింత జాగ్రత్తగా ఉండాలని, ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు తు.చ. తప్పకుండా నిర్వర్తించాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. సాంకేతికపరమైన అంశాల్లో ఆచితూచి వ్యవహరించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని అన్ని కార్యకలాపాలను నిర్వహించాలని హితవు పలికారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది తరలింపు, ఇతర ఎన్నికల సామగ్రి తరలింపు తదితర అవసరాలకు రవాణా సదుపాయం ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద వసతులు కల్పించాలని సూచించారు. సమావేశానికి హాజరైన అధికారులు వారి పరిధిలోని పరిస్థితుల గురించి రిటర్నింగ్ అధికారికి వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా స్వామి వివేకానంద శోభాయాత్ర

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

స్వామి వివేకానంద నేషనల్ యూత్ డే( వివేకనంద జయంతి ) సందర్భంగా విశాఖ రామకృష్ణ మిషన్ ఆశ్రమ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద శోభాయాత్ర ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ర్యాలీని ప్రారంభించారు.ఎన్ ఏజెన్సీ ద్వారా రైస్ ను లోడింగ్ చేసారు. ఈ నూతన రికార్డ్ పోర్టు సమర్థతను, సామర్థ్యాన్ని తెలియజేస్తోంది.

# శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు

ఎలమంచిలి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

నియోజకవర్గం రాంబిల్లి మండలం అప్పరాయుడుపాలెం గ్రామంలో తీర్థ మహోత్సవ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అభయ ఆంజనేయస్వామి తీర్థప్రసాదాలను అందజేశారు. జనసేన టిడిపి బిజెపి నాయకులు యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఫారెస్ట్ ఉద్యోగి మృతి

నర్సీపట్నం,ఫిబ్రవరి 07,ప్రభాతవార్త:

నర్సీపట్నంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫారెస్ట్ ఉద్యోగి మృతి చెందాడు. కొయ్యూరు మండలం మర్రిపాక సెక్షన్ ఆఫీసర్గా పని చేస్తున్న ఆర్.పొట్టన్న ఉదయం విధులకు బయలుదేరే క్రమంలో నర్సీపట్నం కృష్ణాపేలస్ వద్ద ఆర్టీసి బస్సు ఢీకొట్టింది. దీంతో ఆర్టీసి బస్సు వెనుక చక్రాలు ఆయనపై నుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి టౌన్ సీఐ గోవిందరావు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## గురుకుల పాఠశాల సందర్శను విద్యార్థినిలతో కలిసి భోజనం చేసిన" బోడపాటి"



( నక్కపల్లి/ ఎలమంచిలి,ప్రభాతవార్త)

ఎలమంచిలి మండలం కొక్కిరాపల్లి గురుకుల పాఠశాలను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్తు శుక్రవారం సందర్శించారు. ముందుగా గురుకుల పాఠశాల పరిస్థితుల పైన ప్రిన్సిపాల్‌తో కలిసి కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆయన పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## పింఛన్ సొమ్ము స్వాహాపై డిఆర్‌డిఎ పిడి శశిదేవి విచారణ

గొలుగొండ ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



జోగింపేట గ్రామ సచివాలయ పరిధిలో సాలిక్ మల్లవరం పంచాయతీ శివారు పొగచెట్లపాలెంలో పింఛన్దారులకు అందించాల్సిన సొమ్మును వెల్ఫేర్ అసిస్టెంట్ కాజేసి పరారీలో ఉన్నాడు. ఈ విషయమై అందిన ఫిర్యాదుపై డిఆర్ డిఏ పిడి శశిదేవి శుక్రవారం సచివాలయంలో విచారణ నిర్వహించారు. గ్రామానికి చెందిన పదిమంది పింఛన్ దారులు సొమ్మును తాగేసి అనే విషయంపై పింఛన్ లబ్ధిదారులతో విచారణ చేపట్టారు. వెల్ఫేర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ పింఛన్ సొమ్మును కాజేసినట్టుగా విచారణలో లబ్ధిదారులు వద్దనుండి వివరాలను సేకరించారు. ఈనెల 1న అందాల్సిన పింఛన్ సొమ్ము పదిమంది లబ్ధిదారులకు పదిమంది 40 వేల రూపాయలు ఇవ్వకుండా, తిరిగి ప్రభుత్వానికి చెల్లించకుండా ఆ సొమ్ముతో పరారీలో ఉన్నట్టుగా విచారణలో వెల్లడైనట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ మేరీ రోజ్, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ కొండబాబుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్



నర్సీపట్నం,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త

నర్సీపట్నం టౌన్ సీఐ గోవిందరావు ఆధ్వర్యంలో శుక్రవారం మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా 45 వాహనాలను గుర్తించి వారందరికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. భవిష్యత్ మళ్లీ రిపీట్ అయితే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఉమామహేశ్వరావు, రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పయనీర్ కంపెనీపై చేపట్టిన రోజు కొనసాగింపు - నర్సీపట్నం ఆర్డీవో చర్చలు

మాకవరపాలెం, జనవరి 7 ప్రభాతవార్త



పయనీర్ అల్యూమిని కంపెనీపై ప్రధాన సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన ఆందోళన కార్యక్రమం మూడవ రోజుకు చేరింది. ఈ మేరకు శుక్రవారం భీమ బోయిన పాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న వాహనాల నిలిపివేత కార్యక్రమం మూడవరోజు కూడా కొనసాగింది. కంపెనీకి బాక్సైట్ ముడుసరుకు తరలించే వాహనాల ట్రాన్స్‌పోర్ట్ ప్రతినిధులు పలుమార్లు చర్చలు జరిపిన ఫలితం లేకపోయింది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ తాసిల్దార్ నూకారపు రామారావు నిరసనకారులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అధికారంతో అల్లు రామునాయుడు మాట్లాడుతూ పైనీరు కంపెనీకి బాక్సైట్ ముడి సరుకు తరలించే వాహనాలు సామర్థ్యానికి మించి నడుపుతున్నట్లు తెలియజేశారు. దీంతో రాజుపేట,సెట్టిపాలెం దుంగలవానిపాలెం బీమబోయినపాలెం, రామన్నపాలెం, గ్రామాల ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని జీవనం సాగించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మండల టిడిపి ఆర్, వై,పాత్రుడు జెడ్,గంగవరం సర్పంచ్ దుంగల రమణ, టిడిపి నాయకులు యర్రంశెట్టి వెంకటరమణ, రుత్తల వెంకటేశ్వరరావు( జమిందార్ )దుంగల నారాయణరావు, అడిగర్ల శ్రీనివాసరావు, సిద్ధ బత్తుల శ్రీనివాసరావు, లగుడు శ్రీనివాసరావు, సింగంపల్లి రమణ, వంటాకుల శ్రీరామ్మూర్తి, బిజెపి పార్టీ నాయకులు రాంబాబు, రామన్నపాలెం తాతబాబు, జోగిపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి ఒకటి నుంచి మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ పూర్తిస్థాయిలో నిషేధం..



ఎలమంచిలి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో మార్చి ఒకటి నుంచి ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వ్యాపారస్తులతో ప్లాస్టిక్ కవర్లు నిషేధంపై సమావేశం నిర్వహించారు. ఈనెల 8 నుంచి మాంసం దుకాణాలు వద్ద మున్సిపల్ సిబ్బంది నియమించి ప్లాస్టిక్ కవర్లు బదులుగా క్లాత్ సంచులు, బాక్సుల్లో తీసుకెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో ప్రజలందరూ నేటి నుండి మాంసం చేపలు దుకాణాలకు వెళ్లేటప్పుడు మీ ఇంటి వద్ద నుండి బాక్సులు తీసుకుని వెళ్లేనే ఆ దుకాణం వారు మాంసం చేపలు విక్రయిస్తారు ఈ విషయాన్ని అందరూ గమనించవలసిందిగా కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ గణపతి సుబ్బారావు, పట్టణ ఆరోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు దుకాణ యజమానులు పాల్గొన్నారు.

## పేట పార్కులో అంబేద్కర్ విగ్రహ విధ్వంసానికి పాల్పడిన ఇద్దరు అరెస్ట్ : రిమాండ్‌కు తరలింపు

పాయకరావుపేట ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేట జాతీయ రహదారి సమీపంలో గల పార్కులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ విధ్వంసానికి పాల్పడిన ప్రధాన నిందితుడు బాల నేరస్తుడు సహా ఇద్దరిని స్థానిక పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. పట్టణంలోని దుర్గా కాలనీ సమీపంలో గల అంబేద్కర్ పార్కులో ఈనెల 1వ తేదీ అర్ధరాత్రి జరిగిన ఈ నేరానికి సంబంధించి నర్సీపట్నం సబ్ డివిజన్ పోలీస్ అధికారి (డిఎస్పి) పి. శ్రీనివాసరావు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న బాబుతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించి పలు వివరాలను వెల్లడించారు.ఇక్కడి దుర్గ కాలనీ చెందిన ప్రధాన నిందితుడిని బాల నేరస్తుల సదనానికి తరలించగా, రెండవ నిందితుడు షేక్ మహబూబ్ బషీద్ ను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.ఇరువురు నిందితులు గంజాయి మత్తులో ఈ నేరానికి పాల్పడినట్లుగా విచారణలో నిర్ధారణ అయినట్లు ఆయన తెలిపారు.ఈ ఇద్దరు నేరస్తులు ఇటీవల కాలంలో మత్తు పానీయాలు సేవించే నిమిత్తం సమీపంలో గల అంబేద్కర్ పార్కు వద్దకు తరచూ వెళ్తూ ఉండేవారిని చుట్టుపక్కల వారి సమాచారం ప్రకారం తెలుస్తోందన్నారు. ఈ నేర ఘటనకు సంబంధించి మరింత లోతుకు వెళ్తే, ఈ కేసులో ప్రధాన నిందితుడు బాల నేరస్తుడికి అదే కాలనీకి చెందిన తాటిపాక దుర్గాప్రసాద్‌తో ఇతనికి పాత గొడవలు ఉన్న నేపథ్యంలో ఇదే సమయంలో పార్క్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన మీదట ఈ నేరాన్ని తన ప్రత్యర్థి దుర్గాప్రసాద్ పై నెట్టేందుకు బాల నేరస్థుడు విఫలయత్నం చెందినట్లు పోలీస్ డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. పార్కులో గల అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిందితులు ఈనెల 1వ తేదీ (శనివారం) అర్ధరాత్రి ధ్వంసం చేసినప్పటికీ 2వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఈ సంఘటన జరిగిన పార్కును తెరవలేదన్నారు. మూడవ తేదీ (సోమవారం) ఉదయం అక్కడి సిబ్బంది పార్కు గేట్లు తెరిచి చూడగా అప్పటికే అంబేద్కర్ విగ్రహం ధ్వంసం అయిన విషయాన్ని గుర్తించిన సాంఘిక సంక్షేమ సహాయ అధికారిని పి. వెంకట సత్య సింహాద్రి జయలక్ష్మి జరిగిన సంఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు అందినట్లు తెలిపారు.దీనిపై స్పందించిన స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్నబాబు పోలీస్ సిబ్బంది సహాయంతో దర్యాప్తు ప్రారంభించారన్నారు. ఇందులో క్లూస్ టీం దర్యాప్తుతో పాటు దంపు కాల్స్ సహా సంఘనా స్థలం వద్ద లభించిన రెండవ నిందితుడి చెప్పు ఆధారంగా లోతైన విచారణ చేపట్టి అతి తక్కువ సమయంలో నేరస్తులను చాక్యక్యంగా పట్టుకొన్నట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహ ధ్వంసం నేరానికి పాల్పడిన నిందితులపై1961,329(క్లాజ్3) 324(క్లాజ్ 4), బిఎన్ఎస్ చట్టం సెక్షన్-3,పిడిపిపి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. విగ్రహం ధ్వంసమైన విషయం తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పక్షాల ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టిన విషయం తెలిసిందే. అంబేద్కర్ విగ్రహం విధ్వంసానికి పాల్పడిన నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చారు. అతి తక్కువ సమయంలో కేసును చేదించిన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న బాబు,కానిస్టేబుల్ సతీష్,హోంగార్డ్ మదీనా సహా పోలీస్ సిబ్బందిని నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాస రావు అభినందించారు.

## ప్రమాదవశాత్తు రేఖపల్లిలో వరికుప్ప దగ్ధం : రూ.50 వేల నష్టం

వి.ఆర్.పురం,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండల కేంద్రం, రేఖపల్లి ( గొల్లగూడెం) శివారులో శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సోయం.గంగరాజు అనే నిరుపేద గిరిజన రైతుకు చెందిన ఎకరం నర వరి కుప్ప దగ్ధమైంది. వరి కుప్పకు అతి సమీపంలో పెద్ద పెద్ద తాటి చెట్లు ఉన్నాయి. తాటి చెట్ల పై రాజుకున్న మంటలు గాలికి నిప్పు రవ్వలు ఎగిసి వచ్చి వరి కుప్పపై పడటంతోనే, అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. పొలాల్లో పశువులను మేపుతు అగ్ని ప్రమాదాన్ని గమనించిన పిన్నబోయిన.శ్రీను అనే గ్రామానికి చెందిన యువకుడు తన చరవాణి ద్వారా సిపిఎం నాయకులు పంకు.సత్తిబాబుకు సమాచారం అందించాడు.దీంతో సదరు వ్యక్తి అగ్నిమాపక శఖటానికి సమాచారం అందించారు. అగ్నిమాపక శఖటం ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పినప్పటికి,జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ ప్రమాదంలో రైతుకు రూ.60.వేల రూపాయల నష్టం వాటిల్లింది.

## అరబిక చెర్రీ రూ.250, రొబస్టా చెర్రీ రూ.160 నాలుగోవిడత పెంచిన ధరలు

చింతపల్లి,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



గిరిజనసహకార సంస్త కాఫీ ధరలు పెంచిందని స్థానిక డివిజనల్ మేనేజర్ పి.దేవరాజు తెలిపారు. శుక్ర వారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జాతీయ మార్కెట్ ధరలు ఆధారంగా జీసీసీ ఎండీ కల్పన కుమారి కాఫీ ధరలు పెంచుతూ ఉత్తర్వులు జారీచేశారన్నారు. గిరిజన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో జీసీసీ మార్కెటింగ్ సదుపా యం కల్పిస్తుందన్నారు. జాతీయ ధరలకు అనుగుణంగా ఇప్పటికే మూడు సార్లు కొనుగోలు ధరలు పెంచామన్నారు. నాలుగోవ విడతగా పార్చిమెంట్ కిలో రూ.350 నుంచి రూ.400, అరబిక చెర్రీ రూ.230 నుంచి రూ.250, రొబస్టా చెర్రీ రూ.130 నుంచి రూ.160కి పెంచామన్నారు. అలాగే ఆర్గానిక్ పద్ధతిలో రైతులు సాగు చేసిన కాఫీ పార్చిమెంట్ రూ.450, చెర్రీ రూ.330 ధరలకు కొనుగోలు చేస్తామన్నారు. రైతులు కాఫీ గింజలు జీసీసీకి విక్రయించిన వెంటనే నగదు అందజేస్తామన్నారు. అలాగే ఇప్పటికే జీసీసీకి కాఫీ గింజలు విక్రయించిన గిరిజన రైతులకు పెంచిన అదనపు ధర నగదు రెండు, మూడు రోజుల్లో వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లో జమచేస్తామన్నారు. గిరిజన రై తులు కాఫీ గింజలను ప్రైవేటు వర్తకులకు విక్రయించి అధిక ధరను నష్టపోరాదన్నారు. రైతులు జీసీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, రైతులు కాఫీ ధరలు, చేయాలని డీఎం చెప్పారు.

## అభిషేక్ సేవలు ఆదర్శనీయం: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:



బదిలీపై వెళుతున్న ఐటిడిఏ, పి.ఓ. వి.అభిషేక్ సేవలు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి నిరంతరం కృషి చేసారని పేర్కొన్నారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ పిఓ. పోస్టుకు చాలా బాధ్యతలు ఉంటాయన్నారు. గిరిజన ప్రాంతంలో సేవలందించడం కష్టతరమైనదని రాష్ట్రంలోనే పెద్ద ఐటిడిఏలో అనేక సమస్యలను పరిష్కరిస్తూ విధులు నిర్వహించారని అన్నారు. వరదలు, తుఫానులు సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి సమస్యలను పరిష్కరించారని చెప్పారు. ప్రాజెక్టు అధికారిగా పనిచేయాలంటే సమయస్ఫూర్తి, నైపుణ్యం ఉండాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ప్రజలొకలలని వాటిని అభిషేక్ హాయంలో నెరవేరుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు పరిధిలోని ప్రజలకు ,నిర్మాసితులకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు అభివృద్ధి చెందుతుందన్నారు.

## గిరిజన ప్రాంతంలో పని చేయడం అదృష్టం -- ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్

పోల వరం ప్రాజెక్టుకు బదిలీపై వెళుతున్న ఐటిడి ఏ పి.ఓ. వి.అభిషేక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పని చేయడం అదృష్టమని అన్నారు. అందరి సహాకారంతో గిరిజనులకు సంతృప్తి కరమైన సేవలు అందించానని చెప్పారు. 516ఇ జాతీయ రహదారికి భూ సేకరణ చేయడం సంతృప్తి నిచ్చిందన్నారు. ఏజెన్సీలో శాశ్వత స్థిరాస్తులు నిర్మిచామన్నారు. మారుమూల గ్రామాలకు రహదారుల నిర్మాణానికి రూ.400 కోట్లుతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. చిన్న నీటి పారుదల కింద రూ.12 కోట్లతో పనులు చేసామన్నారు. విపత్తుల నిర్వహణ కింద జి.కె. వీధి సీలేరు రోడ్డుకు రూ.20 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. లక్ష్మిపురం, ఇంజరి, గిన్నెల కోట వంటి మారుమూల గ్రామాలకు రహదారులు నిర్మించామన్నారు.పి.యం జన్‌మన్ కింద 554 గృహాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించామని చెప్పారు. చాపరాయి, కొత్తపల్లి జలపాతం, పద్మాపురం గార్డెన్లను పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేసామన్నారు. విడివికె హబ్‌లు ఏర్పాటు చేసామన్నారు. ఐటిడి ఏ ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ పైలాన్ నిర్మించామన్నారు. సూపర్ 50 తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. సూపర్ 50 విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రవేశాలు సాధించారని అన్నారు. ప్రాజెక్టు లక్ష్య పేరిటి గిరిజన యువతకు సివిల్స్ కోచింగ్ అందించామని అందులో కొంత మంది ఇప్పుడు మెయిన్స్ రాస్తున్నారని పేర్కొన్నారు. జాయింట్ కల్టెర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి.ఎఫ్.ఓ, పి.వి.సందీప్ రెడ్డి, డి.ఆర్.ఓ. కె.పద్మలత, సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకరరావు, వేంకటేశ్వరరావు, పరిపాలనాధి కారి ఎం.హేమలత, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని వివిద శాఖల జిల్లా అధికారులు ఉపాధ్యాయులు, వెలుగు అధికారులు, ఐటిడిఏ అధికారులు శాలువాలు కప్పి సన్మానించారు. ముందుగా ఐటిడిఏ ప్రధాని గేట్ నుండి ఊరేగింపుగా తోడుకొని వచ్చారు. సన్మాన గ్రహీత తలిదండ్రులు ఆర్.చిత్ర, పి.విజయ కుమార్, డిఆర్‌డిఏపిడి వి.మురళి, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.సంద్, ఎపి ఎం ఐపి పిడి రహీమ్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ జి.దేవిడ్ రాజు పాల్గొన్నారు.

## ఆదివాసి వికాస్ పరిషత్ అల్లూరి జిల్లా శాఖ కార్య వర్గ సమావేశం వాయిదా

పాడేరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త

ఈ నెల 9న జరగవలసిన ఆదివాసి వికాస్ పరిషత్ అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ కార్య వర్గ సమావేశం అనివార్య కారణాల వలన వాయిదా వేశామని మరలా ఎప్పుడు నిర్వహించేది సభ్యులకు తెలియ జేయనున్నామని ఎ.పి. ఆదివాసీ వికాస్ పరిషత్ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చందర్ రావు శుక్రవారం పేర్కొన్నారు.ఈ వాయిదాను సభ్యులు గమనించాలని అయన కోరారు.సమావేశం వివరాలు కోసం ఈ సెల్ నంబర్‌ను 9398134005 సంప్రదించాలని అయన కోరారు.

## బదిలీపై వెళుతున్న పీఓ అభిషేక్ ఘనంగా సత్కారం

పాడేరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో ఇటీవల పాడేరు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తూ పోలవరం ప్రాజెక్టు అడ్మిన్‌స్ట్రేటర్‌గా బదిలీపై వెళుతున్న వి.అభిషేక్ ఐఎఎస్‌కి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన డాక్టర్ వైఎస్ఆర్, టిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెడబారికి సురేష్ కుమార్ శుక్రవారం ఐ టి డి ఎ పైలాన్ వద్ద ఘనంగా సన్మానించారు. పాడేరు ఐటీడీఏ ఆత్మీయ వీడ్కోలు సమావేశ మందిరంలో సమావేశం ముగిసిన అనంతరం డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఐటిడిఎ పరిధిలో ఉన్న తోటలో క్రిస్మస్ ట్రీని నాటిన తరువాత దుస్సాల్వతో పీఓ ను సురేష్ సన్మానించారు.

## బదిలీపై వెళ్లిన ఏ.పి.ఓకు ఘన సన్మానం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఉపాధి హామీ ఏ.పి.ఓగా పనిచేస్తూ జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ అధికారిగా బదిలీపై వెళ్లిన ఏ.పి.ఓ. సురేష్ కుమార్‌ను శుక్రవారం జడ్డంగి గ్రామంలో ఏ.పి.ఓ రెడ్డిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఏ.పి.డి రాంబాబు, అడ్డతీగల ఏ.పి.ఓలు, మండలంలో గల ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ సురేష్ కుమార్‌ను శాలువాలు కప్పి బహుమతులను ఇచ్చి సత్కరించారు. బదిలీలు సాదారణమని ఏ.పి.డి రాంబాబు అన్నారు. జిల్లాలో రాజవొమ్మంగి మండలాన్ని ప్రథమస్థానంలో చేరడానికి ఏ.పి.ఓ సురేష్ కుమార్ కృషి చేశారని అడ్డతీగల ఏ. పి. ఓ అరవాలు అన్నారు. ఉపాధిహామీలో ఎప్పటిపనులు అప్పుడే ఆన్ లైన్ చేసే విధంగా ప్రతీ ఒక్కరికి పనిని నేర్పించారని ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ అన్నారు. ఈమండలవాసులు అభిమానాన్ని మరువలేనని ఏ.పి.ఓ సురేష్ కుమార్ అన్నారు.. ఈకార్యక్రమంలో ఏ. పి. డి రాంబాబు, యం. పి.డి ఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ. పి. ఓలు రెడ్డిబాబు, అరవాలు, శ్రీనివాస్, ఇ. సి. డి. రాజబాబు, టి.ఏలు బి. రామలక్ష్మి, వై. రామశ్రీను, ఎస్.తులసి తేజస్వని, కె. లోవకుమారి, యు. దుర్గా శ్రీను, జి.రాజబాబు, కె.వీర వరలక్ష్మి, కె.రామలక్ష్మి, కార్యాలయ కంప్యూటర్ ఆపురేటర్లు టి. సత్యనారాయణ, జి. ప్రసాద్, వీరారెడ్డి, 20 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు..

## 1/70 పరిరక్షణ కై ఏజెన్సీ 48 గంటల బంద్ జయప్రదం చేయండి ..గిరిజన సంఘం డిమాండ్

చింతూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఏజెన్సీ 1/70 చట్ట సవరణ చేపట్టాలని అనుచిత వ్యాఖ్యలు చేసిన శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తీరును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసి గిరిజన సంఘాలు అఖిలపక్షంగా జరుగుతున్న ఫిబ్రవరి 11, 12 తేది ల్లో జరిగే 48ల గంటల మన్యం బందును జయప్రదం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సీసం సురేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ముట్టం రాజయ్య, సోడే లెనిన్ కారం సుబ్బారావు, పండ్రు ,నాగార్జున, పాండ్రు సుబ్బారావు, బీరబోయిన దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## సదరం పరీక్షలు సక్రమంగా నిర్వహించండి..

పాడేరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త

సదరం పరీక్షలు సక్రమంగా నిర్వహించి పారదర్శకంగా నివేదికలు అందించాలని, ధ్రువ పత్రాలు వెంటనే జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన సదరం శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం సదరం దృవపత్రాలు రీ వెరిఫికేషన్ జరుగుతోందని, అందుకు అందరూ సహకరించాలని కోరారు. వివిధ వార్డుల సందర్శించి తనిఖీ చేశారు. పిల్లల వార్డు తనిఖీ చేసే అక్కడ అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఇటీవల గిన్నెలకోటలో సమస్యలతో బాధపడుతున్న ఎనిమిది మంది విద్యార్థులను పరామర్శించారు. సిటీ స్కాన్ పనితీరును పరిశీలించారు. ల్యాబ్ ఫార్మసీ విభాగాలను పరిశీలించి అక్కడ అందిస్తున్న సేవలు పై ఆరా తీశారు. ఫార్మసీలో ఎక్స్పైర్ డేట్ కన్నా ముందే ఎక్స్పైర్ మందులను గుర్తించి వాటిని డిస్పోస్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పర్యవేక్షకురాలు డా. విశ్వ మిత్ర, డి ఎం హెచ్ ఓ డా. జమాల్ బాషా, డిఆర్డిఏ పిడి వి. మురళి, స్పెషలిస్ట్ డాక్టర్లు, పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

### చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ న్యాయమూర్తి ఎం.రోహిత్



చింతపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

కార్మికులే దేశానికి అండగా నిలుస్తున్నారని కార్మిక వ్యవస్థ పై ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ న్యాయమూర్తి ఎం రోహిత్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ పరిశోధనా స్థానం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అలాగే కార్మికులు లేబర్ ఇన్సూరెన్స్ సదుపాయాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. కార్మికులు ఎనిమిది గంటలు పని దినాలుగా ఉండాలని అదనంగా పనిచేయవలసి వస్తే యాజమాన్యం అదనపు వేతనం చెల్లించవలసి ఉంటుందన్నారు. కార్మిక చట్టాలపై ప్రతి ఏడాది మే 1న దేశవ్యాప్తంగా మేడే పండుగను జరుపుకుంటున్నారన్నారు. కార్మికుల కుటుంబాలు విద్య వైద్య ఆర్థిక రంగాలలో ఎదగడానికి ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది అన్నారు. కార్మిక వ్యవస్థ అన్ని రంగాలలో పనిచేసే వాళ్లు ప్రతి ఒక్క కార్మికులు ఇన్సూరెన్స్‌తో పాటు లేబర్ సర్టిఫికెట్ చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి తగువిధంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త సందీప్ నాయక్, సీనియర్ శాస్త్రవేత్త బాల హుస్సేన్ రెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు శాఖ, మరియు పారా లీగల్ వాలంటీర్స్ పనసల చిట్టిబాబు, కవడం కృష్ణ కార్మికులు పాల్గొన్నారు.

## కూటమి పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలి

### రాష్ట్ర జిసిసి చైర్మన్, తణుకు నియోజకవర్గ పరిశీకులు కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త



తణుకు నియోజకవర్గంలో తణుకు నియోజకవర్గ శాసన సభ్యులు అరిమిల్లి రాధ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ , నియోజక వర్గ పరిశీలకులు కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. కిడారి మాట్లాడుతూ ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంని గెలిపించాలని అయన కోరారు. ప్రతి ఒక్క బూత్ ఇంచార్జి,యూనిట్ ఇంచార్జి, క్లస్టర్ ఇంచార్జీ అలాగే సెక్షన్ ఇంచార్జి లు నాయకులతో కలసి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరును కలసి ప్రభుత్వం చేస్తున్నా మంచి పనుల గూర్చి, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వస్తున్న పెట్టుబడులు, ఆర్థిక సంక్షోభంలో ఉన్నా సంక్షేమ పథకాలు అమలు గూర్చి ఓటర్లులను వివరించి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై అందరు సమన్వయంతో కృషి చేయాలన్నారు. తణుకు నియోజకవర్గం నుండి అత్యధికంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేయించే విధంగా ఓటర్లులను ప్రభావితం చేయాలని కూటమి నాయకులను శ్రావణ్ కుమార్ దిశానిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ శాసన సభ్యులు అరిమెల్లి రాధ కృష్ణ ,నియోజక వర్గ పరిశీలకు దాసరి శేషు, కూటమి నాయకులు, బూత్ ఇంచార్జ్ లు యూనిట్ ఇంచార్జి లు క్లస్టర్ ఇంచార్జీ లు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారాతో వ్యక్తి అరెస్టు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మొల్లిమెట్ల గ్రామ శివారు 5 లీటర్ల నాటు సారా తరలిస్తుండగా తమకు వచ్చిన సమాచారం మేరకు అదే గ్రామానికి చెందిన ఓవ్యక్తి నుండి 5 లీటర్ల సారాని స్వాధీనం చేసుకుని అ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలిస్తున్నట్లు రాజవొమ్మంగి ఎస్ఐ నరసింహమూర్తి తెలిపారు.

## చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి తేవాలి.. డి.ఎల్‌పి.ఓ నర్సింగరావు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



చెత్తసంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలని పంచాయితీ కార్యదర్శులకు డి.ఎల్.పి.ఓ.నర్సింగరావు సూచించారు. శుక్రవారం చెరుకుం పాలెం, జడ్డంగి, అమీనాబాద్, దూసరపాము, రాజవొమ్మంగి గ్రామ పంచాయతీలలో గల చెత్త నుండి సంపద కేంద్రాలను తనిఖీ లు చేశారు. వాటిని వాడుకలోకి తెచ్చి వర్మీ తయారు చేసి వాటి నుండి వచ్చిన సంపద ద్వారా క్లాప్ మిత్రుల జీతాల ఇవ్వడం జరుగుతుందన్నారు. పంచాయతీల అభివృద్ధి మెరుగు పర్చాలని పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయం సిబ్బందికి సూచించారు. పంచాయతీ కార్యాలయాలను తనిఖీలు చేయడం జరిగింది. విస్తరణ అధికారి కె.కోటేశ్వర రావు, డివిజనల్ పంచాయతీ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ చవలం తమ్మనదొర, పంచాయతీ కార్యదర్శులు శిరీష, కిషోర్, రాంబాబు, నాగూర్ వల్లీ,మండల కంప్యూటర్ ఆపరేటర్ కె. మనోహర్ పాల్గొన్నారు.

## చెరుకుంపాకలు కొత్త పాకలు గ్రామాన్ని సందర్శించిన జడ్పిటిసి పి. బాలయ్య.

చింతపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండలంలోని చెరుకుంపాకలు కొత్తపాకలు గ్రామాన్ని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య సందర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అలుపెరుగని అపర భగీరధులు అనే అనే వార్తను పత్రికలలో చూసిన ఆయన వెంటనే స్పందించి చెరుకుంపాకలు, కొత్తపాకులు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న కొండవాగుపై చెక్ డాం నిర్మిస్తే వందలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని అధికారులకు ప్రజాప్రతినిధులకు అనేకమార్లు తెలిపిన ఎవరూ పట్టించుకోకపోవడంతో ఎవరో వస్తారని ఎదురు చూడకుండా రెండు గ్రామాల ప్రజలు చందాలు వేసుకొని శ్రమదానంతో చెరువు పనులు చేపట్టడం జరిగిందన్నారు. చెరుకుంపాకల కొత్త పాకలు గ్రామస్తుల స్ఫూర్తి అభినందనీయమన్నారు. ఇప్పటికే ఆరు లక్షల రూపాయల పైనే చందాలు వేసుకొని ఖర్చు చేశారని ఇంకా చేయవలసిన పని చాలా ఉందని అన్నారు. చెక్ డాం పనులు పూర్తయితే వందల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రెండు గ్రామాల కు సాగునీరు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పార్లమెంటు సభ్యుల దృష్టికి సమస్యను తీసుకుని వెళ్తామన్నారు. చెక్ డ్యాం నిర్మాణానికి తన వంతుగా అవసరమైన నిధులు మంజూరు చేయడానికి తన సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు. అలాగే మండలంలో అనేక జీవనదులు ఉన్నాయని వీటిపై డ్యాం నిర్మాణాలు,ఎత్తిపోతల పథకాలు చెరువుల నిర్మాణానికి తగిన ప్రణాళికలు తయారుచేసి అమలు చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెంది మరో కోనసీమగా తయారవుతుందన్నారు. ఆ దిశగా అధికారులు సమాలోచన చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు ,పసుపులేటి అప్పన్నపడాలు, కొత్త పాకల వార్డు సభ్యులు రామారావు, గుంటసమ్మి, చింతపల్లి యువజన నాయకుడు పసుపులేటి యోసేపు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సేవ, క్రమశిక్షణ, సమయపాలన మిళితమే స్కౌట్

కొయ్యూరు ఫిబ్రవరి7 ప్రభాతవార్త



సేవా దృక్పథం, క్రమశిక్షణ, సమయపాలన సమ్మేళనమే 'స్కౌట్' అని కొయ్యూరు పీఎం శ్రీ జిటిడబ్ల్యూఏ స్కూల్ బాలురు -1 ప్రధానోపాధ్యాయులు ఎస్.బి.వి మూర్తి అభివర్ణించారు. శుక్రవారం పాఠశాలలో భారత స్కౌట్స్, గైడ్స్, ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన, వ్యాయామ సంచాలకులు కురుసా శివప్రసాద్ పర్యవేక్షణలో పాఠశాలలో స్కౌట్ జండా ఆవిష్కరించి, 32 మంది విద్యార్థులతో ఒక యూనిట్ తయారు చేసారు. ప్రధాన ఉపాధ్యాయులు ఎస్బివి మూర్తి మాట్లాడుతూ- స్కౌట్ ఎంపికలో కొయ్యూరు పీఎం శ్రీ జిటిడబ్ల్యూఏ స్కూల్ బాలురు -1 ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. స్కౌట్‌తో తోటి వారికి సహాయం చేయుట, సేవా దృక్పథం, క్రమశిక్షణ, సమయపాలన, సమయస్ఫూర్తి వంటివి విద్యార్థులకు అలవరుస్తాయన్నారు. ఇందులో ఉపాధ్యాయులు అంబటి రామారావు, సిబ్బంది సుదర్శన్, వసతి గృహ సంరక్షకులు మోహన్, వ్యాయామ సంచాలకుడు కురుసా శివప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జి. సి. సి. పెట్రోల్ బంకు స్థలాన్ని సబ్ కలెక్టర్ పరిశీలన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



జడ్డంగి 516 ఈ జాతీయ రహదారి ప్రక్కన జి.సి.సి. ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పెట్రోల్ బంకు స్థలాన్ని శుక్రవారం సాయంత్రం రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ పరిశీలించారు. బంకుకు కేటాయించిన స్థలం జాతీయ రహదారి కంటే లోతుగా ఉండటం వలన పనులు ఆగిపోయాయని జి.సి.సి.డి.యం పార్వ తీశం సబ్ కలెక్టర్‌కు సమస్యను వివరించారు. ఈకారణంగా ఐ.ఓసి వారు బంకు పనులకు చేపట్టడానికి ముందుకు రావడం లేదని పార్వతీశం తెలిపారు. మంగళవారం రంపచోడవరం కార్యాలయంలో హైవే వారితో జరిగే సమావేశానికి హాజరు కావాలని డి.యం.కు సబ్ కలెక్టర్ సూచించారు. పెట్రోల్ బంకు ఆవశ్యకతను ప్రజాప్రతినిధులు, పెద్దలు సబ్ కలెక్టర్‌కు తెలిపారు. బంకు సమీపంలో నిర్మాణం పూర్తి అయిన వంతెనను పరిశీలించారు. జడ్డంగి గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కనే పి.హెచ్.సి.తో బాటు ఎస్టీ కాలనీ అప్రోచ్ రోడ్లు, మడేరు అనకట్టకు వెళ్ళడానికి అప్రోచ్ రోడ్ల ప్రాంతాలను సబ్ కలెక్టర్ చూసారు. జి.సి.సి.డి.యం పార్వతీశం, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, మండల కో అప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సింగిరెడ్డి రవి, కూటమి నేతలు వాసంశెట్టి గంగాధర్, అంకం రవి, చెక్కా పండు, జి. సి. సి గోడౌన్ సూపర్ డెంట్ రౌతు శ్రీనివాసరావు, వీఆర్వో సీతారపు నానాజీ, హైవే సిబ్బంది పాల్గొన్నారు.



మండలంలోని రేబాక గ్రామంలో అత్యంత వైభవంగా ఏర్పాటుచేసిన మన్యం వీరుడు అల్లూరి విగ్రప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తుని జనసేన పార్టీ నాయకులు రాజా అశోక్ బాబు పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ గెడ్డం బుజ్జి పాల్గొన్న దృశ్యం..( నక్కపల్లి, ప్రభాతవార్త)

# విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన టీచర్‌ను కఠినంగా శిక్షించాలి

చోడవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



విద్యార్థులను తమ సొంత పిల్లలుగా చూసుకోవాల్సిన టీచర్ సభ్య సమాజం తలదించుకునేలా ఇటువంటి దుర్మార్గపు చర్యకు పాల్పడటాన్ని పిడిఎస్ఓ తీవ్రంగా ఖండించింది. తక్షణమే ఇటువంటి చర్యకు పాల్పడిన టీచర్ కు తగిన శిక్ష విధించాలని పిడిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన చోడవరంలో మాట్లాడుతూ ఇలాంటి తప్పుడు టీచర్లను బ్యాగ్రౌండ్ చూడకుండా అపాయింట్ చేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రుల వరకు ప్రైవేటు ట్యూషన్ల పేరుతో విద్యార్థులకు భద్రత కల్పించకుండా కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలనీ, విద్యాశాఖ అధికారులు ట్యూషన్ల పేరుతో తెల్లవారి నుండి రాత్రి వరకు పిల్లలను పీడించకుండా అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులు కూడా స్కూల్స్ నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.గత కేసులు లాగే కేవలం కేసు నమోదు చేసి తరువాత నీరుగార్చకుండా హోం మంత్రి అనిత ఇచ్చిన ప్రకటన పేపర్ కు మాత్రమే పరిమితం కాకుండా ఇలాంటి చర్యలు మళ్లీ జరగకుండా ఉండేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లో భద్రతా చర్యలు పాటించాలనీ, వరుసగా రాష్ట్రంలో గాని అనకాపల్లి జిల్లాలో గాని ఆడపిల్లలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు జరుగుతున్నా ప్రభుత్వం సంఘటనలు జరిగాక మాట్లాడుతున్నది తప్ప ముందుగా ఎటువంటి విధి విధానాలు రూపొందించకపోవడం సిగ్గుచేటన్నారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం, పోలీసు వారు తగిన విధి విధానాలు రూపొందించాలని పిడిఎస్ఓ డిమాండ్ చేస్తుందన్నారు


పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం.
డి.నెం. 9-13-45/2/9/1. 8వ అంతస్తు, ఎంవిఆర్
వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం (052210))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ యల్లబిల్లి శ్రీనివాస్** వారు **తేది. 06-11-2024** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **అకౌంట్ నెం. 05226015002433 / Housing Loan)**కు **రూ.5,48,204.63** పై (అక్షరాల ఐదు లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల నాలుగు రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే) + **తేది.07-11-2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-11-2024**న **డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది (**తేది.30-10-2024**న ఎన్.పి.ఏ అయినది).

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.03-02-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.06-11-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.5,48,204.63** పై (అక్షరాల ఐదు లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల నాలుగు రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే) + **తేది.07.11.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**యల్లబిల్లి శ్రీనివాస్ గారి పేరున గల ఆస్తి:** విశాఖపట్నం - 530044, పెదగంట్యాడ, దుర్గవానిపాలెం, ఆర్.హెచ్. కాలనీ వద్ద ఎస్.నెం.36, ప్లాట్ నెం.171 లోని 53.5 చ॥గ॥లు లేదా 44.732 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల భూమి అందు డోర్ నెం.20-7-37తో గల నివాస భవనం యావత్తు ఆస్తికి **హద్దులు: తూర్పు** : రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.172 లోని ఆస్తి, **పడమర** : ప్లాట్ నెం.178 లోని ఆస్తి, **ఉత్తరం** : ఈ ఆస్తికి మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం.2759/11 ప్రకారం రెక్టిఫైడ్ అయిన డాక్యుమెంట్ నెం.5364/2005 ప్రకారం గల ఆస్తిని కొనుగోలు చేసిన ఇదే దరఖాస్తుదారునికి చెందిన ఆస్తికి మధ్య గల ఉమ్మడి గోడ.

తేది : 03-02-2025 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం — పంజాబ్ నేషనల్ బ్యాంక్



పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం.
డి.నెం. 9-13-45/2/9/1. 8వ అంతస్తు, ఎంవిఆర్
వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: ఎల్ఐసి బిల్డింగ్ (046200))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: మెస్సర్స్ కమల్ కాఫీ వర్క్స్ (శ్రీ ఎస్. కమల్ కుమార్ - మేనేజింగ్ పార్ట్‌నర్, శ్రీ ఎస్. రామారావు - పార్ట్‌నర్ మరియు శ్రీమతి ఎస్. హరిణి - పార్ట్‌నర్)** వారు **తేది. 30-09-2024** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **లోన్ అకౌంట్ నెం.లు Term Loan & Term Loan GECL (A/c No.046200IN00000018 and A/c No. 046200IL00000144)** కు చెల్లించవలసిన మొత్తం

| వ.నెం. | సౌకర్యం | తేది.30.09.2024 నాటికి బకాయి మొత్తం |
|---|---|---|
| 1 | Term Loan - 046200IN00000018 | రూ.73,26,037.86 పై |
| 2 | Term Loan - GECL046200IL00000144 | రూ.1,27,188.50 పై |
| | మొత్తం | రూ.74,53,226.36 పై (అక్షరాల డెబ్బై నాలుగు లక్షల యాభై మూడు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) |

+ **తేది.01-10-2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.01-10-2024**న **డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది (**తేది.30-09-2024**న ఎన్.పి.ఏ అయినది).

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.03-02-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.30-09-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.74,53,226.36** పై (అక్షరాల డెబ్బై నాలుగు లక్షల యాభై మూడు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) + **తేది.01.10.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

(ఎ) విశాఖపట్నం, లంకెలపాలెం, పరవాడ మండలం, రావాడ గ్రామం మరియు పంచాయితీ ఎస్.నెం.18 పార్ట్ వద్ద ఎ.0-60.8 సెంట్లు విస్తీర్ణం గల భూమి శ్రీ ఎస్. కమల్ కుమార్ గారికి చెందినది. సేల్ డీడ్ నెం.948/2016, తేది.28.03.2016 ప్రకారం **హద్దులు: తూర్పు:** యల్లపు రఘురామ్ (అమ్మకందారు) గారు సుడియా కమల్ కుమార్ (కొనుగోలుదారు) గారికి ఈరోజు అమ్మిన భూమి, **దక్షిణం** : ఇతరులకు చెందిన భూమి, **పడమర** : ఇతరులకు చెందిన భూమి, **ఉత్తరం** : గెడ్డ.

(బి) విశాఖపట్నం, లంకెలపాలెం, పరవాడ మండలం, రావాడ గ్రామం మరియు పంచాయితీ ఎస్.నెం.18 పార్ట్ వద్ద ఎ.0-39.2 సెంట్లు విస్తీర్ణం గల భూమి శ్రీ ఎస్. కమల్ కుమార్ గారికి చెందినది. సేల్ డీడ్ నెం.949/2016, తేది.28.03.2016 ప్రకారం **హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం** : ఇతరులకు చెందిన భూమి, **పడమర** : యల్లపు రఘురామ్ (అమ్మకందారు) గారు సుడియా కమల్ కుమార్ (కొనుగోలుదారు) గారికి ఈరోజు అమ్మిన భూమి, **ఉత్తరం** : గెడ్డ.

తేది : 03-02-2025 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం — పంజాబ్ నేషనల్ బ్యాంక్




# ఆంధ్రాలో బీసీ కుల గణన చేపట్టాలి

అనకాపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టాలని నారా లోకేష్ కి జ్యోతిరావు పూలే ఓబిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి.. సింగంపల్లి శ్రీరామమూర్తి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తరహాలో ఆంధ్రప్రదేశ్లో కూడా బీసీ కుల గణన జరగాలని మంగళగిరిలో నారా లోకేష్ ని కలిసి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్లో బలమైనటువంటి బీసీ సామాజిక వర్గాలు ఉన్నాయని రాజకీయంగా వారికి చైతన్యం లేకపోవడం వల్ల ఉన్నతమైన ఫలాలను అనుభవించలేక పోతున్నారని అన్నారు. విద్యారంగంలో వైద్యరంగంలో ఉద్యోగ రంగంతో పాటుగా రాజకీయ రంగంలో కూడా ఉన్నతమైన రంగాలకు చేరుకుంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మా బీసీలకు న్యాయం జరిగే అవకాశం ఇప్పుడే కలుగుతాదని దీని బాధ్యత నారా లోకేష్ తీసుకోవాలని కోరారు. రేపు జరిగే స్థానిక ఎన్నికలలో నామినేట్ పోస్టులు అధికార తెలుగుదేశం, జనసేన పార్టీల్లో కూడా బీసీలకు పెద్దపీట వేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఉపముఖ్యమంత్రి పదవి బీసీకే ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన నారా లోకేష్ తప్పకుండా బీసీలకు పెద్దపీట వేస్తామని అన్ని రంగాల్లో కూడా బీసీలకే మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు శ్రీరామమూర్తి తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ ఎంతో ఉపయోగం.. సిఐ ధనుంజయ్ రావు

ఎలమంచిలి, ఫిబ్రవరి7, ప్రభాతవార్త



పట్టణంలో కొత్తపేట హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి మోడల్ టెస్ట్ కు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు, పట్టణ ఎస్ఐ సావిత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఇటువంటి పోటీ పరీక్షలు నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని రేపు రానున్న పబ్లిక్ పరీక్షలకు సిద్ధం కావడానికి ఉపయోగపడుతుందని ,మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. మేము చదువుకునే రోజుల్లో ఎటువంటి మౌలిక సదుపాయాలు లేకుండా నేలపైనే కూర్చుని చదువుకున్నామని ఇప్పుడు స్కూల్స్ లో కూడా అనేక మార్పులు మౌలిక సదుపాయాలు వచ్చాయని మనం గెలవడంలో ఓడిపోయిన ప్రయత్నం మాత్రం మానకూడదని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో జీవించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని అల్లర్లకు అగత్యాలకు పాల్పడకూడదని, ఆకతాయిలు అల్లర్లు చేస్తున్నట్లయితే పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని విద్యార్థినీలు ఏడిపిస్తే కఠిన శిక్షలు ఉంటాయని పలు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు రానున్న పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు స్కూలుకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని. సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ శివాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం. బాలాజీ జనవరి 5వ తేదీన జరిగిన ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన మొదటి 18 మందికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ శివాజీ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం బాలాజీ, డివిజన్ కార్యదర్శి ఎ.అభి డివిజన్ నాయకులు సిహెచ్ ,రాము సిహెచ్, లక్ష్మణ్, రాజేష్, శ్రీను, రాఘవేంద్ర, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పిశెట్టి దంపతులను సత్కరించిన గూడుపమ్మ ఆలయ కమిటీ సభ్యులు



నక్కపల్లి ఫిబ్రవరి7, ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్టాత్మకంగా మండలంలోని రే బాక గ్రామంలో చరిత్ర కలిగిన గూడుపమ్మ ఆలయ నిర్మాణం సందర్భంగా శుక్రవారం ప్రతిష్ట జరిగింది. ఆ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, భార్య హేమలతలను ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో సర్పంచ్ సాదిరెడ్డి శ్రీనుతో పాటు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

# కార్యకర్తకు అండగా ఉండడమే వైఎస్ జగన్ లక్ష్యం :హర్షవర్ధన రెడ్డి

నక్కపల్లి ఫిబ్రవరి7, ప్రభాతవార్త





కార్యకర్తకు అన్నివేళల అండగా ఉండడమే మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని గృహ సారధుల రాష్ట్ర కన్వీనర్ హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్ .రాయవరం మండలం రేవు పోలవరం గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని రేవు పోలవరం గ్రామానికి చెందిన గృహ సారథి చొడిపల్లి రమణ మృతి చెందిన కారణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదు లక్షల చెక్కును ప్రకటించింది. ఈ చెక్కు మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి గోవిందు నాయకత్వంలో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి అందజేశారు. ఈ మేరకు హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉన్న పార్టీ అని అన్నారు పార్టీ కోసం కష్టపడిన ఏ ఒక్క కార్యకర్తను విడిచిపెట్టదని భవిష్యత్తులో కార్యకర్తకు మంచి రోజులు రానున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డిని పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ,మధు వర్మ, జిల్లా కన్వీనర్ సురకాసుల గోవిందు, మత్స్యకార నాయకులు చౌడుపల్లి శ్రీను ,పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

# కంబాల, బొలిశెట్టి, వీసంలను ఘనంగా సత్కరించిన మత్స్యకారులు..!

నక్కపల్లి ఫిబ్రవరి7, ప్రభాతవార్త





మండలంలోని రేవు పోలవరం గ్రామంలో జరిగిన కార్యక్రమం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ,మండల పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి గోవిందు లను ఆ గ్రామానికి చెందిన మత్స్యకార నాయకులు ఘనంగా సత్కరించారు. వారితో పాటు గృహసారధుల రాష్ట్ర కన్వీనర్ హర్షవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా వీరిని అభినందించారు. జిల్లా కన్వీనర్ సురకాసుల గోవిందు ఉన్నారు.

# గూడుపమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే “కంబాల”



నక్కపల్లి ఫిబ్రవరి7, ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్టాత్మకంగా మండలంలోని రే బాక గ్రామంలో నిర్మించిన గూడుపమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు శుక్రవారం దర్శించుకున్నారు. కంబాల జోగులతో పాటు ఆలయానికి వచ్చిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ లతోపాటు పార్టీ నాయకులకు సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారితోపాటు సూరకాసులు గోవిందు దర్శించుకున్నారు.

# బాల్య వివాహాలు నేరం.. ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు..!

నక్కపల్లి ఫిబ్రవరి7, ప్రభాతవార్త




సీడ్ ఆర్గనైజేషన్ వారి అధ్యరములో నక్కపల్లి మండలం, రేబాక గ్రామంలో బాల్య వివాహాలు నేరం ప్రోత్సహిస్తే చర్యలు తప్పు అంటూ ప్రత్యేక వాహనంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. 18సం.లు కంటే తక్కువ వయసు గల పిల్లలకి బాల్యవిహహము చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఈ ప్రచారంలో వివరించారు. జీవో నెంబర్ 31,39 ప్రకారం బాల్యవిహలకు ప్రోత్సహిస్తే వారిపైన తక్షణమే చర్యలు తప్పంటు ఈ ప్రచార రథం ద్వారా గ్రామంలో అన్ని వీధులతో పాటు కమ్యూనిటీ భవనాల వద్ద ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించారు. కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, శ్రీహరి రాజు, గ్రామ సచివాలయం కార్యదర్శి , మహిళా పోలీస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్త ,ఆశ కార్యకర్త ,సీడ్ ఆర్గనైజేషన సభ్యులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు అండగా నిలిచిన కూటమి నాయకులు..!

నక్కపల్లి ఫిబ్రవరి7, ప్రభాతవార్త

ఉపాధి హామీ కూలీలకు నక్కపల్లి పట్టణానికి చెందిన కూటమి నాయకులు అండగా నిలిచారు.! వేసవిని దృష్టిలో ఉంచుకొని వారు పని చేసే స్థలంలో పరజాలు వేసు కునేటట్లు అందుకు అవసరమైన పరజాలను టిడిపి నాయకులు మీగడ సత్య నారాయణమూర్తి ఏర్పాటు చేశారు. శుక్రవారం నక్కపల్లి గ్రామ శివారులో పనిచేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి టిఫిన్లు ఏర్పాటు చేసి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వీరితో పాటు మండల బిజెపి అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు ఉన్నారు.

# వెట్టి చాకిరి నిర్మూలనకు అందరం కృషి చేద్దాం..సీనియర్ సివిల్ జడ్జి గౌరీ శంకర్రావు

చోడవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



వెట్టిచాకిరి అనేది మన దేశంలో ఎంతో కాలంగా ఉన్న ఒక సామాజిక వెనుకబాటుతనమని మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వి. గౌరీ శంకర్రావు పేర్కొన్నారు. శుక్రవారం చోడవరం స్థానిక శ్రీ వాసవి కిరాణా మర్చంట్ అసోసియేషన్ భవనంలో మండల న్యాయసేవాధికార కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాండెడ్ లేబర్ అబాల్షన్ సిస్టం చట్టాన్ని 1976 ఫిబ్రవరి 9న మన దేశంలో ఆమోదించినట్లు తెలిపారు. ప్రజల వెనుకబడుతనాన్ని అవకాశాన్ని ఆసరాగా తీసుకొని బానిసత్వానికి గురిచేయడాన్ని ప్రభుత్వం నేరంగా పరిగణిస్తుందన్నారు. వెట్టి చాకిరి నిర్మూలనకు అందరం కృషిచేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొలగాని సతీష్ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్రం తర్వాత కూడా మనదేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ వెట్టి కొనసాగుతుందని దాన్ని నిర్మూలనకు సమాజంలో ప్రతి పౌరుడు బాధ్యతగా పనిచేయాలని, తాము నివసించే ప్రాంతంలో బాండెడ్ లేబర్ ఉంటే వెంటనే గుర్తించి సంబంధిత మండల జిల్లా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కి సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో మరో న్యాయవాదైనా బి చంద్రశేఖర్ మాట్లాడుతూ వెట్టిచాకిరి వ్యవస్థ అనేది కార్మిక సంబంధం అయిన నేరం మాత్రమే కాదని, ఇదో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన అని పేర్కొన్నారు. శ్రీ వాసవి కిరాణ మర్చంట్ అసోసియేషన్ సెక్రెటరీ ఉప్పల నాగేశ్వరరావు, వి సి హెచ్ ఆర్ గుప్తా, సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# మెప్మా ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సులు..

ఎలమంచిలి,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సరోజిని ఆదేశాల మేరకు పట్టణంలోని యుతపేట, తులసీ నగర్, శత కం పట్టు ఏరియులలోని ఎస్ఏజీలు, ఆర్పిలు. క్యాన్సర్ పై అవగాహన సదస్సుల నిర్వహించారు. సచివాలయంలోని ఏఎన్ఎంలులు మహిళా రిసార్ట్స్ పర్సన్లు ఈ కార్యక్రమంపై మహిళలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం క్యాన్సర్ వివిధ రూపాల్లో ఉత్పత్తి చెంది ప్రతీ కుటుంబంలో ఒక క్యాన్సర్ రోగిని మనం చుస్తున్నాం కాబట్టి ఇటువంటి పరిస్థితులను నుండి అధిగమించేందుకు ముఖ్యంగా మహిళలకు క్యాన్సర్, సర్వీస్ క్యాన్సర్, పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఇవి రాకుండా ముందుగా తీసుకవలసిన జాగ్రత్తలు, ఋతుక్రమంత తీసుకవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ప్లాస్టిక్ పూర్తిస్థాయిలో నిషేధం విధించి, వినియోగం తగ్గించాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. యాతపేట తులసి నగర్ శతకం పట్టు, ఏఎన్ఎంలో నాగమణి పాల్గొన్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా
సీతమ్మధార బ్రాంచ్
డోర్ నెం.50-53-11/8, రవి ప్లాజా, సీతమ్మధార, విశాఖపట్నం, ఆం.ప్ర-530013.
ఫోన్ : 0891-2552472, 2726035. ఇ-మెయిల్ : savsee@bankofbaroda.com

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

**ఋణగ్రహీత : శ్రీ ప్రగడ నాగేశ్వరరావు, తండ్రి. కొండయ్య,** డి.నెం.487-1/3, సర్వే నెం.497, దుప్పిటూర్రు (గ్రామం), అచ్యుతాపురం పంచాయితీ, విశాఖపట్నం జిల్లా-531011.

**సహ-ఋణగ్రహీతలు : 1) శ్రీ ప్రగడ కొండల రావు, తండ్రి. కొండయ్య,** డి.నెం.2-145, దుప్పిటూర్రు (గ్రామం), అచ్యుతాపురం పంచాయితీ, విశాఖపట్నం జిల్లా-531011.

**2) శ్రీ ప్రగడ గంగ రాజు, తండ్రి. మూలి నాయుడు,** దుప్పిటూర్రు (గ్రామం), అచ్యుతాపురం పంచాయితీ, విశాఖపట్నం జిల్లా-531011.

**విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం నుండి మంజూరు చేయబడిన హౌసింగ్ లోన్ ఖాతా నెం.27470600004695, పరిధి : రూ.55,00,000/-**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.09.01.2025** న మీకు తిరుగు రశీదులతో కూడిన **డిమాండ్ నోటీసు** మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచికు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.08.01.2025** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **తేది.09.01.2025 నాటికి రూ.40,26,173.51 పై (అక్షరాల నలభై లక్షల ఇరవై ఆరు వేల నూట డెబ్బై మూడు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) ప్లస్ తేది.10.01.2025 వర్తించని వడ్డీ మరియు చట్టపరమైన ఇతర ఛార్జీలలతో కలిపి** మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు**

అనకాపల్లి జిల్లా (ఇంతకుముందు విశాఖపట్నం జిల్లా), యలమంచిలి సబ్ రిజిస్ట్రార్, అచ్యుతాపురం మండలం, అచ్యుతాపురం పంచాయితీ, దుప్పిటూర్రు గ్రామం, సర్వే నెం. 497 వద్ద గల విస్తీర్ణం 0.08 1/2 సెంట్లు లేదా 0.034 హెక్టార్లు లేదా 411.4 చ॥గ॥లు లేదా 343.982 చ॥మీ॥లులోని డోర్ నెం.487-1/3 తో ఉన్న భూమి మరియు నివాసయోగ్యమైన భవనం. **హద్దులు : తూర్పు** : బండి బాట, **దక్షిణం** : బొట్టా సోములు విక్రయించిన భూమి, **పడమర** : బైలపూడి శ్రీరామదాసు విక్రయించిన భూమి, **ఉత్తరం** : చోడిపల్లి వెంకట సుజాత మరియు ఇతరులు యొక్క భూమి.

అమ్మకం డీడ్ దస్తావేజు నెం.3184/2010, తేది.21.06.2010 ప్రకారం శ్రీ ప్రగడ నాగేశ్వర రావు గారి పేరున ఉన్న ఆస్తి.

తేది : 07.02.2025 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — బ్యాంక్ ఆఫ్ బరోడా



బ్యాంక్ ఆఫ్ బరోడా
ఆశీలమెట్ట బ్రాంచ్, ప్లాట్ నెం.103, డి.నెం.47-7-41, 4వ లేన్, ద్వారకానగర్, డైమండ్ పార్క్ దగ్గర, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం-530016, ఆం.ప్ర. ఫోన్: 0891-2754240 & 2703643
ఇ-మెయిల్ : asilme@bankofbaroda.com

(APPENDIX-IV) **స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం

ఇందుమూలముగా, **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీలమెట్ట బ్రాంచ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం **తేది.09.11.2024 నాటికి రూ.46,75,544/- ప్లస్ + వసూలు చేయని వడ్డీ రూ.1,11,156.56 పై ప్లస్ వర్తించని వడ్డీ రూ.7,942.21 పై ప్లస్ తేది.10.11.2024 నుండి వర్తించిన వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో కలిపి** నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : శ్రీ మోహత పవన్ కుమార్, తండ్రి. దామోదర్ దాస్ మోహత,** డి.నెం. 31-33-46/22, వైట్ క్లబ్ అపార్ట్‌మెంట్స్, దాబాగార్డెన్స్, MGM స్కూల్ దగ్గర, నీలమ్మ వేప చెట్టు, విశాఖపట్నం-530020. **సహ-ఋణగ్రహీత : శ్రీమతి అనిత మోహత, భర్త. మోహత పవన్ కుమార్,** డి.నెం.31-33-46/22, వైట్ క్లబ్ అపార్ట్‌మెంట్స్, దాబాగార్డెన్స్, MGM స్కూల్ దగ్గర, నీలమ్మ వేప చెట్టు, విశాఖపట్నం-530020 వారిని కోరుతూ **తేది.14.11.2024** న **డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత / తనఖాదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత / తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, రూల్ 8తో చదివే సదరు సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.03.02.2025 న స్వాధీనం** చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీత / తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ **తేది.09.11.2024 నాటికి రూ.47,94,649.77 పై ప్లస్ తేది.10.11.2024 నుండి వర్తించిన వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో కలిపి బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులు సెక్యూర్డ్ ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు విశాఖపట్నం, జివిఎమ్‌సి యొక్క పరిధి, అల్లిపురం వార్డు యొక్క టి.ఎస్.నెం.1452 ప్రకారం MGM హై స్కూల్ ఏరియా దగ్గర, దాబాగార్డెన్స్ యొక్క ప్లాట్ నెం.3,4 & 5 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1170 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 43.62 చ॥గ॥లు లేదా 36.472 చ॥మీ॥లు స్థలం నందు ప్లింత్ ఏరియా 1345 చ॥అ॥లుతో వైట్ క్లబ్స్ నాల్గవ అంతస్తులోని డి.నెం.31-33-46/22, అసెస్‌మెంట్ నెం.100001/10212 తో ఉన్న ఫ్లాట్ నెం.బి మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ తో కలదు. **మొత్తం హద్దులు : తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : జివిఎమ్‌సి కి చెందిన స్థలం, **పడమర** : జివిఎమ్‌సి చే శ్రీమతి నక్కా నిర్మలా దేవి గారికి కేటాయించిన ప్లాట్ నెం.6, **ఉత్తరం** : 20 అ॥ల వెడల్పు గల మున్సిపల్ సిసి రోడ్డు. **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ బి హద్దులు : తూర్పు** : ఓపెన్ టు స్పేస్, **దక్షిణం** : ఓపెన్ టు స్పేస్, **పడమర** : ఓపెన్ స్పేస్ భాగం & కామన్ కారిడార్ భాగం, **ఉత్తరం** : ఓపెన్ స్పేస్ భాగం & కామన్ కారిడార్ భాగం.

తేది : 03.02.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — బ్యాంక్ ఆఫ్ బరోడా



బ్యాంక్ ఆఫ్ బరోడా
ఆశీలమెట్ట బ్రాంచ్, ప్లాట్ నెం.103, డి.నెం.47-7-41, 4వ లేన్, ద్వారకానగర్, డైమండ్ పార్క్ దగ్గర, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం-530016, ఆం.ప్ర. ఫోన్: 0891-2754240 & 2703643
ఇ-మెయిల్ : asilme@bankofbaroda.com

(APPENDIX-IV) **స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం

ఇందుమూలముగా, **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీలమెట్ట బ్రాంచ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం **తేది.09.11.2024 నాటికి రూ.23,99,921.55 పై ప్లస్ + వసూలు చేయని వడ్డీ రూ.61,123/- ప్లస్ వర్తించని వడ్డీ రూ.7,946.16 పై ప్లస్ తేది.10.11.2024 నుండి వర్తించిన వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో కలిపి** నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత :** మెస్సర్స్ స్వయమ్ సేల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైటర్ **శ్రీ పవన్ కుమార్ మోహత,** రిజిస్టర్డ్ ఆఫీస్ డి.నెం.47-11-27/52, 2వ అంతస్తు, అరుణోదయ కమర్షియల్ కాంప్లెక్స్, 1వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016, ఆంధ్రప్రదేశ్. **హామీదారు : శ్రీ పవన్ కుమార్ మోహత, తండ్రి. దామోదర్ దాస్ మోహత,** డి.నెం.31-33-46/22, వైట్ క్లబ్ అపార్ట్‌మెంట్స్, దాబాగార్డెన్స్, MGM స్కూల్ దగ్గర, నీలమ్మ వేప చెట్టు, విశాఖపట్నం-530020 వారిని కోరుతూ **తేది.14.11.2024** న **డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత / తనఖాదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత / తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, రూల్ 8తో చదివే సదరు సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.03.02.2025 న స్వాధీనం** చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ **తేది.09.11.2024 నాటికి రూ.23,99,921.55 పై ప్లస్ + వసూలు చేయని వడ్డీ రూ.61,123/- ప్లస్ వర్తించని వడ్డీ రూ.7,946.16 పై ప్లస్ తేది.10.11.2024 నుండి వర్తించిన వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో కలిపి బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులు సెక్యూర్డ్ ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యొక్క రిజిస్ట్రేషన్ సబ్ జిల్లాలోని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, ద్వారకానగర్ ఏరియా వద్ద గల అల్లిపురం వార్డు యొక్క పాత టి.ఎస్.నెం.653 నుండి 683 ప్రకారం మొత్తం విస్తీర్ణం 1433 1/3 చ॥గ॥లు లేదా 1198.161 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 10.44 చ॥గ॥లు లేదా 8.763 చ॥మీ॥లు భూమి నందు ప్లాట్ నెం. 245ఎ తో ఉన్న **అరుణోదయ కమర్షియల్ కాంప్లెక్స్** రెండవ అంతస్తులోని ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్, అసెస్‌మెంట్ నెం.49999/46, డోర్ నెం.47-11-27/52, షాప్ నెం.52, ప్లింత్ ఏరియా 529 చ॥అ॥లుతో గల షాప్. **హద్దులు : తూర్పు** : శ్రీమతి కె. అన్నపూర్ణ గారి ప్లాట్ నెం.246ఎ, **దక్షిణం** : శ్రీ ఎస్. నాగన్న నాయుడు గారి ప్లాట్ నెం.255ఎ, **పడమర** : శ్రీమతి పి. ఉమాబాల గారి ప్లాట్ నెం.244ఎ, **ఉత్తరం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు : తూర్పు నుండి పడమర** : 86 అ॥లు లేదా 26.21 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం** : 150 అ॥లు లేదా 45.72 మీ॥లు. **షాప్ యొక్క హద్దులు : తూర్పు** : కామన్ బాల్కనీ, **దక్షిణం** : షాప్ నెం.51, **పడమర** : ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : షాప్ నెం.53.

తేది : 03.02.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — బ్యాంక్ ఆఫ్ బరోడా



## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..

### వైసీపీ స్టూడెంట్ వింగ్ ఎచ్చెర్ల అధ్యక్షులు రాజశేఖర్

రణస్థలం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వైసీపీ స్టూడెంట్ వింగ్ ఎచ్చెర్ల అధ్యక్షులు ముద్దాడ రాజశేఖర్ అన్నారు. ఇటీవల ఆయనకు పార్టీ అధిష్టానం వైసీపీ స్టూడెంట్ వింగ్ ఎచ్చెర్ల అధ్యక్షులుగా నియమించింది. ఆయన మాట్లాడుతూ పార్టీ తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి తాను సాయశక్తులు కృషి చేస్తానన్నారు. వైసీపీ పాలనలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది. వైసీపీ పాలనలో మాజీ ముఖ్య మంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేశా రన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల గుండేల్లో చిరస్థాయిగా నిలిచే పాలన అందించారన్నారు.

## ప్రతీఒక్కరూ జీవితభీమాను కలిగి ఉండాలి

### ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ అనంతరావు

రణస్థలం, ఫిబ్రవరి 7ప్రభాతవార్త



ప్రతీఒక్కరూ జీవితభీమాను కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎల్ అనంతరావు సూచించారు. మండలంలోని జీరుపాలేం గ్రామానికి చెందిన అంబటి సీతమ్మ ఇటీవల ప్రమాదవశాస్తు మరణించింది. ఆమె ఏపీజీవీబీ రణస్థలం బ్రాంచ్ నందు జీవితభీమా చెల్లించినందున ఆమె కుటుంబ సభ్యులకు జీవితభీమా సొమ్మును శుక్రవారం రూ.20లక్షల చెక్కును రీజనల్ మేనేజర్ అందజేశారు. ప్రతీ వ్యక్తి జీవితభీమా పొందడం వలన వారి కుటుంబానికి ఎంతో బాసటగా నిలుస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రణస్థలం బ్రాంచ్ మేనేజర్ బి శ్రీనివాసరావు, ఫీల్డ్ ఆఫీసర్ ఎస్ శివ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మండల వైకాపా నూతన అధ్యక్షులుగా 'గండివలస' ఎంపిక



కొత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

వైకాపా అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయం జిల్లాలో పార్టీ మండల అధ్యక్షుల జాబితాను గురువారం విడుదల చేసింది. ఈ మేరకు పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా గండివలస ఆనందరావును నియమించారు. గడిచిన ఐదున్నర ఏళ్లుగా మండలంలో పార్టీ బలోపేతానికి గండివలస ఆనందరావు చేసిన కృషి అందరికీ తెలిసిందే. సౌమ్యుడిగా, అజాతశత్రువుగా మంచి రాజకీయనేతగా పేరొందిన గండివలస ఆనందరావును పార్టీ మండల అధ్యక్షులుగా ఎంపిక చేసిన పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మండలంలోని వైకాపా వర్గాల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. పార్టీ మండల అధ్యక్షులుగా గండివలస ఎంపిక ప్రక్రియలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి చూపించిన చొరవకు మండల పార్టీ నూతన అధ్యక్షులు గండివలస ఆనందరావు మాజీ శాసనసభ్యురాలు రెడ్డి శాంతమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి అన్ని విధాలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని గండివలస అన్నారు. అదే విధంగా పార్టీలో ఉన్న అందరి నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానన్నారు. వైకాపా నేతల, కార్యకర్తల, శ్రేయోభిలాషుల సలహాలు, సూచనలు మేరకు పని చేస్తూ పార్టీ అభివృద్ధికి పాటు పడతానని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.

## కల నెరవేరిన వేళ... కొల్లూరు ఫిరఖాలో ఆనందహేళ

### అంపురం ఘాటి రోడ్డుకు రూ.23 కోట్లు మంజూరు

కంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



అంపురం ఘాటి 11 కిలోమీటర్ల రహదారికి 23 కోట్లు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డులో మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మాదిన రామారావు అధ్యక్షతన పత్రిక సమావేశంలో మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్స రాలు కాలంగా రోడ్డు బాగు కోసం ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చుట్టూ తిరిగి విసిగి వేసారి పోయిన ప్రజలు మన రోడ్డు ఇంతేలే అనుకుంటున్న రోజుల్లో 2024-25 సంవత్సరంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వంనకు కొల్లూరు ఫిరఖా ప్రజల బాధలను తెలుసుకుని నేతల వినతులు మేరకు ఎట్టకేలకు అంపురం-ఘాటి 11 కిలోమీటర్ల డబుల్‌రోడ్డుకు 23 కోట్లు మంజూరు చేసిన విషయం తెలుసుకున్న ప్రజలు ఆనంద ఉత్సవాలతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాల పాటు ఈ రహదారిలో ప్రయాణించాలంటే నరకానికి వెళ్లినట్లేనని పలువురు పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ పార్టీ అధికారంలో రోడ్లన్నీ నరకానికి వెళ్లే రహదారులుగా తయారు చేశారని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రహదారులకు అన్నింటికి మహర్దశ పట్టిందని అన్నారు. అభివృద్ధికి చిరునామా తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వమని చెప్పారు. నిధులు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బిజెపి ఎంపీ పురందేశ్వరిదేవి, జిల్లా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబులకు ధన్యవాదాలు తెలిపారు. బొడ్డ హరిబాబు, పిలక చిన్నబాబు, టీవీ రమణ, పైల సూర్యనారాయణ రెడ్డి, కిషోర్‌పాడి, పూర్ణ బిసాయి, పైల రామారావు, బెల్లుపడ మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, పూనా రవికుమార్ పాల్గొన్నారు

## విటమిన్ బి ప్రయోజనాలపై న్యూరోబియన్ 'సబ్సే బడాబి' క్యాంపెయిన్

టెక్కలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

భారత్‌లో దాదాపు సగం మంది వయోజనులు విటమిన్ బి లోపం లక్షణాలతో బాధ పడుతున్నారని పి అండ్ జీ హెల్త్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మిలింద్ థాటే తెలిపారు. ఇది ప్రధానంగా నాడీ సంబంధిత సమస్య అయిన పెరిఫెరల్ న్యూరోపతీ వల్ల కలుగుతుందన్నారు. ఈ చిన్నచిన్న లక్షణాలు ఎక్కువగా నిర్లక్ష్యం చేయబడతాయని పేర్కొన్నారు. అర్థం కాని స్థాయిలో పెరిగిన విటమిన్ బీ లోపం రోజువారీ జీవితంలో ఇబ్బందులను కలిగించడమే కాకుండా, నడక, ఇతర శారీరక కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. నాడీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో భారతదేశంలో న్యూరోబియోన్ తన సబ్ సె బడాబీ ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు.

## చాంపియన్ షిప్ విజేతల వెల్లడి


ఎచ్చెర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ అయిన లీడ్ గ్రూప్, ఢిల్లీలో జరిగిన ఉత్తేజకరమైన గ్రాండ్ ఫినాలేలో జాతీయ ఛాంపియన్‌షిప్స్ 2024 విజేతలను ప్రకటించింది. భారతదేశం అంతటా వేలాది పాఠశాలల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులను ఆకర్షించే ప్రతిష్టాత్మక జాతీయస్థాయి వేదిక యొక్క ఆరవ ఎడిషన్ అయిన నేషనల్ ఛాంపియన్‌షిప్స్ 2024లో 1.9 లక్షలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం, లీడ్ గ్రూప్ ద్వారా జరిగిన నేషనల్ ఛాంపియన్‌షిప్‌లు విద్యార్థుల అభివృద్ధి కోసం విస్తరించిన దృక్పథాన్ని ప్రవేశపెట్టాయి. కమ్యూనికేషన్, క్రిటికల్ థింకింగ్, సృజనాత్మకత, విశ్వాసం మరియు కోడింగ్ వంటి ఎన్‌సీఎఫ్ సమలేఖనం చేయబడిన 21వ శతాబ్దపు నైపుణ్యాలపై దృష్టి సారించాయి.

## లవ్డ్ బై డివోటీస్ ప్రారంభం

గార, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

బసను గుర్తించడం సులభతరం చేయడానికి మేక్ మై ట్రిప్ 'లవ్డ్ బైడివోటీస్'ను పరిచయం చేసింది. దీనిలో 26 ప్రముఖ ఆధ్యాత్మిక గమ్యస్థానాలలో 450కి పైగా హోటల్స్ హోమ్ స్టేస్ యొక్క కలెక్షన్ ఉందని, ఆధ్యాత్మిక ప్రయాణాల ప్రణాళిక ఊహలను తొలగించి ప్రయాణీకులు సౌకర్యం, సౌకర్యం పొందడానికి తమ నిర్దిష్టమైన అవసరాలను కేటాయించే బసలను కనుగొనేలా ఇది హామీ ఇస్తుందని మేక్‌మై ట్రిప్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ అంకిత్ ఖన్నా తెలిపారు. భారతదేశంలో ఆధ్యాత్మిక ప్రయాణం ఎంతో అభివృద్ధిని చూసిందన్నారు. యాత్రా గమ్యస్థానాలు ఇప్పుడు మేక్‌మై ట్రిప్ వారి మొత్తం గదుల రాత్రి బుకింగ్స్ క్యూ3 ఆర్థిక సంవత్సరం 25లో 10శాతం భాగస్వామ్యం కలిగి ఉన్నాయన్నారు.




మండలంలో బూరగాం, జలంత్రకోట మరియు గోకర్ణపురం గ్రామ సచివాలయాలను ఎంపీడీఓ వి.తిరుమలరావు తనిఖీ చేసి చిన్న, మధ్య తరహా పరిశ్రమల సర్వే, ఎంఎస్‌ఎంఈ మరియు మిస్సింగ్ సిటిజన్స్ సర్వేల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి వీటిని ఈ రోజు డ్రైవ్ మోడ్‌లో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త-కంచిలి)

## మల్లి సీఓఈ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులాహ్వానం

సీతంపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

సీతంపేట మండలం మల్లి సీఓఈ (ప్రతిభ) కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, తూర్పుగోదావరి, కాకినాడ, పశ్చిమగోదావరి, బిఆర్ అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన ఆదిమ గిరిజన తెగ విద్యార్థుల నుంచి ధరఖాస్తులు చేయవల్సిన విద్యార్థులు మార్చి 2 నాటికి ధరఖాస్తులు పెట్టుకోవాలని మార్చి 9న ప్రవేశ పరీక్ష స్థానిక బాలికల గిరిజన రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఈ నెల 12న సీతంపేట మన్యం బంద్

సీతంపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, ఆదివాసీలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న సీతంపేట మన్యంలో బంద్ నిర్వహించడం జరుగుతుందని ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బిడ్డిక శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో గిరిజనులంతా ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది.

## మండల సమాఖ్య కార్యనిర్వాహక కార్యవర్గ సభ్యుల సమావేశం

కంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండల సమాఖ్య నెలవారి షెడ్యూల్ సమావేశం, అలాగే సిబ్బందితో సమీక్ష సమావేశం ఎం.లలిత అధ్యక్షతన మండల సమైఖ్య కార్యనిర్వాహక కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ప్రధానంగా అప్పులకు సంబంధించి సిఐఎఫ్ శ్రీనిధి, ఉన్నతి రుణాలకు సంబంధించి డీసీబీ, గ్రామ సంఘాలలో జరుగుతున్న నెలవారీగా సమావేశాల మాస నివేదికలు, జమ చెల్లింపులు వివరాలతో చర్చించడం జరిగింది. చాలా గ్రామ సంఘాలలో శ్రీనిధి అప్పుల రికవరీ సక్రమంగా లేవని సంఘాలపై నోటీసులు ఇచ్చి రికవరీ చేయమని కమిటీకి ఆదేశించడం జరిగింది. గ్రామ సంఘాల బలోపేతం కావాలంటే గతంలో తీసుకున్న రుణాలు సక్రమంగా అసలు వడ్డీ చెల్లింపు జరగాలి, ఆదాయం పెరగాలి. సిబ్బంది రోజువారీ మొబైల్ బుక్ కీపింగ్, లావాదేవీలు సక్రమంగా జరిపి సంఘాలన్నీ ఏ గ్రేడ్‌లో ఉండే విధంగా పని చేయాలి. ఏ గ్రేడ్‌లో లేని సంఘాలు గ్రామ సంఘాల సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. చాలా మంది విఓఏలు ప్రాజెక్ట్ నిబంధనలు పాటించకుండా సమావేశాలకు గైర్హాజరు కావడం, గ్రామ సంఘ సమావేశాలు షెడ్యూలు ప్రకారం సభ్యులు హాజరయ్యే విధంగా చూడకపోవడం, చేయాల్సిన ఆన్‌లైన్ వర్క్ సక్రమంగా చేయపోవడం వల్ల మండల ప్రగతి కుంటు పడుతుంది కాబట్టి అలాంటి వారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవడానికి ఆదేశించడమైనది. ఈ సమావేశంలో గ్రామ సంఘాల అధ్యక్షులు, వీఓఏలు, సిబ్బందితో పాఉ ఎస్.ప్రసాదరావు ఏపీఎం, సీసీలు సిహెచ్.రాణి, పాపారావు, ప్రమీల, ధనలక్ష్మి, అకౌంటెంట్ స్వప్న పాల్గొన్నారు.

## పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తా

### వైకాపా మండల పార్టీ అధ్యక్షుడుగా హేమసుందరరాజు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులందరి సహకారంతో వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేసి మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తానని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కాళింగ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పజెప్పిన వైకాపా పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేడాడ తిలక్‌లకు ఎప్పటికి రుణపడి ఉంటానని వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా పార్టీ అధ్యక్షుడుగా రాజు నియామకం పట్ల ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావు, టెక్కలి నియోజకవర్గ నాయకులు పేడాడ వెంకటరావు, సింగుపురం వినోద్, నూక సత్యరాజు, బొడ్డు అప్పన్న, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## వెట్టిచాకిరి చేయించిన వారిపై కఠిన చర్యలు




### మండల జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఎవరైనా వెట్టి చాకిరి చేయిస్తూ అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బీఎంఆర్. ప్రసన్నలత అన్నారు. వెట్టి చాకిరి నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక సత్యనారాయణ నగర్‌లో మండల న్యాయసేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెట్టిచాకిరి అనేది భూస్వామ్య వ్యవస్థ పరిపాలన జరిగే కాలంలో పేదరికం కారణంగా ఉండేదని, తదుపరి ఇది బాగా తగ్గినప్పటికీ ఇప్పటికీ కొన్ని మారుమూల ప్రాంతాల్లో పేదరికం లేదా ఇతర కారణాల వల్ల కూడా ఇది జరుగుతుండడం బాధాకరమన్నారు. కుటుంబ వ్యవస్థ సక్రమంగా ఉన్నప్పుడు ఇటువంటి అమానుష చర్యలు జరగవని, ప్రతి ఒక్కరు కూడా చట్టాలపై అవగాహన కలిగి ఉండడం వల్ల ఇటువంటి అమానుష చర్యలు జరగకుండా చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. బాలబాలికలలోనే కాకుండా మహిళలు అదే విధంగా ఆర్థిక వనరులు లేని వారికి ఏవో ఆశలు చూపించి లేదా వారి మీద ఒత్తిడి తీసుకువచ్చి ఇటువంటి పనులు చేయించుకోవడం అమానుష చర్యలని, ఎవరు చేసిన పని తగ్గ వేతనాన్ని వెంట వెంటనే అందజేయాలని వెట్టి చాకిరి చేయించడం నేరమని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పల్లి వాసుదేవరావు, ధర్మారావు, అప్పలనాయుడు, జీవన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కిలో చింతపండు జీసీసీ రూ.36లకు కొనుగోలు

సీతంపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

గిరజనులు సేకరిస్తున్న చింత పండును కిలో 36 రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిసిసి మేనేజర్ దాసరి కృష్ణ శుక్రవారం తెలిపారు. గతంలో కిలో చింతపండు రూ.32.40 పైసలకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మద్దతు ధర పెంపొందించడం జరిగిందన్నారు. చింతపండు అమ్మవల్సిన ఆదివాసీలు సంబంధిత డిఆర్డిపోలు వారపు సంతల్లో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే వారపు సంతల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది పెద్దఎత్తున చింతపండును కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి సేల్స్‌మేన్‌లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## దశమంతపురంలోనే పాఠశాలను కొనసాగించండి

### ఉన్నతాధికారులకు విన్నవించిన దుశుమంతపురం గ్రామ ప్రజలు

వీరఘట్టం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండలంలోని దుశుమంతపురం గ్రామంలో కొనసాగుతున్న యూపీ స్కూల్‌ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ శుక్రవారం పార్వతీపురంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులకు గ్రామ ప్రజలు కలిసి విన్నవించారు. తమ గ్రామంలో ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రస్తుతం పాఠశాల కొనసాగుతుందని అయితే తాజా ప్రభుత్వ నిబంధనలతో తమ గ్రామంలోని పాఠశాలను ఒకటి నుంచి 5వ తరగతి వరకు కొనసాగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, ఇలా అయితే తమ పిల్లలకు ఇబ్బందులు తప్పవని వారు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. 6, 7, 8 తరగతులు ఎత్తివేస్తే సుదూర ప్రాంతాల్లో ఉన్న సంత నర్సిపురం హైస్కూల్‌కు లేదా వీరఘట్టం హైస్కూల్‌కు వెళ్లవల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2023లో శతాబ్ది ఉత్సవాలు కూడా నిర్వహించడం జరిగిందని వారు చెబుతూ, వర్షాకాలం వచ్చిందంటే ఒట్టిగడ్డ పొంగి రాకపోకలకు ఇబ్బందులు ఉంటాయని వారు అధికారులు దృష్టికి తీసుకు వచ్చారు. యధావిధిగా తమ గ్రామంలోనే ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు పాఠశాలను కొనసాగేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఉపసర్పంచ్ ఆలుబిల్లి కుమారస్వామి గ్రామ ప్రజలు ఉన్నతాధికారులను కోరారు.



సోంపేటకు చెందిన మల్లా వెంకటరమణ, మల్లా భాస్కరరావు, మల్లా రమాకాంత్, మల్లా ధర్మకుమార్‌లు శ్రీశ్రీశ్రీ కంచమ్మతల్లి దేవస్థానం అమ్మవారి జడపాలి నిమిత్తం ఒక తులం బంగారం మరియు దేవస్థానం అభివృద్ధి కొరకు రూ.11,000లు విరాళంగా అందజేశారు. (ప్రభాతవార్త-కంచిలి)

# శ్రీకాకుళం వార్త



## మంత్రి చొరవతో మర్రిపాడులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మర్రిపాడు గ్రామపంచాయతీలో మర్రిపాడు, చిన్నమర్రిపాడు గ్రామాల్లో విద్యుత్ లోఓల్టేజ్ సమస్యతో గత కొన్నేళ్లుగా తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్నీ సర్పంచ్ అట్టాడ కల్పనా రాంప్రసాద్ రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టిలో లోఓల్టేజ్ సమస్యను పెట్టారు. దీనిపై మంత్రి వెంటనే స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు విద్యుత్ అధికారులపై రెండు గ్రామాల్లో కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేశారు. మంత్రి చొరవతో మర్రిపాడు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తొలగిపోవడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కాగా సర్పంచ్ ప్రతినిధి రాంప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు.

## ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై ఈ.శ్రీనివాసరావు అన్నారు. తులసిగాం, ధర్మపురం గ్రామాల్లో గ్రామస్తులను చైతన్యపర్చి జంక్షన్‌లలో మూడేసి చొప్పున సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇటీవల జరుగుతున్న వరుస దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటినేరాలు నియంత్రించేందుకు సీసీ కెమెరాలు ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాల్సిందిగా కోరారు.

## పారిశుద్ధ్యం మెరుగునకు కృషి చేయండి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



వార్డుల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు కృషి చేయాలని పురుషోత్తపురం అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జుహిత అన్నారు. హెల్త్ సెంటర్‌లో పురుషోత్తపురం 1, 2 వార్డుల పరిధిలో అవగాహన సమావేశం నిర్వహించారు. హెల్త్ సెంటర్ అభివృద్ధికి తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. పట్టణ ఆరోగ్య పారిశుద్ధ్య మరియు పోషకాహార కమిటీ విధులు, బాధ్యతలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుగ్గ ప్రేమ్‌కుమార్, కౌన్సిలర్ ప్రతినిధి చాట్ల తిరుపతి, సుగ్గ గుణవతి, కేశవ, మాధవరావు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ ఎం.చిన్నంనాయుడు కోరారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి 5వ వార్డు కంద్రవీధిలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ నియంత్రణ, వినియోగం వల్ల కలిగే అనర్థాలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, మైనర్లుకు డ్రైవింగ్ ఇస్తే జరిగే ప్రమాదాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ హెచ్‌సి తెలుకల రామారావు పాల్గొన్నారు.

## యువత సహాయంతో విశ్రాంతి షెడ్ నిర్మాణం

ఆముదాలవలస, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండలంలోని కొర్లకోట గ్రామంలో యువత ఆధ్వర్యంలో సొంత డబ్బులు వెచ్చింది గ్రామస్తులు విశ్రాంతి తీసుకునేందుకు పాత కాలనీ సమీపంలో షెడ్ నిర్మాణం చేపట్టారు. గ్రామస్తులు మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో కూర్చునేందుకు వీలుగా నిర్మాణం చేపట్టారు. పెద్దల ప్రోత్సాహంతో యువకులు చందాలు వేసుకుని లక్ష రూపాయలు పోగు చేసి నిర్మాణం చేపట్టారు. పండుగలు పర్వదినాల్లో అంతా ఒక చోట కూర్చుని మాట్లాడేందుకు వీలుగా ఈ నిర్మాణం చేపట్టినట్లు యువకులు తెలిపారు. పి.రామ్మోహన్‌నాయుడు, చింతాడ వెంకటరమణ, గోవిందరావు, డి.సీతారాంతో పాటు యువత అంతా ఐక్యంగా యువత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విశ్రాంతి షెడ్డును రథసప్తమి సందర్భంగా గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రారంభించారు.

## వాట్సాప్‌లోనే ఇంటర్మీడియెట్ హాల్ టిక్కెట్లు

### -నేటి నుంచే డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం



పాలకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఇకపై ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థులు హాల్ టిక్కెట్లను వాట్సాప్‌లో పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇంటర్మీడియెట్ పరీక్షల హాల్‌టిక్కెట్లను వాట్సాప్ గవర్నెన్స్‌లో అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థులు వాట్సాప్ ద్వారా నేటి నుంచి హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని సూచించింది. ఫీజులు చెల్లించలేదని ప్రైవేటు కాలేజీలు హాల్‌టిక్కెట్లు ఆపేయడం వంటి ఘటనలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇప్పటికే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం 161 సేవలను అందిస్తోంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి 10లోలకు పైగా విద్యార్థులు ఉన్నారు. వాట్సాప్ నెంబరు 9552300009 ద్వారా వారంతా హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. త్వరలో పదో తరగతి విద్యార్థులకూ ఇలాంటి అవకాశం కల్పించాలని విద్యాశాఖ భావిస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన 9552300009 నెంబర్‌కు హాయ్ అని వాట్సాప్‌లో మెసేజ్ చేయగానే సేవను ఎంచుకోండి అంటూ ఒక ఆప్షన్ వస్తోంది. దానిపై క్లిక్ చేస్తే అక్కడ కొన్ని సేవలు కనిపిస్తాయి. అందులో విద్య సేవలపై క్లిక్ చేయాలి, అందులో పరీక్ష మాల్ టికెట్ డౌన్‌లోడ్‌పై క్లిక్ చేయగానే ఇంటర్మీడియెట్ పరీక్షల హాల్ టిక్కెట్ డౌన్‌లోడ్ చేసుకోండి అనే ఆప్షన్ ఉంటుంది. దానిపై క్లిక్ చేసి మీ రోల్ నెంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేస్తే హాల్ టికెట్ మీ ఫోన్‌లోనే ఎంతో సింపుల్‌గా డౌన్‌లోడ్ అవుతుంది. ఏపీలో ఇంటర్మీడియెట్ పరీక్షలు మార్చి 1నుంచి జరగనున్నాయి. మార్చి 1 నుంచి 19వ తేదీ వరకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు, మార్చి 3 నుంచి 20వ తేదీ వరకు సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి.

## దాతలు, సిబ్బంది విరాళాలతో విద్యార్థులకు స్టడీ కుర్చీలు, ప్లాంక్‌లు

కొత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధన కోసం దాతల నుంచి సేకరించిన నిధులతో విద్యార్థుల సౌకర్యార్థం స్టడీ కుర్చీలు, ప్లాంక్‌లు సమకూర్చారు. శుక్రవారం మండలంలోని మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల స్టడీ అవర్ కోసం పాఠశాల సిబ్బందితో పాటు పలువురు దాతలు అందించిన ఆర్థిక సాయంతో కొనుగోలు చేసిన స్టడీ కుర్చీలు, ప్లాంక్‌లను పాఠశాల హెచ్‌ఎం డి.లక్ష్మీనరసింహం, మెట్టూరు గ్రామ సర్పంచ్ మొజ్జాడ రుక్మిణి, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ జామి భానుమూర్తి, ఉపఛైర్మన్ జి.లక్ష్మి మరియు గ్రామపెద్దలు సమక్షంలో పంపిణీ జరిగింది. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 129 మంది విద్యార్థుల కోసం దాతల నుంచి సేకరించిన నిధులతో సమకూర్చిన స్టడీ కుర్చీలు, ప్లాంక్‌లు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో రానున్న 30 రోజులు చాలా కీలకమని, కనుక విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని వారంతా ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా విరాళాలు ఇచ్చిన వారిలో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ జామి భానుమూర్తి, మొజ్జాడ చక్రపాణి, బూర్లె శ్రీనివాసరావు, బర్రి యతిరాజు, గరుకు యతిరాజు, జె జనార్ధనరావు, ఏ.దశరథరావు, బి.పాపారావు, బి.సంజీవరావు, జి.గోపాలకృష్ణ, పప్పు రాము బ్రదర్స్, బిల్లింగి కృష్ణారావు, పాఠశాల సిబ్బంది ఉన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం డి.లక్ష్మీనరసింహం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారానికి కృషి



రామభద్రపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలం గ్రామ పంచాయతీల కార్యదర్శి సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పువ్వుల పార్థసారథి తెలిపారు సోమవారం మండల కేంద్రంలో సోమవారం పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. ఇఓపిఆర్డి వెంకటరమణ ఎన్నికల అధికారిగా నిర్వహించారు ఈ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పార్థసారథి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. అధ్యక్షులు పార్థసారథి ఉపాధ్యక్షులుగా పొట్ల బంగార్రాజు ఉప్పాడ శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా బోడ్డూరు శ్రీనివాసరావు కోశాధికారిగా సరస్వతి సహాయ కార్యదర్శిగా ప్రతివాడు లక్ష్మణ కార్యవర్గ సభ్యులు అడపా ఈశ్వరరావు సతీష్ గోపాల్ జోగాదిశంకర్ అరుణ ఎన్ వైకుంఠ రావు సన్యాసమ్మ ఎన్నుకున్నారు.

## ఆప్కాస్‌ను రద్దు చేయడాం దారుణం : జేఏసీ చైర్మన్



సాలూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ప్రభుత్వ శాఖలు, వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న అవుట్ సోర్స్ ఉద్యోగాలను ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా భర్తీ చేయాలని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయాన్ని వ్యతిరేకి స్తున్నామని రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఎ.వి. నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నియామకాలు జరిపితే, పారదర్శకత లోపించి నిజమైన మెరిట్ ఉన్న అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని అలాగే రాజకీయ ఇతర అనైతిక ప్రభావం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు అన్యాయం చేయడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రభుత్వమే నేరుగా నియామక ప్రక్రియ నిర్వహించి ఉద్యోగాలను నియ మించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ విధానాన్ని వ్యతిరేకించి పోరాటం చేస్తామని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్ర జేఏసీ కో-చైర్మన్ బి.కాంతారావు, ఎన్వై నాయుడు పాల్గొన్నారు.

## మన్యం బంద్‌కు సహకరించండి.. కోరిన జేఏసీ నాయకులు

కురుపాం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టంపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తలపెట్టిన మన్యం బందును ఆర్టీసీ శాఖ మన్యానికి బస్సు నడపకుండా సహకరించాలని ఆదివాసి జేఏసీ నాయకులు ఆర్టీసీ అధికారులకు కోరినట్లు శుక్రవారం తెలిపారు. ఈనెల 12న చేపట్టిన మన్యం బంద్ కు సహకరించాలని ఆర్టీసీ డిపిటివో, డిఎంలను ఆదివాసి జేఏసీ నాయకులు కోరారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విశాఖపట్నం ఓ కార్యక్రమంలో 1/70 చట్టాన్ని సవరణ చేయాలని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసిఅఖిల పక్ష ప్రజా సంఘాలు బంధును చేపడుతున్నట్లు తెలిపారు. మన్యం బందుకు సహకరించి మన్యం ప్రాంతానికి నడిపే బస్సులను ఆరోజు నిలిపివేయాలని పార్వతీపురం ఆర్టీసీ డిపిటిఓ, మేనేజర్ లకు వినతి పత్రం అందించినట్లు ఆదివాసి జేఏసీ నాయకులు దుక్క సీతారాం, ఇంటికుప్పల రామకృష్ణ, ఆరిక చంద్రశేఖర్, జట్ల బంగారు రాజు పేర్కొన్నారు.

## ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### ప్రమాద రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి




గరివిడి, ఫిబ్రవరి,7 ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విజయనగరం మోటారు వెహికిల్ ఇన్స్ పెక్టర్ కె. రవి శంకర్ ప్రసాద్ అన్నారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయ ప్రసాద్ అధ్యక్షతన జాతీయ రహదారి భద్రత పై అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న రవి శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ అధిక వేగం,మధ్య సేవనం తో డ్రైవింగ్, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, వాహనాలు కండిషన్‌లో లేకపోవడం, నిద్ర లేమితో వాహనాలు నడపడం వంటి కారణాలతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. 80 శాతం ప్రమాదాలు మానవ తప్పిదాలు వలన జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి ప్రాణాలు కాపాడు కోవాలని ఆయన సూచించారు. ప్రమాద రహిత ప్రాంతాలు గా తీర్చి దిద్దేబాధ్యత వాహన చోదకులు దే నని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తో ప్లకార్డులు ప్రదర్శన అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు సమాజంలో ప్రతి ఒక్కరు ని ట్రాఫిక్ నిబంధనలు పై చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ,పరిపాలన అధికారి జి అనీల్ కుమార్, ఎన్. ఎస్.ఎస్. సమన్వయ కర్త ఆర్.శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ఒక వ్యక్తి మృతి ..

గజపతినగరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఆర్టీసీ పల్లెవెలుగు బస్సులో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, అనారోగ్యంతో బాధపడుతున్న మెంటాడ మండలం పెదమేడపల్లికి చెందిన మార్పిన రామారావు (57) ను కుటుంబ సభ్యులు వైజాగ్ తీసుకువెళ్లే క్రమంలో పెదమేడపల్లి గ్రామంలో జక్కువ నుంచి విజయనగరం వెళ్తున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు ఎక్కారు. ఈ ప్రయాణ క్రమంలో మండలంలోని మదుపాడ గ్రామ సమీపానికి వచ్చేసరికి రామారావు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గమనించారు. దీంతో ఆర్టీసీ సిబ్బంది రామారావు మృతదేహాన్ని బస్సులో నుంచి బయటికి తీశారు. రామారావు మృతదేహాన్ని వాహనంలో తమ స్వగ్రామం కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు.




## మన్యం బంధును సహకరించండి.. కోరిన జేఏసీ నాయకులు



కురుపాం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టంపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తలపెట్టిన మన్యం బందును ఆర్టీసీ శాఖ మన్యానికి బస్సు నడపకుండా సహకరించాలని ఆదివాసి జేఏసీ నాయకులు ఆర్టీసీ అధికారులకు కోరినట్లు శుక్రవారం తెలిపారు. ఈనెల 12న చేపట్టిన మన్యం బంద్ కు సహకరించాలని ఆర్టీసీ డిపిటివో, డిఎంలను ఆదివాసి జేఏసీ నాయకులు కోరారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విశాఖపట్నం ఓ కార్యక్రమంలో 1/70 చట్టాన్ని సవరణ చేయాలని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసిఅఖిల పక్ష ప్రజా సంఘాలు బంధును చేపడుతున్నట్లు తెలిపారు. మన్యం బందుకు సహకరించి మన్యం ప్రాంతానికి నడిపే బస్సులను ఆరోజు నిలిపివేయాలని పార్వతీపురం ఆర్టీసీ డిపిటిఓ, మేనేజర్ లకు వినతి పత్రం అందించినట్లు ఆదివాసి జేఏసీ నాయకులు దుక్క సీతారాం, ఇంటికుప్పల రామకృష్ణ, ఆరిక చంద్రశేఖర్, జట్ల బంగారు రాజు పేర్కొన్నారు.

## నా బాధ్యతను మరింత పెంచింది : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



గజపతినగరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ప్రభుత్వ ఫైళ్ల పరిష్కారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ర్యాంకులలో తనకు మూడో ర్యాంక్ దక్కడం ఎంతో ఆనందంగా ఉందని, ఇది తన బాధ్యతను మరింత పెంచిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా, ఎన్నారై వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సత్కరించి, అభినందనలతో ముంచేత్తారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఈ ర్యాంకు దక్కడం వెనుక నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు ఆశీర్వచనాలు, కృషి ఉందన్నారు. ఇది ఉత్తరాంధ్ర, ముఖ్యంగా విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గ ప్రజానీకానికి దక్కిన గౌరవంగా అభివర్ణించారు. ఉన్నత విద్యావంతుడైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వేగవంతంగా నిర్ణయాలు తీసుకొని, త్వరితగతిన ఫైళ్ళ పరిష్కారం చేయడం పట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సమర్థుడైన మంత్రి శ్రీనివాస్ నాయకత్వంలో గజపతినగరం నియోజకవర్గం మరింత అభివృద్ధి పదంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపిలోకి చేరికలు.... దత్తిరాజేరు మండలం వంగర గ్రామ సర్పంచ్ దత్తి నారాయణ అప్పలనాయుడు తోపాటు ఆ గ్రామానికి చెందిన పలు కుటుంబాలు వైకాపా పార్టీని వీడి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమక్షంలో శుక్రవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వీరందరికీ పార్టీ కండువాలు కప్పి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పివివి గోపాలరాజు, మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, కోరాడ కృష్ణ, ఈశ్వరరావు, వైకుంఠం ప్రదీప్ కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలి..

### ఈఎన్‌సి శ్రీనివాస్



కురుపాం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలని ఈఎన్‌సిఎస్ శ్రీనివాస్ ఆదేశించారు. మండలం లోని గొటివాడ పంచాయతీ భోరిలో అరవై లక్షల రూపాయలతో నిర్మాతమౌతున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణంను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనులు పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే సాకిగూడ, కోసింగూడ, కొత్త గూడ, దెప్పి గూడలలో మంజూరైన భవనాలను కూడా ప్రారంభించాలని సూచించారు. అనంతరం కురుపాం ఏకలవ్య పాఠశాలను పరిశీలించారు. ఈఈ మణిరాజు, డిఈఈ చాణక్య, ఇంజనీరింగ్ సిబ్బంది దుర్గా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కళారంగాన్ని ప్రోత్సహించాలి : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

కళా రంగాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని శాసన సభ్యులు కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు కలల పట్ల అభిలాషను పెంపొందించే విధంగా తెలియజేయాలన్నారు. కనుమరుగవు తున్న నాటిక నాటకాలను అన్ని వర్గాల వారికి వివరించి కళలను ప్రోత్సహించాలన్నారు. గత పాలకులు కళారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేశారని ఆవేదన చెందారు. రెండు రాష్ట్రాల్లో ఈ నాటిక పోటీలను ఏర్పాటు చేసి సాహసోపేత నిర్ణయాన్ని తీసుకున్న రంగస్థలం కళాకారుల సంఘాన్ని అభినందించారు. ముందుగా కళా రంగ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కొత్త పరిమళం నాటికను ప్రదర్శించారు. ఆముదాలవలసలో బాపూజీ కళామందిర్ తరహాలో ఆడిటోరియం ఏర్పాటు చేయాలని రంగస్థలం కళాకారులు కోరారు. భవిష్యత్ తరాలకు కళారంగాన్ని అందించాలన్న ఉద్దేశంతో ఆడిటోరియం ఏర్పాటు చేయాలని అన్నారు. రంగస్థల కార్యవర్గం అద్యక్షుడు తమ్మినేని విద్యాసాగర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు,సనపల అన్నాజీ రావు, తమ్మినేని చంద్రశేఖర్, పేడాడ రామ మోహన్ రావు, తమ్మినేని శ్రీరామ్మూర్తి, పాత్రుని పాపారావు, ఎస్వీఎస్ మాస్టర్ ప్రతాప్, పలువురు కళాకారులని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలాజీ ప్రసాద్, న్యాయ నిర్మితలుగా పేడాడ పరమేశ్వరరావు, ఎన్టీఆర్ కళాపరిషత్ ఒంగోలు అన్నమనేని ప్రసాదరావు, ఎల్ రుద్ర మూర్తి భిలాయ్ ఛత్తీస్గడ్, పలువురు కళాకారులు అభిమానులు ఉన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## ఉత్తరాంధ్ర ప్రజల దైవం..పైడిమాంబ



విజయనగరం, 7 ఫిబ్రవరి, ప్రభాతవార్త

పైడిమాంబ లేదా పైడితల్లి ఉత్తరాంధ్ర ప్రజల దైవం, పూసపాటి రాజుల ఇలవేల్పు. అమ్మవారి దేవాలయం మూడు లాంతర్లు కూడలి వద్ద నిర్మించారు. అమ్మవారి ఉత్సవాలు 1758లో ప్రారంభమై 250 సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగుతున్నాయి. సా.శ.1757 ధాత నామ సంవత్సరం విజయదశమి వెళ్ళిన మంగళవారం నాడు విజయనగరం పెద్ద చెరువులోంచి అమ్మవారి విగ్రహాన్ని పతివాడ అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తి పైకి తీశారు. ఆయనే అమ్మవారికి తొలి పూజారి అయ్యాడు. అప్పటినుండి ఇప్పటివరకు ఆ కుటుంబానికి చెందినవారే వంశపారంపర్యంగా పూజారులుగా ఉంటున్నారు. ప్రస్తుత పూజారి బంటుపల్లి బైరాగి నాయుడు ఆరో తరంవాడు. ఈ పూజారే సిరిమానోత్సవంలో సిరిమాను అధిరోహించి భక్తుల్ని ఆసీర్వదిస్తాడు.

### అమ్మవారి ఆత్మకథ

చారిత్రాత్మకంగా ఈమె పెద విజయరామరాజు చెల్లెలు. పసిప్రాయం నుండి అధ్యాత్మిక భావాలతో దేవీ ఉపాసన చేసేది. అన్న పొరుగు రాజ్యమైన బొబ్బిలిపై యుద్ధ సన్నాహాలు చేయడం ఆమెను కలతపెట్టింది. బుస్సీ కుట్రకు లొంగిపోయిన విజయరామరాజు చెల్లెలి యుద్ధ నివారణ ప్రయత్నాల్ని లెక్కచేయలేదు. 1757లో బొబ్బిలిపై యుద్ధం ప్రకటించాడు. వెలమ వీరులు తమ పౌరుష ప్రతాపాల్ని ఫణంగా పెట్టి విజయమో వీర స్వర్గమో అన్నట్లు పోరాడారు. కానీ విజయం విజయరామరాజునే వరించింది. ఆ రోజు రాత్రి దేవి కలలో కనిపించి అన్న ప్రాణాలకు వచ్చే ప్రమాదాన్ని ముందే హెచ్చరించింది. ఉపవాసదీక్షలో ఉన్న ఆమె పతివాడ అప్పలనాయుడు, మరికొందరు అనుచరుల్ని వెంటబెట్టుకొని బొబ్బిలి బయలుదేరింది. కొద్ది దూరం వెళ్ళగానే ఆమె అపస్మారక స్థితిలోకి జారుకుంది. తన ప్రతిమ పెద్దచెరువు పశ్చిమ భాగంలో లభిస్తుందని, దాన్ని ప్రతిష్ఠించి, నిత్యం పూజలు, ఉత్సవాలు చేయమని చెప్పి ఆమె దేవిలో ఐక్యమయ్యింది.

### సిరిమానోత్సవం ప్రధాన ఘట్టం దృశ్య చిత్రం

అమ్మవారి జాతర సందర్భంగా సిరిమానోత్సవానికి చాలా ప్రాముఖ్యముంది. సిరిమాను అనేది భక్తి పూర్వకంగా జరుపుకునే ఒక ఉత్సవం. ఒక పొడుగాటి గడ చివర ఒక పీఠాన్ని తగిలించి ఆ కుర్చీలో పూజారి కూర్చొని గుడికి ప్రదక్షిణ చెయ్యడం ఈ ఉత్సవంలోని ప్రధాన భాగం. అమ్మవారి జాతరలో సిరిమాను సంబరం కీలకమైన ఘట్టం. సిరిమానోత్సవం ఆద్యంతం వీనుల విందుగా సాగుతుంది. ఈ సిరిమాను ఉత్సవానికి అసంఖ్యాకమైన భక్తులు వస్తుంటారు. ప్రతి సంవత్సరం ఇక్కడికి వచ్చే భక్తుల సంఖ్య వేలల్లో పెరుగుతోంది. పేరుకి గ్రామ దేవతే అయినా ఆ తల్లి కీర్తి మండలాలు, పట్టణాలు జిల్లాలు దాటి విశ్వవ్యాప్తమైంది. విజయనగరం, పైడితల్లి మహిమ గురించి ఎక్కడెక్కడ వాళ్లో తెలుసుకుని మరీ సిరిమాను సంబరం రోజున వ్యయప్రయాసల కోర్చి మరీ వస్తుంటుంటారు. ఆశేషమైన భక్తులను విశేషంగా ఆకట్టుకునే సిరిమాను ఉత్సవంలో మొదటి నుంచి చివరి వరకూ అన్నీ రసవత్తరమైన సన్నివేశాలే. సిరిమాను రథం ఊరేగింపులో ఎనిమిది ప్రధానమైన అంశాలుంటాయి. అన్నింటిలో కీలకమైందీ, విశేషమైందీ సిరిమాను సంబరం, సిరిమాను ఉపరితలంపై బిగించే ఇరుసు, దానిపై ప్రధాన పూజారి ఆసనం, అతని చేతిలో విసనకర్ర ప్రత్యేక ఆకర్షణలు, సిరిమాను తిరుగుతున్నంత సేపూ భక్తులు అరటిపళ్లు విసరడం ఆనవాయితీగా వస్తోంది. 33 మూరలు ఉండే సిరిమాను కోసం అంతటి మాను లభించడమే విశేషం. తల్లి మహిమను అదే పెద్ద తార్కాణం చూడముచ్చటగా, అత్యంత శోభాయమానంగా సువర్ణ వర్ణంతో కళకళలాడే సిరిమాను ప్రధాన ఆకర్షణ అయితే సిరిమాను ముందు సాగే బెస్తవారి వల, పాలధార, తెల్ల ఏనుగు, అంజలి రథం చేసేందుకు జనం ఎగబడుతుంటారు.

### బెస్తవారి వల

పైడితల్లి అమ్మ చరిత్రలో జాలర్లకు విశేషమైన స్థానం ఉంది. లోక పావని, కలియుగంలో ప్రత్యక్ష దైవంగా అలరారుతున్న పైడితల్లి దర్శన భాగ్యాన్ని మనకు కలిగించడంలో జాలర్లకు కీలక పాత్రం పోషంచారు. రెండున్నర శతాబ్దాలకు మునుపు అమ్మతల్లి పెద్ద చెరువు గర్భంలో నిక్షిప్తమై ఉన్నప్పుడు ఆ తల్లి మూల విరాట్టును బయటకు తీయడంలో స్థానిక యూత వీధికి చెందిన జాలర్ల కృషి అమోఘం. అమ్మను మొదటిసారి చూసే భాగ్యం బెస్తవారికే దక్కింది. అమ్మవారి సేవపూర్వ జన్మసుకృతంగా భావించిన జాలర్లు ప్రధాన పూజారి అప్పలనాయుడిని ఒక కోరిక అడిగారని చరిత్ర చెబుతోంది. ప్రతీ ఏటా జరిగే సిరిమాను సంబరంలో అమ్మవారి సిరిమానుశ్రీన ముందు తమకు చోటు కల్పించాలనే జాలర్ల కోరికను అప్పలనాయుడు మన్నించాడు. ఈ కారణంగానే ఆనాటి నుంచి సిరిమాను సంబరంలో బెస్తవారి వలతో జాలర్లు ఉండటం ఆనవాయితీగా వస్తోంది.

### పాలధార

జాలరి వల వెనుక ఈటెలతో వచ్చే జనం సాధారణ జనం కాదు. వీరిని పూర్వీకులు మహాశక్తి స్వరూపులుగా పరిగణించారు. పాలధారంగా పిలిచే ఈ జనధార అమ్మవారి సైనిక శక్తిగా ప్రతిరూపంగా చెబుతుంటారు. వీరి చరిత్ర కూడా ఘనమైనదే. పూర్వం కోట వెనుక అడవిలో నివసించే ఆటవికులు కోటరక్షణగా ఉండేవారని కథనం. వారికి గుర్తుగానే సిరిమాను ఉత్సవంలో ఈటెలు ధరించి డప్పులు వాయిస్తూ సిరిమాను ఊరేగింపులో పాల్గొంటారు. వీరిని అమ్మవారి శక్తికి ప్రతిరూపాలుగా భక్తులు విశ్వసిస్తారు.

### తెల్ల ఏనుగు

సిరిమాను జాతరలో తెల్ల ఏనుగు మరో విశిష్టమైన ఆకర్షణ, గజపతులు వారి ప్రాభవాన్ని ప్రతిబింబించే విధంగా పట్టపుటేనుగును అమ్మవారి సిరిమాను సంబరంలో ఉంచేవారు. అయితే కాలక్రమేణా సంస్థానాలు, రాజ్యలు పోవడంతో 1956వ సంవత్సరం నుంచి పట్టపుటేనుగును ప్రతిబింబించే విధంగా ఏనుగు ఆకారంలో ఒక బండిని రూపొందించి సిరిమాను ముందు నడిపిస్తున్నారు. ఈ బండి మీద ఏడుగురు స్త్రీ వేషధారులు, ఒక పురుషుడు ఉంటారు. ఈ ఏడుగురు స్త్రీలు పైడితల్లి అక్కచెల్లెళు కాగా పరుషుడు అమ్మవారి ఏకైక సోదరుడు పోతురాజుగా చెబుతుంటారు. అపురూప దేవతలందర్నీ ఒకే వేదికపై మనకు సాక్షాత్కరింపే చేసే ఆ ఏనుగు నిజంగా ఐరావతమే.

### అంజలి రథం



సిరిమాను సంబరంలో చివరిదైన చిత్రమైన అంశం అంజలి రథం. అమ్మవారి వైభోగానికి ఈ అంజలి రథం ప్రత్యేక నిదర్శనం. ఏలికా, పరిచారికమధ్య, అనుబంధానికి ఈ అంజలి రథం ప్రతీకగా నిలుస్తుంది. అంజలి రథంపై ఉండే ఐదుగురు స్త్రీలు అమ్మవారిని సేవించి ధరించిన పరిచారికలు. నాడు తల్లిపై వాళ్ళు చూపించిన భక్తి ప్రవక్తులను నేటికీ గుర్తుకు తెచ్చేలా అంజలి రథంపై స్త్రీ వేషదారులు సిరిమాను ముందు అంజలి ఘటించి కనిపిస్తారు. తరతరాల సేవా నిరతికి భక్తి విశ్వాసాలకు మారుపేరే అంజలి రథం. బెస్తవారి వల, పాల ధార, తెల్ల ఏనుగు, అంజలి రథం ముందు నడవగా వేషదారులు భక్తి పారవశ్యంతో కదంతొక్కి పరిగెడుతుండగా లక్షలాది మంది భక్తులు అమ్మవారి వైభవాన్ని తనివితీరా చూసి భక్తి భావంతో మమేకమవుతుంటారు. అమ్మవారు తన గుడి నుంచి బయటకు వచ్చి ముక్తమనోహరంగా అలంకరించిన సిరిమానుపై పూజారి వేశంలో ఆశీనులై ఊరేగుతారు. ఈ సిరిమానే నిదర్శనం సిరిమాను కోసం 33 మూరలు ఉండే వృక్షాన్ని కనిపెట్టడం సామాన్యులకు సాధ్యమయ్యే అంశం కాదు. ప్రతీ ఏటా సిరిమాను సంబరానికి సరిపడే వృక్షం లభించడం కూడా ఒక అద్భుతమైన ఘట్టం. 2021లో సిరిమానును డెంకాడ మండలం, డెంకాడ పంచాయితి పరిదిలోని దొడ్డిబాడువ గ్రామం నుంచి తీసుకు వచ్చారు.

తెర

# 'తండేల్' అంచనాలకు మించి సర్ ప్రైజ్ చేస్తుంది

## -హీరో నాగచైతన్య



**యువ సామ్రాట్** అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ అంచనాలు వున్న ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగావిడుదల కానుంది. ఈ సందర్భంగా టీం ప్రీరిలీజ్ క్యూ అండ్ ఏ ప్రెస్ మీట్ నిర్వహించింది.

**చైతన్య మీ సినిమా పై చాలా అంచనాలు వున్నాయి. ఈ సినిమా కోసం ఫ్యాన్స్‌కి ఏం చెబుతారు?**

మేమంతా సినిమాచూశాం. చాలాపాజిటివ్‌గా హ్యాపీగా వున్నాం. చివరి ముప్ఫై నిముషాలు సినిమా పీక్స్‌లో వుంటుంది. అంచనాలుకు మించి సర్ ప్రైజ్ చేస్తుంది. ఈ పాలి యేట గురితప్పేలేదు. రేపొద్దున్న రాజులమ్మ జాతరే.

**చైతన్య మీ నాన్న సినిమా చూశారా?**

నాన్న సినిమా చూశారు. ఆయనకి చాలా నచ్చింది. ఆయన డేట్స్ తెలుసుకుంటున్నాం. సక్సెస్ మీట్‌కి తీసుకువెళ్తాం.

**అరవింద్ మీరు ఈ సినిమా కథ ముందు విన్నప్పుడు కొన్ని మార్పులు చెప్పారట?**

ముందు కథ విన్నప్పుడు ఫస్ట్ హాఫ్ అదిరిపోయింది. సెకండ్ హాఫ్ డాక్యుమెంటరీ నేచర్‌లో వుంది. అందుకని కథ కొని రైటర్ డైరెక్టర్‌కి ఇస్తే బావుంటుదని అనుకున్నాం. అలాగే జైలుకి వెళ్ళిన 30మందిని స్వయంగా కలిసి వారి నుంచి రైట్స్ తీసుకున్నాం.

**అరవింద్ ఈ సినిమా స్వయంగా మీరే రిలీజ్ చేయడానికి కారణం?**

మా కంట్రోల్ లేని ఏరియాల్లో బయటికి ఇస్తాం తప్పితే మిగతా అంతా మేమే రిలీజ్ చేస్తాం, లాభం, నష్టం మేమే భరించడం గీతఆర్ట్స్ పాలసీ. మేముతీసిన సినిమా మీద మాకు నమ్మకం. మేము అనుకున్న దానికంటే ఈ సినిమాకి ఎక్కువ ఖర్చు అయ్యింది. వాసు వచ్చి అమ్మేద్దామా అన్నారు. ఏం పర్వాలేదు మనమే రిలీజ్ చేస్తున్నామని చెప్పా. తండేల్‌లో మోస్ట్ సర్ ప్రైజ్ చైతు పెర్ఫార్మెన్స్. సినిమా సూపర్ హిట్. నేను 4.5 స్టార్స్ ఇస్తాను. రేపు మార్నింగ్ దుల్లకొట్టేద్దాం.

**చందు..ఇది జరిగిన కథ. స్క్రీన్ ప్లే పరంగా ఎలాంటి ఛాలెంజ్ వచ్చింది ?**

ఈ ప్రేమకథలోని బ్యూటీ దూరం, ఎడబాటు. తొమ్మిది నెలలు ఓ మనిషి కోసం ఎదురుచూపు, ఆ మనిషి తనకోసం వస్తాడమే నమ్మకం.. ఇలా చాలా బ్యూటీఫుల్ ఎమోషన్ ఈ సినిమాలో వుంది.

**చందు,చైతు సాయిపల్లవి ఈ ఇద్దరిలో ఎవరి పెర్ఫార్మెన్స్ బావుటుంది?**

ఈ సినిమా చూసి బయటికి వచ్చిన తర్వాత ఎవరు బాగా చేశారనే డిబేట్స్ వుంటాయి. నన్ను అడిగే రాజు పాత్ర అని చెబుతా.

**చందు.. ఇందులో వుండే ఎమోషన్ మణిరత్నం రోజా సినిమా అనిపించాయి ?**

మీకు అలా అనిపించిందంటే ఐయాం సో హ్యాపీ. అందులో ఎమోషన్ కూడా వుండి అంతకు మించి వుంటాయి.

**చైతు..ఈ సినిమాలో మీరు ఫీలైన ఎమోషన్ ఏమిటి?**

ఈ సినిమా ప్యూర్ లవ్ స్టోరీ. రాజు సత్య ప్రేమ తర్వాతే ఏదైనా. ఈ సినిమాలో డ్యాన్స్ పరంగా పల్లవి నేను లవ్ స్టోరీకంటే ఒక స్టెప్ పైకివెళ్లాం. శివుని పాట థియేటర్స్‌లో మీరు చాలా బాగా ఎంజాయ్ చేస్తారు.

**అరవింద్ అప్పట్లోనే 45 కోట్లు పెట్టి మగధీర సినిమా తీశారు ఇప్పుడు వందల కోట్లు పెట్టి సినిమాలు చేస్తున్నారు ? ఇంత ధైర్యం ఎలా వస్తోంది?**

అప్పటికి 40 కోట్లు ఈ రోజు ద్రవ్యోల్బణం తీసుకుంటే సుమారు 350 కోట్లు అవుతుంది. ఈ రోజుల్లో ఇంత బడ్జెట్ తో సినిమాలు అందరూ తీస్తున్నారు. ఈ రోజు తెలుగు సినిమా నిర్మాత అంటే తలెత్తి చూస్తున్నారు. దీనికి కారణం అలాంటి సినిమాలు చేయగల హీరోలు, దర్శకులు తెలుగులో వున్నారు. ఇది తెలుగు వారి విజయం. గీత ఆర్ట్స్ పై రానున్న రోజుల్లో మచ్ బిగ్గర్ ఫిలిమ్స్ వస్తాయి. లిరిక్ రైటర్ శ్రీమణి మాట్లాడుతూ, సినిమా పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. ఆజాది పాట కూడా అద్భుతంగా వుంటుంది. సాహిత్యానికి గొప్ప స్థానం వున్న సినిమా ఇది. ఖచ్చితంగా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను అన్నారు.

## 'డాన్ బోస్కో' చిత్రీకరణ ప్రారంభం..



**సైమా అండ్ ఎహెచ్‌ఎ** అవార్డులలో ఉత్తమ డెబ్యూటెంట్ ప్రొడక్షన్ హౌస్ అవార్డును అందుకున్న ఎమర్జింగ్ ప్రొడక్షన్ హౌస్ లౌక్య ఎంటర్టైన్మెంట్స్, శ్రీ మాయ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పనేని, శైలేష్ రామ నిర్మిస్తున్న మూవీ "డాన్ బోస్కో. కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ సినిమాకు పి.శంకర్ గౌరి దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం పూజా కార్యక్రమాలతో మూవీ చిత్రీకరణ ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు నిర్మాత సాహు గారపాటి కెమెరా స్విచ్ ఆన్ చేయగా ..చుక్కపల్లి సురేష్ క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా మూవీ టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదలచేశారు. పోలీస్ స్టేషన్ లోని మోస్ట్ వాంటెడ్ బోర్డు ఇంట్రెస్టింగా ఉంది. ప్రిన్సిపాల్ విశ్వనాథ్‌గా మురళీశర్మ కీలక పాత్ర పోషిస్తున్నారు. లెక్చరర్ సుమతిగా మిర్నా మీనన్ నటిస్తున్నారు.'డాన్ బోస్కో అనే టైటిల్‌ను ఖరారు చేయగా.. 'వెల్‌కమ్ టు ది క్లాస్ రీయూనియన్‌బ్యాచ్ 2014, 'అన్ని రీయూనియన్లు జ్ఞాపకాల కోసం కాదు; కొన్ని విముక్తికి సంబంధించినవ్విఅంటూ పోస్టర్‌పై రాసిన క్యాప్షన్ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## 15 న తలసేమియా బాధితులకు సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్



**తలసేమియా** బాధితుల కోసం ఈ నెల 15న మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేసాము. ప్రతి టికెట్‌పై వచ్చే రూపాయి తలసేమియా బాధితులకు అందిస్తాం. అడియన్స్ ఖర్చు చేసిన ప్రతి ఒక్క రూపాయి తిరిగి సమాజ సేవకే ఉపయోగపడుతుంది అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి. ఎన్టీఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో ఫిబ్రవరి15న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షో జరగనుంది.

ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే స్పూర్తితో ఎన్టీఆర్ ట్రస్ట్ నడుస్తుంది. జెనిటిక్ డిసార్డర్ తలసేమియాతో చాలామంది పిల్లలు, పెద్దలు బాధపడుతున్నారు. ఈ వ్యాధి వున్న వారు ఊపిరి పీల్చుకోవడానికి కూడా ఇబ్బంది పడుతుంటారు. ఇది తీవ్రంగా వచ్చినప్పుడు రక్త మార్పిడి వెంటనే జరగాలి. దీనికి చాలా రక్తం అవసరం. బ్లడ్ డొనేట్ చేస్తే చాలా మంది జీవితాలు నిలబడతాయి. తలసేమియా బాధితుల కోసం ఈ నెల 15న మ్యూజికల్ నైట్ ఏర్పాటుచేసాము. ప్రతి టికెట్‌పైవచ్చే రూపాయి తలసేమియా బాధితులకు అందిస్తాం. తమన్ కూడా ఒక్క నిమిషం ఆలోచించకుండా వెంటనే మ్యూజికల్ నైట్‌కి వస్తా అన్నారు. తమన్ ఈ షో ఫ్రీగా చేస్తా అని గొప్ప హృదయంతో చెప్పారు. సమాజ సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలి. మనం వెళ్ళేటప్పుడు మన వెంట డబ్బు రాదు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తే అందరికి గుర్తు ఉంటుంది. ప్రతి ఒక్కరు కొనే టికెట్ సమాజ సేవకే ఉపయోగపడుతుంది, బుక్ మై షోలో టికెట్స్ అవైల్ బుల్‌గా వుంటాయి. ప్రతి ఒక్కరూ టికెట్ కొనుక్కొని కుటుంబ సమేతంగా వచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. ఆడియన్స్ ఖర్చు చేసిన ప్రతి ఒక్క రూపాయి తిరిగి సమాజ సేవకే ఉపయోగపడుతుంది అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ, చాలా మంచి ఆలోచనతో మొదలైన కార్యక్రమం ఇది. ఈ షో నేను చేయడం చాలా సంతోషంగా ఉంది. నారా భువనేశ్వరి గారి ఆలోచన చాలా గొప్పది. తలసేమియా బాధితులకు సహాయం కోసం అని చెప్పగానే నేను వెంటనే ఈ కార్యక్రమంకి వస్తా అని చెప్పాను. భువనేశ్వరి నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద కార్యక్రమం నా చేతిలో పెట్టారు. ఎపి సిఎం చంద్రబాబు రాష్ట్రం కోసం పగలు రాత్రి పని చేస్తున్నారు. టికెట్‌పై పెట్టె ప్రతి రూపాయి తలసేమియా భాదితులకు వెళ్తుంది. ఈ షో చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఈ షోని సూపర్ సక్సెస్ చేసే బాధ్యత మన అందరిపై వుంది. ఇది బిగ్గెస్ట్ షో కాబోతోంది అన్నారు .



మీనాక్షి చౌదరి

## ఆద్యంతం ఆకట్టుకునేలా 'లైల్లా ట్రైలర్

**మాస్ కా దాస్** విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ 'లైల్లా. ఈ సినిమాను దర్శకుడు రామ్ నారాయణ్ పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయ్యింది. విశ్వక్ సేన్ తొలిసారి ఈ సినిమాలో లేడీ గెటప్‌లో కనిపిస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు క్రియేట్ అయ్యాయి. సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో చేస్తున్న టీమ్ తాజాగా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లోని ట్రిపుల్ ఏ మాల్‌గా చాలా గ్రాండియర్‌గా నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో ట్రైలర్ రిలీజ్ చేసి ఆడియన్స్‌లో మరింత హైప్ పెంచేసింది. ఈ ట్రైలర్ ఆద్యంతం ఫన్ రైడ్‌గా ఉంది. లేడీ పాత్రలో విశ్వక్ సేన్ చేసే అల్లరి థియేటర్లలో ప్రేక్షకులు పడిపడి నవ్వేలా చేస్తుందనడంలో సందేహం లేదు. అటు హీరోయిన్ ఆకాంక్ష శర్మ తన గ్లామర్ షోతో యూత్‌ను ఆకట్టుకోనుంది. లియోన్ జేమ్స్ సంగీతం మేజర్ అసెట్‌గా రానున్న ఈ సినిమాపై ఈ ట్రైలర్ అంచనాలను రెట్టింపు చేసింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ,ట్రైలర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నా. ట్రైలర్ బయటకు వచ్చింది కాబట్టి నాకంటే ట్రైలర్ ఎక్కువ మాట్లాడాలని అనుకుంటున్నా. ఫిబ్రవరి 14న అందరూ థియేటర్లలో కలుద్దాం. అని చెప్పారు. అనంతరం మీడియా అడిగిన ఆసక్తికర ప్రశ్నలకు టీమ్ సమాధానాలిచ్చారు.



**లైలా టార్గెట్ ఏంటి? ఎంటర్‌టైన్‌మెంట్‌యేనా?**

పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్ ఉంది. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది.

**సినిమా సెన్సార్ అయింది కదా? రిపోర్ట్ ఏం వచ్చింది?**

నేను ఈ సినిమాలో లేడీ గెటప్ వేసింది ఎంటర్‌టైన్ చేయడానికి. మా ఇంటెన్షన్ కేవలం మిమ్మల్ని నవ్వించడమే. అందులో భాగంగానే కొన్ని డైలాగ్స్ ఉన్నాయి.

**విశ్వక్ ఈ సినిమాకు సంబంధించి మీకు కష్టమనిపించింది ఏంటి?**

సాయంత్ర పూట ఇంట్లో ఒక్కడినే ఉండడం కష్టం అయింది. ప్యాంట్, షర్ట్ వేసుకుని ఈ గెటప్‌లో బయటకు వెళ్లడం కుదరలేదు. ఈ గెటప్ కోసం రోజూ రెండు గంటలు పట్టేది.

**కామాక్షి ఈ సినిమాలో మీ రోల్ ఏలా ఉంటుంది?**

ఈ సినిమాలో నా క్యారెక్టర్ చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. అందుకే టీజర్, ట్రైలర్‌లో ఎక్కడా చూపించలేదు. కామాక్షి అంటే చాలా ఇంటెన్స్ రోల్స్ చేస్తుందనే మార్క్ ఉంది. ఆ మార్క్‌కు తగ్గట్లే ఇందులో నా పాత్ర ఉంటుంది. ఆ క్రెడిట్ అంతా డైరెక్టర్ రామ్ నారాయణ్‌దే.

**భానూ విశ్వక్ సేన్‌తో మీ ఎక్స్‌పీరియన్స్ ఎలా ఉంది?**

ఈ సినిమాలో అన్ని పాటలు నేను చేశాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన విశ్వక్‌కి థ్యాంక్స్. ఫస్ట్ సాంగ్ సోనూ మోడల్ పెద్ద హిట్ అయింది. అలాగే లాస్ట్ సాంగ్ కోయి కోయిని కూడా హిట్ చేశారు. ప్రతి సాంగ్ సందర్భానుసారం ఉంటుంది. సినిమా మొత్తం బ్లాక్‌బస్టర్‌గా ఉంటుంది.

## '3 బిహెచ్‌కె' ఫస్ట్ లుక్ టైటిల్ టీజర్ రిలీజ్



**సిద్ధార్థ్ హీరోగా** గణేష్ దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తెరకెక్కుతోంది. బ్లాక్ బస్టర్ హిట్ చిమావీరన్ష్ నిర్మాత అరుణ్ విశ్వశాంతి టాకీస్‌పై తెలుగు తమిళ్‌లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ రోజు సినిమా ఫస్ట్ లుక్ టైటిల్ టీజర్‌ని రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి 3 బిహెచ్‌కె అనే ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు. సిద్ధార్థ్, శరత్‌కుమార్, దేవయాని బ్యూటీఫుల్ ఫ్యామిలీగా కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్ పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసింది. 'ఇది మన ఇంటి కథ ఈ ఇంట్లోనే చిన్న చిన్నగా చాలా కథలు వున్నాయి. ఇది మసాల డబ్బా కాదు. అమ్మచిన్న బ్యాంక్. ఇది నాన్న సెంటిమెంటు బీరువ్వా అంటూ సిద్ధార్థ్ వాయిస్‌తో మొదలైన టైటిల్ టీజర్ ఫీల్ గుడ్ మూమెంట్స్‌తో చాలా క్యురియాసిటీని పెంచింది. సిద్ధార్థ్ కూల్ అండ్ చార్మ్‌లుక్‌తో ఆకట్టుకున్నారు. శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు ప్రజెన్స్ కూడా అలరించింది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా రూపొందుతోందని టీజర్ చూస్తే అర్థమోతోంది.

## దినేష్‌మహీంద్ర దర్శకత్వంలో ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ!



**ఎన్.శంకర్..** ఈ పేరు వినగానే అందరికి శ్రీరాములయ్య, ఎన్‌కౌంటర్, జయం మనదేరా, భద్రాచలం, జై భోలో తెలంగాణ వంటి సంచలన విజయాలు సాధించిన చిత్రాలు మన కళ్ల ముందు మెదులుతాయి. అప్పట్లో ఈ చిత్రాలు ఎలాంటి ప్రేక్షకాదరణ పొందాయో అందరికి తెలిసిందే. తాజాగా ప్రముఖ దర్శకుడు ఎన్.శంకర్ తనయుడు దినేష్‌మహీంద్ర తండ్రి బాటలో దర్శకత్వ ప్రతిభను నిరూపించుకోవడానికి రెడీ అయ్యాడు. ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో దర్శకత్వ విభాగంలో శిక్షణ పొంది, స్క్రీన్‌ప్లే విషయంలో పలు కోర్సులను పూర్తిచేశాడు దినేష్‌మహీంద్ర. త్వరలోనే దినేష్‌మహీంద్ర దర్శకత్వంలో ఓ ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ రూపుదిద్దుకోబోతుంది. నూతన తారలతో పాటు నూతన టెక్నిషియన్లను పరిచయం చేస్తూ యూత్‌ఫుల్ ఫీల్ గుడ్ లవ్‌స్టోరీగా రూపొందనున్న ఈ చిత్రాన్ని 'ఆరెక్స్ క్రియేషన్ష్ సంస్థ నిర్మిస్తుంది..షూటింగ్ ఏప్రిల్‌లో ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పాటల రికార్డింగ్స్ జరుగుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేస్తారు.

## 'మోగ్లీ 2025 రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం



**తన తొలి చిత్రం** 'బబుల్ గమ్'తో అందరినీ ఆకట్టుకున్న రోషన్ కనకాల తనదైన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. సహజమైన నటన ఫ్రెష్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో అలరించిన రోషన్ ఇప్పుడు కథల ఎంపికలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాడు. ప్రస్తుతం ఆయన 'మోగ్లీ 2025 చిత్రంలో నటిస్తున్నారు. కలర్ ఫోటోతో జాతీయ అవార్డును గెలుచుకుని యంగెస్ట్ దర్శకుడిగా గుర్తింపు పొందిన సందీప్ రాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆసక్తికరమైన టైటిల్, ఫస్ట్ లుక్‌తో ఈ సినిమా ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేపింది. విభిన్నమైన కథనాలకు పేరొందిన సందీప్ రాజ్ రోషన్‌ను కొత్త కోణంలో చూపించనున్నారని చిత్ర పరిశ్రమలో మంచి అంచనాలు ఉన్నాయి. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కాంటెంపరరీ లవ్ స్టోరీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై గిబి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ నెలలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

మోగ్లీ తర్వాత రోషన్ మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. 2025 రెండో అర్థభాగంలో ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. కథల ఎంపిక విషయంలో ఆయన చూపుతున్న చిత్తశుద్ధి సంఖ్య కంటే నాణ్యతను ప్రాధాన్యమిస్తూ సాగే ఆయన నిర్ణయాలు సినిమాపై ఉన్న ఆనక్తిని ప్రతిబింబిస్తున్నాయి. ప్రముఖ నటుడిగా ఎదుగుతున్న రోషన్ కనకాల ఒక్కొక్క అడుగుగా తనదైన ప్రత్యేక స్థానం ఏర్పరుచుకుంటున్నాడు. ప్రతీ చిత్రంతోనూ కేవలం వారసత్వాన్ని కొనసాగించడం కాదు తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును కూడా సొంతం చేసుకుంటున్నాడు.



## 'తెలుసు కద్దా పోస్టర్ రిలీజ్

**స్టార్ బాయ్** సిద్ధు జొన్నలగడ్డ ఈరోజు తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు, ఈ సందర్భంగా ఆయన మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'తెలుసు కద్దా నుండి ఒక బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో సిద్ధు తన మోస్ట్ స్టైలిష్ అవతార్ లో అదరగొట్టారు.

బర్త్ డే స్పెషల్ పోస్టర్‌లో, సిద్ధు, శ్రీనిధి శెట్టి మధ్య రొమాంటిక్ మూమెంట్, మరో సైడ్ రాశి ఖన్నా నుదిటిపై ముద్దు పెడుతూ కనిపించారు. పోస్టర్ ఇద్దరు అమ్మాయిలతో హీరో ప్రేమకథను ప్రజెంట్ చేస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై క్యురియాసిటీని క్రియేట్ చేసింది.

ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన డైరెక్టర్‌గా పరిచయం అవుతున్న మూవీ 'తెలుసు కద్దా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమాలో వైవా హర్ష కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి జ్ఞానశేఖర్ బాబా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. థమన్ ఎస్ సంగీతం సమకూరుస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న ప్రొఫెషనల్ నవీన్ నూలి ఎడిటర్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. శీతల్ శర్మ కాస్ట్యూమ్ డిజైనర్.

08-02pg10exHMNWJQEV.qxd:08-02pg10exHMNWJQEV.qxd 1/1/02 7:01 AM Page 1



# ఛాంపియన్స్ ట్రోఫీలో.. భారత్‌కు బిగ్ షాక్



అనంత పద్మనాభన్



జవగళ్ శ్రీనాథ్



నితిన్ మీనన్

## అంపైర్స్, రిఫరీ టీముల్లో నో ప్లేస్
## ఐసిసి కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషన్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) భారత్‌కు బిగ్ షాకిచ్చింది. త్వరలో జరగబోయే ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ-2025 కోసం ఏర్పాటు చేసిన అంపైర్లు, రిఫరీ బృందంలో భారత్‌కు చోటు దక్కలేదు. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ ఈ నెల 19 నుంచి పాకిస్తాన్, దుబాయ్‌లలో ప్రారంభం కానుంది. ఇందుకు గాను ఐసిసి 12 మంది అంపైర్ల పేర్లను ప్రకటించింది. ఇందులో ఒక్క భారతీయ అంపైర్‌కు కూడా స్థానం దక్కలేదు. అలాగే, భారత మ్యాచ్ రిఫరీకి కూడా చోటు లభించలేదు. భారత్‌కు సంబంధించిన అంపైర్లలో నితిన్ మీనన్, కెఎన్ అనంత పద్మనాభన్, ఉల్హాస్ గాంధీ, సదాశివ అయ్యర్, కృష్ణరాజ్ శ్రీనాథ్, శంషుద్దీన్ తదితరులు ఉండగా, రిఫరీలకు సంబంధించి జవగళ్ శ్రీనాథ్, వృంధా రతి, శివానీ మిశ్రా, జిఎస్ లక్ష్మి తదితరులు ఉన్నారు. ఇక హైబ్రిడ్ మోడల్ ఆధారంగా జరిగే ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో, టీం ఇండియా తన అన్ని మ్యాచ్‌లన్నింటినీ హైబ్రీడ్ మోడల్‌లో దుబాయ్‌లో ఆడుతుంది. మిగిలిన మ్యాచ్‌లు పాకిస్తాన్ దేశంలో జరగనున్నాయి. ఈ ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారతీయ అంపైర్లు లేదా మ్యాచ్ రిఫరీలు ఎవరూ పాకిస్తాన్‌కు వెళ్లకపోవడమే ఇందుకు కారణం. ఇందులో ఐసిసి మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్, ఎలైట్ ప్యానెల్ అంపైర్ నితిన్ మీనన్ పేర్లు ఉన్నాయి.

కానీ, ఐసిసితో చర్చల తర్వాత వారిద్దరూ పాకిస్తాన్ వెళ్లడం లేదు. టీమిండియా మ్యాచ్‌లు దుబాయ్‌లో జరగాల్సి ఉండగా, ఈ ఇద్దరు సభ్యులు టీమ్ ఇండియా మ్యాచ్‌లో మ్యాచ్ ఆఫీసర్ బాధ్యతను నిర్వర్తించలేరు. భారత మాజీ ఫాస్ట్ బౌలర్లు జవగళ్ శ్రీనాథ్, నితిన్ మీనన్ ఇప్పుడు ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి దూరంగా ఉండటానికి ఇదే కారణమని తెలుస్తోంది. ఇక ఐసిసి ప్రకటించిన 12 మంది అంపైర్ల టీం, ముగ్గురు మ్యాచ్ రిఫరీల్లో ఒక్క భారతీయుడు కూడా లేడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన అంపైర్లలో కుమార్ ధర్మసేన, క్రిస్ గాఫ్నీ, మైఖేల్ గౌఫ్, అడ్రియన్ హోల్డ్‌స్టాక్, రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, రిచర్డ్ కెటిల్‌బరో, ఎహ్సన్ రాజా, పాల్ రీఫెల్, షరాఫ్ ఉద్దౌలా, రోడ్నీ టక్కర్, అలెక్స్ వార్ఫ్, జోయెల్ విల్సన్. అలాగే మ్యాచ్ రిఫరీల్లో డేవిడ్ బూన్, రంజన్ మదుగలే, ఆండ్రూ పైక్రాఫ్ట్ ఉన్నారు.

## సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో...
# ఫైనల్లోకి సన్‌రైజర్స్
## రాయల్స్ 8 వికెట్ల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా టీ20 లీగ్-2025 ఫైనల్లోకి సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ (సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం) అడుగుపెట్టింది. సెంచూరియన్ వేదికగా జరిగిన క్వాలిఫయర్-2లో పార్ల్ రాయల్స్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసిన సన్‌రైజర్స్ వరుసగా మూడోసారి తమ ఫైనల్ బెర్తును ఖారారు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పార్ల్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 175 పరుగుల భారీ స్కోర్ సాధించింది. పార్ల్ బ్యాటర్లలో రూబిన్ హెర్మాన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 53 బంతులు మాత్రమే ఎదుర్కొన్న హెర్మాన్ 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 81 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు ఓపెనర్ లువాన్ డ్రే ప్రిటోరియస్ (59) హాఫ్ సెంచరీతో మెరిశాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో ఓవర్టన్, మార్కో జానెసన్, బార్ట్‌మన్, మార్క్రమ్ తలా వికెట్ సాధించారు. అనంతరం 176 పరుగుల లక్ష్యాన్ని సన్‌రైజర్స్ కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 19.2 ఓవర్లలో ఛేధించింది. లక్ష్య ఛేధనలో ఈస్టర్న్ కేప్ ఓపెనర్ టోనీ డి జోర్జి ఆకాశమే హద్దుగా చెలరేగాడు. రాయల్స్ బౌలర్లను టోనీ ఊచకోత కోశాడు. కేవలం 49 బంతుల్లోనే 11 ఫోర్లు, 2 సిక్స్‌లతో 78 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు జోర్డాన్ హెర్మాన్ సైతం కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 48 బంతుల్లో 4ఫోర్లు, 4 సిక్స్‌లతో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. రాయల్స్ బౌలర్లలో మఫాక, దునిత్ వెల్లలాగే తలా వికెట్ సాధించారు. మిగితా బౌలర్లంతా దారుణంగా విఫలమయ్యారు. ఇక ఈనెల 8న జోహాన్స్‌బర్గ్ వేదికగా జరగనున్న ఫైనల్ పోరులో సన్‌రైజర్స్, ఎంఐ కేప్‌టౌన్ జట్లు అమీతుమీ తెల్చుకోనున్నాయి. కేప్‌టౌన్‌కు ఇదే తొలి ఫైనల్ కాగా, సన్‌రైజర్స్‌కు మాత్రం ఇది ముచ్చటగా మూడో ఫైనల్. తొలి రెండుసీజన్లలోనూ మార్క్రమ్ సారథ్యంలోనే సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఛాంపియన్స్గా నిలిచింది. కాగా ఈస్టర్న్ కేప్ జట్టు ఐపీఎల్ ఫ్రాంఛైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యానికి సంబంధించినదే కావడం గమనార్హం.

# రెండో టెస్టులో..ఆధిక్యంలో ఆస్ట్రేలియా




**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో ఆస్ట్రేలియా ఆధిక్యంలో కొనసాగుతోంది. గాలే వేదికగా ఈ మ్యాచ్‌లో శ్రీలంక 330 పరుగులు చేయగా, ఆస్ట్రేలియా 330 పరుగులతో ముందుంది. ఆసీస్ వికెట్‌కీపర్, బ్యాటర్ అలెక్స్ క్యారీ శతక్కొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఐదోస్థానంలో బరిలోకి దిగిన క్యారీ 156 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్ సాయంతో కెరీర్లో రెండోటెస్ట్ సెంచరీని పూర్తిచేసుకున్నాడు. ఇదే మ్యాచ్‌లో క్యారీకిముందు స్టీవ్ స్మిత్ కూడా సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇలా స్మిత్, క్యారీ సెంచరీలతో కదం తొక్కడంతో ఆస్ట్రేలియా ఆధిక్యంలోకి వెళ్లింది. 74 ఓవర్ల అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ స్కోర్ 3 వికెట్లు నష్టానికి 330 పరుగులుగా ఉంది. క్యారీ (139), స్మిత్ (120) సెంచరీల అనంతరం అదే జోరుతో ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా 73 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో హెడ్ 21, ఉస్మాన్ ఖ్వాజా 36, లబూషేన్ 4 పరు గులు చేసి ఔటయ్యారు. లంక బౌలర్లలో నిషాన్ పెయిరిస్ 2, ప్రభాత్ జయసూర్య ఓ వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 257 పరుగు లకు ఆలౌటైంది. చండీమల్ (74), కుసాల్ మెండిస్ (85 నాటౌట్) అర్ధ సెంచరీలతో రాణించి శ్రీలంకకు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. కెరీర్లో చివరి మ్యాచ్ ఆడుతున్న దిముత్ కరుణరత్నే 36 పరుగులకే ఔట య్యాడు. రమేశ్ మెండిస్ (28), కమిందు మెండిస్ (13), పథుమ్ నిస్సంక (11) రెండం కెల స్కోర్లు చేశారు. ఆసీస్ బౌలర్లలో స్టార్క్, కుహ్నేమన్, లయోన్ తలో 3 వికెట్లు పడగొట్టగా, ట్రవిస్ హెడ్ ఓ వికెట్ దక్కించుకున్నాడు.

కాగా రెండు టెస్టు మ్యాచ్‌లు, రెండు వన్డేల సిరీస్ కోసం ఆస్ట్రేలియా శ్రీలంకలో పర్యటిస్తోంది. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో ఆసిస్ ఇన్నింగ్స్ 242 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ఉస్మాన్ ఖ్వాజా (232) డబుల్ సెంచరీతో కదంతొక్కగా, జోష్ ఇంగ్లిస్ (102), స్టీవ్ స్మిత్ (141) సెంచరీలతో మెరిశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 165 పరుగులకే ఆల్‌ఔట్ అయి ఫాలో ఆన్ ఆడింది. సెకెండ్ ఇన్నింగ్స్‌లోనూ (247 ఆలౌట్) లంక పరిస్థితి మారలేదు. ఫలితంగా ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఆసీస్ బౌలర్లు కుహ్నేమన్ 9, నాథన్ లయోన్ 7 వికెట్లు తీసి లంక పతనాన్ని శాశించారు. కాగా, ఈ టెస్ట్ సిరీస్ అనంతరం ఈ నెల 12, 14 తేదీల్లో కొలొంబో వేదికగా శ్రీలంక, ఆస్ట్రేలియా మధ్య రెండు వన్డేలు జరుగనున్నాయి.







## 38వ జాతీయ క్రీడల్లో..
## దీపికకు స్వర్ణం, స్వప్నిల్‌కు కాంస్యం
# ఛాంపియన్‌గా జూయెల్

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో ఒలింపిక్ పతక విజేత స్వప్నిల్ కుసాలె కాంస్య పతకంతో సరిపెట్టుకున్నాడు. డెహ్రాడూన్‌లో జరిగిన షూటింగ్ పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రిపొజిషన్ విభాగంలో మహారాష్ట్ర షూటర్ స్వప్నిల్ మూడో స్థానంలో నిలిచాడు. ఈ విభాగంలో సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు (ఎస్ఎస్సీబీ) తరఫున బరిలోకి దిగిన 25ఏళ్ల నీరజ్ కుమార్ 464.1 పాయింట్లతో స్వర్ణం చేజిక్కించుకున్నాడు. అలాగే మధ్యప్రదేశ్‌కు చెందిన ఐశ్వరి ప్రతాప్ సింగ్ (462.4 పాయింట్లు) రజత పతకం దక్కించుకోగా, పారిస్ ఒలింపిక్స్ కాంస్యం నెగ్గి ఈ విభాగంలో దేశానికి తొలిపతకం అందించిన స్వప్నిల్ (447.7 పాయింట్లు) కాంస్యం గెలుచుకున్నాడు. మరోవైపు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్డ్ టీమ్ ఈవెంట్లో సురుచి సింగ్-ప్రమోద్ (హరియాణా) 17-7 పాయింట్ల తేడాతో అంజలి షెఖావత్-ఉమేశ్ చౌదరి(రాజస్తాన్)పై గెలిచి పసిడి ఖాతాలో వేసుకుంది. ఇక రాహి సర్నోబత్-ప్రణవ్ అరవింద్ పాటిల్ (మహారాష్ట్ర) జట్టు కాంస్యం గెలుచుకుంది. సుదీర్ఘకాలంగా భారత టాప్ ఆర్చర్గా ఉన్న దీపిక కుమారి పసిడిని అందుకుంది. పారిస్ ఒలింపిక్స్‌లో పతకం సాధించడంలో విఫలమైన దీపిక నేషనల్ గేమ్స్‌లో జార్ఖండ్ తరఫున బరిలోకి దిగి వ్యక్తిగత విభాగంతో పాటు, టీమ్ ఈవెంట్లోనూ స్వర్ణం కైవసం చేసుకుంది. కాగా పురుషుల విభాగంలో నాలుగుసార్లు ఒలింపిక్స్‌లో పాల్గొన్న సీనియర్ ఆర్చర్ తరుణ్‌దీప్ రాయ్‌ను ఓడించిన 18 ఏళ్ల బెంగాల్ ఆర్చర్ జుయెల్ సర్కార్ జాతీయ ఛాంపియన్‌గా అవతరించాడు. మరోవైపు బాక్సింగ్స్‌లో లవ్లీనా బోర్గొహైన్, ఆరు సార్లు ఆసియా చాంపియన్ శివ థాపా విజయాలు సాధించారు. మహిళల 75 కేజీల విభాగంలో లవ్లీనా తిరుగులేని ప్రదర్శన కనబర్చగా, పురుషుల 64 కేజీల విభాగంలో శివ థాపా (అసోం) సత్తాచాటాడు.

## ఇండియన్ సూపర్ లీగ్‌లో..
# గోవా ఫుట్‌బాల్ క్లబ్ సంచలనం
## 2-1 స్కోరుతో ఒడిశాపై విజయం



**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)-2025 ఫుట్‌బాల్ టోర్నమెంట్లో గోవా ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్సీ) 2-1 స్కోరుతో ఒడిశా జట్టుపై విజయం సాధించింది. గోవాలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గోవా తరఫున బ్రిసన్ డ్యూబెన్ ఫెర్నాండెజ్ 29వ నిమిషంలో గోల్ సాధించి గోవాకు తొలి ఆధిక్యం ఇచ్చాడు. ఒడిశా ఆటగాడు లాల్తతంగ ఖవ్‌హ్రింగ్ (47వ నిమిషంలో) చేసిన సెల్ఫ్ గోల్ గోవా ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. 54వ నిమిషంలో ఒడిశా స్ట్రయికర్ కెపి రాహుల్ గోల్ చేసినప్పటికీ గోవా విజయాన్ని మాత్రం అడ్డుకోలేక పోయాడు. నిజానికి ఈ మ్యాచ్‌లో ఒడిశా తమ దాడులకు పదును పెట్టలేకపోయింది. అవతలివైపు నుంచి గోవా ఎఫ్సీ ఆటగాళ్లు మాత్రం పదే పదే ప్రత్యర్థి గోల్‌ఫోస్ట్ వైపు దూసుకొచ్చి ఏకంగా 20 షాట్లు కొట్టారు. లక్ష్యంపై ఆరుసార్లు గురిపెట్టగా ఒకసారి గోల్‌తో విజయవంతమైంది. ఒడిశా 15 షాట్లు ఆడినా, కేవలం ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై రెండే సార్లు దాడి చేసింది. ఇందులో ఒకసారి మాత్రం ఫలితాన్ని సాధించింది. గోవా ఆటగాళ్లు మైదానంలో పాదరసంలా కదిలారు. బంతిని ప్రత్యర్థుల కంటే తమ ఆధీనంలో ఉంచుకునేందుకు అదే పనిగా చకచకా పాస్లు చేశారు.

# పన్ను చెల్లింపుదారులకు ఏది బెస్ట్?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** నిర్ణీత పరిమితికి మించిన ఆదాయం సంపాదించే దేశంలోని పౌరులందరూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. అయితే వారికి ఖర్చులు, పెట్టుబడులకు సంబంధించి కొన్ని మినహాయింపులు లభిస్తాయి. ప్రస్తుతం పాత, కొత్త విధానాల్లో ఆదాయపు పన్ను చెల్లింపులు చేయవచ్చు ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు లభిస్తుందో లెక్కించుకుని నిర్ణయం తీసుకోవాలి. కొత్త విధానంలో ఏడాదికి రూ.12.75 లక్షల వరకు సంపాదించేవారు (రూ.75 వేల ప్రామాణిక తగ్గింపుతో సహా) 2025-26 ఆర్థిక సంవత్సరంలో సున్నా పన్ను చెల్లిస్తారు. అయితే ఈ విధానంలో రూ.75 వేల ప్రామాణిక మినహాయింపు ఉన్నప్పటికీ పెట్టుబడులకు తగ్గింపులు లేవు. ఒక వేళ ఆర్థిక సంవత్సరంలో రూ.12.75 లక్షల ఆదాయం దాటితే మొత్తం ఆదాయంపై పన్ను వర్తిస్తుంది. ఎటువంటి తగ్గింపులు ఉండవు. ఎందుకంటే ఈ విధానంలో హెచ్‌ఆర్‌ఏ, ఈఎల్ఎస్ఎస్, ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్, ఎన్పీఎస్ తదితర వాటిని క్లెయిమ్‌చేసుకునే వీలుండదు. బడ్జెట్‌లో పాత పన్ను విధానాన్ని మార్చలేదు. దీనిలో రిబేటు కారణంగా రూ.5లక్షల వరకూ ఆదాయం పన్ను రహితంగా ఉంటుంది. అలాగే ఈ విధానంలో సెక్షన్ 80సీ కింద పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్, ఎల్ఐసీ ప్రీమియాలకు రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఉంటుంది. సెక్షన్ 80డీ కింద ఆరోగ్య బీమాప్రీమియాలను క్లెయిమ్‌చేసుకోవచ్చు. సెక్షన్ 24(బి) ప్రకారం రూ.2లక్షల వరకూ హౌసింగ్ రుణంపై వడ్డీని మినహాయింపు లభిస్తుంది. వీటితో పాటు




హెచ్‌ఆర్‌ఏ, ఎల్టీఏ తదితర ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఆదాయపుపన్ను నిపుణుల అభిప్రాయం ప్రకారం, యేడాదికి రూ.12.75లక్షల వరకూ సంపాదించే వారికి కొత్తఆదాయపు పన్ను విధానం చాలా బాగుంటుంది. అంతకంటే ఎక్కువ సంపాదించే వారుమాత్రం తమ పెట్టుబడులు, ఇతర తగ్గింపులను లెక్కించుకోవాలి. పాతవిధానంలో వచ్చే మినహాయింపులను పరిగణనలోకి తీసుకోవాలి. ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు ఉంటుందో గమనించి, దాని ప్రకారం పన్ను చెల్లించాలి.

## ఈ రంగాల్లో పెట్టుబడులు భేష్: మోతీలాల్ ఓస్వాల్!

**ముంబై, ఫిబ్రవరి 7:** బడ్జెట్ ప్రవేశపెట్టి దాదాపు రెండు రోజులు గడుస్తోంది. బడ్జెట్ తర్వాత దేశీయ స్టాక్‌మార్కెట్లు తెరచుకున్నప్పటికీ అమెరికాఅధ్యక్షుడు చైనా, కెనడా, మెక్సికోలపై వాణిజ్య యుద్ధాన్ని ప్రకటించటంతో మార్కెట్లు కుప్పకూలిన సంగతి తెలిసిందే. అలాగే బడ్జెట్ మినహాయింపు పరిమితిని రూ.7 లక్షల నుండి రూ.12 లక్షలకు పెంచటం జరిగింది. ప్రభుత్వ ఈ నిర్ణయం పన్ను చెల్లింపుదారులకు ఎంతో ఉపశమనం కలిగించింది. ప్రధానంగా హై పెయిడ్ ఉద్యోగాలు చేస్తున్న ఐటీరంగంలోని ఉద్యోగులకు దీని నుంచి పెద్ద ప్రయోజనం దక్కింది. ఈ క్రమంలో దేశీయ స్టాక్ మార్కెట్లు పెట్టుబడిదారులు ఏఏ రంగాల్లో ఇన్వెస్ట్ చేయవచ్చు, బడ్జెట్ తర్వాత ఎలా ముందుకు సాగాలని ఆలోచిస్తున్నారు. దీనిపై ప్రముఖ దేశీయ బ్రోకరేజ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్

2025 ప్రధానంగా దేశంలోని సామాన్యం ప్రజలను ఈసారి ఫోకస్ చేస్తూ తీసుకురాబడిన సంగతి తెలిసిందే. ప్రధాన ప్రకటనలను పరిశీలిస్తే 2025 సర్వీసెస్ ఛైర్మన్ రామ్‌దేవ్ అగర్వాల్ స్పందిస్తూ.. తాజా బడ్జెట్లో ప్రభుత్వ నిర్ణయం వినియోగాన్ని పెంచడం ద్వారా మూలధన మార్కెట్‌కు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉందన్నారు. ఈ నిర్ణయం ఎఫ్ఎంసిజి వంటి రంగాలు లేదా చిన్న వస్తువులతో వ్యవహరించే జొమాటో వంటి కంపెనీలు ప్రయోజనం పొందే అవకాశం ఉందని అగర్వాల్ అభిప్రాయపడ్డారు. పన్నుల తగ్గింపు వల్ల కన్స్యూమర్ డ్యూరబుల్ కంపెనీలకు ప్రయోజనం దక్కుతుందని చెబుతున్నారు. రూ.25 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ సంపాదన కలిగిన వ్యక్తులు తమ ఆదాయాన్ని ఖర్చు చేయవలసిన అవసరం లేదని అగర్వాల్ అన్నారు. అటువంటి పరిస్థితిలో వారు పన్ను ఆదా ద్వారా వచ్చే డబ్బులో ఎక్కువ భాగాన్ని మూలధన మార్కెట్లో పెట్టుబడి పెట్టవచ్చుని




బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతికి పెద్ద ఉపశమనం కల్పించారు. ఈ క్రమంలో ఆమె ప్రజల వద్ద వినియోగానికి అధిక నిధుల లభ్యతను పెంచేందుకు.. కొత్త పన్ను విధానంలో ఆదాయపు పన్ను పేర్కొన్నారు. క్విక్ కామర్స్ కంపెనీలు ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. జెప్టో, బ్లికింట్, టాటా బిగ్‌బాస్కెట్, ఇన్ స్టామార్ట్ వంటి కంపెనీలు మంచి గ్రోత్ నమోదు చేయగలవని అంచనాలను వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో పాత కంపెనీలకు ఆదాయ వృద్ధి నెమ్మదిగా ఉన్నప్పటికీ విలువలు ఎక్కువగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## భారత్ మార్కెట్‌కు ఫారిన్ లగ్జరీ బ్రాండ్స్

**ముంబై, ఫిబ్రవరి 7:** విదేశీ బ్రాండ్లను భారత రిటైల్ మార్కెట్ ఊరిస్తోంది. 2024లో దాదాపు 27కొత్త విదేశీ రిటైల్ బ్రాండ్ దేశీయ విపణిలోకి ఎంట్రీ ఇచ్చాయి. విలాసవంత వస్తువుల కోసం పెరుగుతున్న డిమాండ్ ప్రస్తుతం తమ ఉనికిని చాటుకోవడానికి ఇవి భారత్‌లో రంగ ప్రవేశం చేస్తున్నాయని రియల్టీ కన్సల్టెంట్ జేఎల్ఎల్ ప్రదర్శన. అంతక్రితం. ఏడాదితో భారత్‌లో అడుగుపెట్టిన బ్రాండ్ల సంఖ్య 2024లో రెట్టింపు అయిందని, పట్టణీకరణ, ఖర్చు చేయదగ్గ ఆదాయం పెరగడం, షాపింగ్ ప్రాధాన్యతల్లో మార్పు లగ్జరీ ఉత్పత్తులకు డిమాండ్‌ను పెంచుతోందని వివరించింది. భారత్‌ను ప్రపంచవ్యాప్తంగా చురుకైన రిటల్ మార్కెట్లలో ఒకటిగా మార్చిందని, 2023లో 14 బ్రాండ్లు ఇక్కడికి ప్రవేశించాయి. నాలుగేళ్లలో 60 విదేశీ బ్రాండ్లు భారతకు వచ్చాయి. దేశీయ రిటైల్ బ్యూటీ, సాధనాలు, ఆరోగ్య సంరక్షణ పాదరక్షలు,బ్యాగ్స్, యాక్సెసరీస్,ప్యాషన్, దుస్తుల విభాగాల్లో టాప్3లో నిలిచాయి. భారత రిటైల్ రంగం అంతర్జాతీయ కంపెనీల దృష్టిని ఆకర్షించింది. నాలుగేళ్లుగా ఇక్కడి విపణిలో ఉనికిని నెలకొల్పడానికి ప్రయత్నాలను క్రమంగా పెంచుతుంది. గత సంవత్సరం ప్రవేశించిన కంపెనీలలో 56 శాతం యూరప్, మధ్యప్రాచ్య, ఆఫ్రికా స్థాపించబడినవి. ఫ్రెంచ్ ఇటాలియన్ సంస్థలు కూడా ఉన్నాయి.



# వాణిజ్యం

## ఆధార్‌పై కేంద్రం కీలక అప్‌డేట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** భారతీయ పౌరులకు ఆధార్ అత్యంత ముఖ్యమైన గుర్తింపు కార్డులలో ఒకటి. ఆధార్ కార్డులో కాలానుగుణంగా కొన్ని మార్పులు చేస్తోంది కేంద్రం. ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డుకు సంబంధించి కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. అంటే ప్రైవేట్ కంపెనీలు ఆధార్ కార్డు వివరాలను ఉపయోగించుకోవడానికి అనుమతించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ కొత్త ప్రకటన ఏంటో చూద్దాం. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ భారతదేశంలోని ప్రతి పౌరుడికి 12 అంకెల ఆధార్ కార్డును జారీ చేస్తుంది. 12 అంకెల సంఖ్యతో పాటు, ఆధార్ కార్డులో పేరు, వయస్సు, చిరునామా, మొబైల్ నంబర్, వేలిముద్రతో సహా కొన్ని ముఖ్యమైన వ్యక్తిగత సమాచారం కూడా ఉంటుంది. ఆధార్‌లో అంత ముఖ్యమైన వివరాలు ఉన్నందున, దానిని భారతపౌరులకు ముఖ్యమైన గుర్తింపు పత్రంగా పరిగణిస్తారు.ప్రభుత్వ మంత్రిత్వ శాఖ, విభాగం కాకుండా ఏదైనా సంస్థ ఆధార్ ప్రామాణీకరణను ఉపయోగించాలనుకుంటే తప్పనిసరిగా అందుకు కారణాలను కేంద్రానికి గానీ, యూఐడీఏకి గానీ వివరించాలని కేంద్రం నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ ప్రతిపాదన ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం ప్రామాణీకరణ ఎందుకు అవసరమో, అది ప్రజలకు ఎలా ప్రయోజనం చేకూరుస్తుందో కూడా ప్రైవేట్ సంస్థలు వివరించాల్సి ఉంటుంది. దానిని సంబంధిత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ,విభాగానికి పంపాలి. ఏదైనా దుర్వినియోగానికి సంబంధించినవి ఉంటే అనుమతి ఉండదు. అయితే ఈ ప్రైవేట్ సంస్థలు ఆధార్ యాక్సెస్ చేసేందుకు పలు నిబంధనలు విధించింది కేంద్రం. సంస్థలు ఆధార్ యాక్సెస్ చేసేందుకు కారణాలు ఏమిటి? ఆధార్ వివరాలను పొందాలంటే అందుకు కారణాలు కేంద్ర ప్రభుత్వానికి గానీ, యూఐడీఏఐకి గానీ ప్రైవేట్ సంస్థలు వివరించాలి. అలాగే ఆ వివరాలన్ని కూడా ప్రజలకు సమ్మతమైనవిగా ఉండాలి. కేంద్రం విధించిన నిబంధనలకు సరిగ్గా ఉండాలి. అందులో ఏ ఒక్కటి కూడా వ్యతిరేకంగా ఉంటే కేంద్రం అనుమతి ఇవ్వదు. ఆధార్ కార్డులపై వేలిముద్రలు, ఐరిస్ వంటి సమాచారాన్ని ఉపయోగించి మోసానికి పాల్పడిన సంఘటనలు అనేకం జరుగుతున్నాయి.




## ఐపిఒకు అజాక్స్ ఇంజినీరింగ్


**ముంబై, ఫిబ్రవరి 7:** ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ కేదారా కేపిటల్ మద్దతు కలిగిన కాంక్రీట్ ఎక్విప్‌మెంట్ తయారీదారు అజాక్స్ ఇంజినీరింగ్ పబ్లిక్ ఇష్యూ ఫిబ్రవరి 10న ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12న సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. మొత్తం రూ.1269 కోట్లు సమీకరించనుంది. ఐపిఒలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.599-629గా కంపెనీ నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్లకు ఫిబ్రవరి ఏడో తేదీన సబ్‌స్క్రిప్షన్ విండో తెరుచుకోనుంది. ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 2.01 కోట్ల షేర్లను ప్రమోటర్లు, షేర్ హోల్డర్లు విక్రయించనున్నారు. కేదారా కేపిటల్ మొత్తం 74.37 లక్షల షేర్లను విక్రయించనుంది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుండడంతో కంపెనీకి ఎలాంటి డబ్బులూ రాబోవు. అప్పర్ ప్రైస్ బ్యాండ్ వద్ద కంపెనీ మార్కెట్ విలువరూ.7200 కోట్లుగా ఉండనుంది. ప్రముఖ కాంక్రీట్ ఎక్విప్‌మెంట్ తయారీ కంపెనీలో అజాక్స్ ఇంజినీరింగ్ ఒకటి. కర్ణాటకలో నాలుగు అసెంబ్లింగ్, తయారీ యూనిట్లుఉన్నాయి. కర్ణాటకలో మరో యూనిట్ ఈ యేడాది ఆగస్టు నాటికి అందుబాటులోకి రానుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.17441 కోట్ల ఆదాయాన్ని, రూ.225 కోట్ల నికర లాభాన్ని కంపెనీ ప్రకటించింది. ఈ ఐపిఒకు ఐసిఐసిఐ సెక్యూరిటీస్, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, జెఎం ఫైనాన్షియల్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్, ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి.




## పోస్టల్ శాఖలో పెను మార్పులు

**ముంబై, ఫిబ్రవరి 7:**150 ఏళ్లకుపైగా చరిత్ర కలిగిన, ప్రపంచంలోనే అతి పెద్ద పోస్టల్ నెట్‌వర్క్ అయిన ఇండియాపోస్ట్‌ను 1.5లక్షల గ్రామీణ తపాలా కార్యాలయాలతో పెద్ద లాజిస్టిక్స్ సంస్థగా మార్చనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ తెలిపారు. కేంద్ర బడ్జెట్ 2025ను సమ ర్పిస్తూ గ్రామీణ ఆర్థికవ్యవస్థకు ఇండియా పోస్ట్‌కు సంబంధించిన పరివర్తన ఒక ఉత్ప్రేరకంగా పని చేస్తుందని సీతారామన్ హామీ ఇచ్చారు. గ్రామీణ రంగానికి సంబంధించిన ఇతర సంస్కరణ చర్యలలో రుణ కార్యకలాపాల కోసం నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు మద్దతు ఉందని చెప్పారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్‌తో 1.5 లక్షల గ్రామీణ తపాలా కార్యాలయాలు, 2.4 లక్షల మంది డాక్ సేవకుల విస్తృత నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఊపందుకుంటుందని వివరించరు. ఇండియా పోస్ట్‌ను మార్చే ప్రణాళికలను టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా గతేడాది సెప్టెంబర్‌లో మొదటిసారి ప్రకటించారు. దీన్ని లాజిస్టిక్స్ సంస్థగా మార్చడం వల్ల

ను పెట్టుబడిగా పెట్టుకునే



వచ్చే మూడు, నాలుగేళ్లలో శాఖ ఆదాయం 50నుంచి 60శాతం పెరుగుతుందనిఆయన చెప్పారు. దీని కోసం ఆక్న డిసెంబరులో ఆర్థిక మంత్రిత్వశాఖ నుంచి నిధులను కోరారు. తద్వారా 2029 నాటికి డిపార్ట్‌మెంట్‌ను లాభదాయకంగా మార్చడానికి, లాజిస్టిక్స్ కంపెనీగా మార్చడానికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వస్తువుల డెలివరీ సేవలను పెంపొందించడానికి సహాయం చేస్తుందని వివరించారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో శాఖ పాత్ర దిశగా ముందుకు సాగింది. డిసెంబరులో డిపార్ట్‌మెంట్ కోసం కొత్త డెవలప్‌మెంట్ ప్లాన్ కోసం తన ప్రెజెంటేషన్‌ను ఇస్తూ త్వరలోనే పోస్టల్ సేవలను ప్రజల ఇంటి వద్దకు తీసుకెళ్తామని సింధియా చెప్పారు. డిపార్ట్‌మెంట్ ఆదాయాన్ని పెంచడానికి, ఖర్చులను హేతుబద్ధీకరించడం, మెజారిటీ ప్రక్రియలను డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో సహా అన్ని సంభావ్య సేవలను పరిశీలిస్తామన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.